ఇంతకు ముందు తరగతులలో ఈ సంస్థల గురించి మీరు ఇప్పటికే కొంత చదివారు. ఇక్కడ మనము వాటి సారాంశాన్ని త్వరగా సంక్షిప్తీకరించి పెద్ద ప్రశ్నలను అడగడానికి ముందుకు వెళదాము. ప్రతి సంస్థ విషయంలో మనం ప్రశ్నించేది : ఈ సంస్థ ఏమి చేస్తుంది? ఈ సంస్థ ఇతర సంస్థలతో ఎలా సంధానం చేయబడింది? దాని పనితీరును ఎక్కువ లేదా తక్కువ ప్రజాస్వామ్యయుతంగా చేసేది ఏమిటి? ఈ సంస్థలన్నీ కలిసి ప్రభుత్వ పనిని ఎలా కొనసాగిస్తాయో అర్థం చేసుకోవడమే ఇక్కడ ప్రాథమిక లక్ష్యం. కొన్నిసార్లు ఇతర ప్రజాస్వామ్య దేశాల్లోని ఇలాంటి సంస్థలతో మనం వీటిని పోల్చి చూస్తాం. ఈ అధ్యాయంలో కేంద్ర ప్రభుత్వం లేదా భారత ప్రభుత్వం అని పిలువబడే జాతీయ స్థాయి ప్రభుత్వం యొక్క పనితీరు నుండి ఉదాహరణలను తీసుకుంటాము. ఈ అధ్యాయాన్ని చదువుతున్నప్పుడు మీరు మీ రాష్ట్రంలో గల ప్రభుత్వ పనితీరు నుండి ఉదాహరణలను ఆలోచించవచ్చు, చర్చించవచ్చు.

## 4.1 How is a Major Policy Decision Taken?

### A Government Order

On August 13, 1990, the Government of India issued an Order. It was called an Office Memorandum. Like all government orders, it had a number and is known by that: O. M. No. 36012/31/90-Est (SCT), dated 13.8.1990. The Joint Secretary, an officer in the Department of Personnel and Training in the Ministry of Personnel, Public Grievances and Pensions, signed the Order. It was quite short, barely one page. It looked like any ordinary circular or notice that you may have seen in school. The government issues hundreds of orders every day on different matters. But this one was very important and became a source of controversy for several years. Let us see how the decision was taken and what happened later.

**G.I., Dept. of Per. & Trg., O.M. No.36012/31/90-Est. (SCT), dated 13.8.1990**

**SUBJECT: 27% Reservation for Socially and Educationally Backward Classes in Civil Posts/ Services.**

In a multiple undulating society like ours, early achievement of the objective of social justice as enshrined in the Constitution is a must. The Second Backward Classes Commission, called the MANDAL COMMISSION, was established by the then Government with this purpose in view, which submitted its report to the Government of India on 31st December, 1980.

2. Government have carefully considered the report and the recommendations of the Commission in the present context regarding the benefits to be extended to the socially and educationally backward classes as opined by the Commission and are of the clear view that at the outset certain weightage has to be provided to such classes in the services of the Union and their Public Undertakings. Accordingly orders are issued as follows :-

(i) 27% of the vacancies in civil posts and services under the Government of India shall be reserved for SEBC;

(ii) The aforesaid reservation shall apply to vacancies to be filled by direct

**G.I., Dept. of Per. & Trg., O.M. No.36012/22/93-Est. (SCT) dated 8.9.1993**

**SUBJECT:** ***Reservation for Other Backward Classes in Civil Posts and Services under the Government of India - Regarding.***

The undersigned is directed to refer to this Department's O.M. No.36012/31/90-Estt. (SCT), dated the 13th August, 1990[1] and 25th September, 1991[2], regarding reservation for Socially and Educationally Backward Classes in Civil Posts and Services under the Government of India and to say that following the Supreme Court judgement in the Indira Sawhney and other v. Union of India and others case [Writ Petition (Civil) No.930 of 1990], the Government of India appointed an Expert Committee to recommend the criteria for exclusion of the socially advanced persons/sections from the benefits of reservations for Other Backward Classes in civil posts and services under the Government of India.

## 4.1 ఒక ప్రధాన విధాన నిర్ణయం ఎలా తీసుకోబడుతుంది?

### ఒక ప్రభుత్వ ఉత్తర్వు

1990 ఆగస్టు 13న భారత ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీ చేసింది. దాన్ని ఆఫీస్ మెమోరాండం అని పిలుస్తారు. అన్ని ప్రభుత్వ ఉత్తర్వుల మాదిరిగానే ఇది క్రింది సంఖ్యతో జారీ చేయబడింది : ఓ.యమ్. నం.36012/31/90-Est(SCT), తేదీ 13.8.1990. సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖలోని సిబ్బంది, శిక్షణ విభాగంలో అధికారి అయిన జాయింట్ సెక్రటరీ ఈ ఉత్తర్వుపై సంతకం చేశారు. ఇది చాలా చిన్నది, కేవలం ఒక్క పేజీ మాత్రమే. మీరు పాఠశాలలో చూసిన ఏదైనా ఒక సాధారణ సర్క్యులర్ లేదా నోటీసు లాగా ఉంది. వివిధ అంశాలపై ప్రతిరోజూ కొన్ని వందల ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేస్తుంది. కానీ ఇది చాలా ముఖ్యమైనది, చాలా సంవత్సరాలు వివాదానికి కారకంగా మారింది. ఆ నిర్ణయం ఎలా తీసుకోబడిందో, ఫలితంగా ఏం జరిగిందో చూద్దాం.

**G.I. Dept. of Per.&Trg. O.M.No. 36012/31/90-Est (SCT), తేదీ 13.8.1990**

**విషయం: సాధారణ ఉద్యోగాలు/సేవలలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు 27% రిజర్వేషన్**

మనలాంటి వివిధ రకాల వైవిధ్యపూరిత ప్రజాస్వామ్యంలో రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం అనే లక్ష్యాన్ని త్వరగా సాధించడం తప్పనిసరి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అప్పటి ప్రభుత్వం రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్ అని పిలువబడే **మండల్ కమీషన్**ను ఏర్పాటుచేసింది. ఇది తన నివేదికను" 1980 డిసెంబర్ 31న భారత ప్రభుత్వానికి సమర్పించింది.

2. ప్రస్తుత సందర్భంలో కమిషన్ అభిప్రాయం ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు వర్తింపజేయవలసిన ప్రయోజనాలకు సంబంధించి కమిషన్ నివేదిక, సిఫార్సులను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించింది. కేంద్రం, దాని నియంత్రణలో గల సేవలలో వారికి నిర్దిష్ట ప్రాతినిధ్యం కల్పించాలనే స్పష్టమైన అభిప్రాయానికి వచ్చింది.

(i) భారత ప్రభుత్వం క్రింద సివిల్ పోస్టులు, సేవలలో 27% ఖాళీలు ఎస్.ఇ.బి.సి కి రిజర్వ్ చేయబడతాయి.

(ii) పైన పేర్కొన్న నేరుగా భర్తీ చేసే ఖాళీలకు రిజర్వేషన్ వర్తిస్తుంది.

**G.I. Dept. of Per.&Trg. O.M.No. 36012/22/93-Est (SCT), తేదీ 13.8.1993**

**విషయం : భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఉద్యోగాలు, సేవలలో ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పించుట-గురించి**

భారత ప్రభుత్వ ఉద్యోగాలు, సేవలలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పించడానికి సంబంధించిన ఈ విభాగపు O.M. నం.36012/31/90-Est. (SCT), తేది 1990[1] ఆగష్టు 13, తేది 25 సెప్టెంబర్, 1991[2] ను పరిశీలించింది. ఇందిరా సాహ్ని తదితరులు కేంద్రప్రభుత్వం మరియు ఇతరుల (రిట్ పిటీషన్ (సివిల్) నం.930 ఆఫ్ 1990) కేసులో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి భారత ప్రభుత్వ ఉద్యోగాలు, సేవలలో సామాజికంగా అభివృద్ధి చెందిన వ్యక్తులను/వర్గాలను రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడం నుండి మినహాయించడం గురించి సిఫార్సు చేయవలసిందిగా ఒక నిపుణుల కమిటీని నియమించిందని తెలియజేయవలసిందిగా ఈ క్రింద సంతకం చేసిన అధికారిని ఆదేశించింది.

This Order announced a major policy decision. It said that 27 per cent of the vacancies in civil posts and services under the Government of India are reserved for the Socially and Educationally Backward Classes (SEBC). SEBC is another name for all those people who belong to castes that are considered backward by the government. The benefit of job reservation was till then available only to Scheduled Castes and Scheduled Tribes. Now a new third category called SEBC was introduced. Only persons who belong to backward classes were eligible for this quota of 27 per cent jobs. Others could not compete for these jobs.

## The Decision Makers

Who decided to issue this Memorandum? Clearly, such a big decision could not have been taken by the person who signed that document. The officer was merely implementing the instructions given by the Minister of Personnel, Public Grievances and Pensions, of which the Department was a part. We can guess that such a major decision would have involved other major functionaries in our country. You have already read in the previous class about some of them. Let us go over some of the main points that you covered then:

- President is the head of the state and is the highest formal authority in the country.
- Prime Minister is the head of the government and actually exercises all governmental powers. He takes most of the decisions in the Cabinet meetings.
- Parliament consists of the President and two Houses, Lok Sabha and Rajya Sabha. The Prime Minister must have the support of a majority of Lok Sabha members.

So, were all these people involved in this decision regarding the Office Memorandum? Let us find out.

### ACTIVITY

- Which points, other than the ones mentioned above, do you recall about these institutions from the previous class? Discuss in class.
- Can you think of a major decision made by your state government? How were the Governor, the Council of Ministers, the state assembly and the courts involved in that decision?



Is every Office Memorandum a major political decision? If not, what made this one different?

This Office Memorandum was the culmination of a long chain of events. The Government of India had appointed the Second Backward Classes Commission in 1979. It was headed by B.P. Mandal. Hence it was popularly called the Mandal Commission. It was asked to determine the criteria to identify the socially and educationally backward classes in India and recommend steps to be taken for their advancement. The Commission gave its Report in 1980 and made many recommendations. One of these was that 27 per cent of government jobs be reserved for the socially and educationally backward classes. The Report and recommendations were discussed in the Parliament.

For several years, many parliamentarians and parties kept demanding the implementation of the Commission's recommendations. Then came the Lok Sabha election of 1989. In its election manifesto, the Janata Dal promised that if voted to power, it would implement the Mandal Commission report. The Janata Dal did form the government after this election. Its leader V. P. Singh became the Prime Minister. Several developments took place after that:



Now I can see clearly! That is why they talk of Mandalisation of politics. Don't they?

ఈ ఆదేశం కీలక విధాన నిర్ణయాన్ని ప్రకటించింది. భారతప్రభుత్వ పరిధిలోని సివిల్ పోస్టులు, సర్వీసుల్లో 27 శాతం ఖాళీలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల (ఎస్ఈబీసీ)కి రిజర్వ్ చేయబడ్డాయి. ప్రభుత్వం గుర్తించిన వెనుకబడిన కులాలకు చెందిన వారికి గల మరొక పేరే ఎస్ఈబీసీ. అప్పటి వరకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు షెడుల్డు కులాలు, షెడుల్డు తరగతులకు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఎస్ఈబీసీ అనే నూతన మూడవ వర్గం ప్రవేశించింది. వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తులు మాత్రమే ఈ 27 శాతం ఉద్యోగాల కోటాకు అర్హులు. ఇతరులు ఈ ఉద్యోగాల కోసం పోటీ పడలేరు.

## నిర్ణయాధికారులు

ఈ మెమోరాండం జారీ చేయాలని ఎవరు నిర్ణయించారు? నిజం చెప్పాలంటే ఆ పత్రంపై సంతకం చేసిన వ్యక్తి ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదు. సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పింఛన్ల శాఖామంత్రి ఇచ్చిన సూచనలను సంబంధిత శాఖాధికారి కేవలం అమలు చేస్తాడు. అతడు ఆ శాఖలో ఒక భాగం. మన దేశంలో అటువంటి ప్రధాన నిర్ణయం తీసుకోవడానికి వేరొక ఇతర ప్రధాన విధానకర్తలు ఉంటారని మనము ఊహించ వచ్చు. వీటిలో కొన్నింటి గురించి మీరు ఇప్పటికే మునుపటి తరగతిలో చదివారు. అప్పుడు తెలుసు కున్న కొన్ని ప్రధాన అంశాలు ఇప్పుడు చూద్దాం:

- రాష్ట్రపతి దేశం మొత్తానికి అధిపతి. దేశంలో అత్యున్నత సాధారణ అధికారం ఆయనదే.
- ప్రధానమంత్రి ప్రభుత్వానికి అధిపతి. వాస్తవానికి అన్ని ప్రభుత్వ అధికారాలను ఆయన ఉపయోగిస్తారు. కేబినెట్ సమావేశాల్లో ఎక్కువ నిర్ణయాలను ఆయనే తీసుకుంటారు.
- పార్లమెంటు రాష్ట్రపతి, రెండు సభలను అనగా లోక్‌సభ, రాజ్యసభలను కలిగి ఉంటుంది. ప్రధాన మంత్రికి లోక్‌సభలో ఎక్కువమంది సభ్యుల మద్దతు ఉండాలి.

కాబట్టి ఆఫీస్ మెమోరాండంకు సంబంధించిన ఈ నిర్ణయంలో వీరందరి ప్రమేయం ఉంటుందా? మనం తెలుసుకుందాం.

### కృత్యము

- మునుపటి తరగతి నుండి పైన పేర్కొన్న అంశాలే కాకుండా ఈ సంస్థల గురించి మీకు ఏ అంశాలు గుర్తుకు వస్తున్నాయో తరగతిలో చర్చించండి?
- మీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఏదైన ఒక కీలక నిర్ణయం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఆ నిర్ణయం తీసుకోవడంలో గవర్నర్, మంత్రి మండలి, రాష్ట్ర అసెంబ్లీ, న్యాయస్థానాల ప్రమేయం ఏమిటి?

ఈ ఆఫీస్ మెమోరాండం అనేది అనేక సంఘటనల పరంపరపై తుది నిర్ణయం. భారత ప్రభుత్వం 1979లో రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను నియమించింది. దీనికి బి.పి.మండల్ అధ్యక్షుడు. అందుకే దీనిని మండల్ కమిషన్ అని పిలుస్తారు. భారతదేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుక బడిన తరగతులను గుర్తించడానికి సరైన ప్రామాణి కాలను నిర్ణయించాలని, వారి అభ్యున్నతికి తీసుకో వాల్సిన చర్యలను సూచించాలని కమీషన్‌ను కోరారు. 1980లో కమీషన్ తన నివేదికను అందించి, అనేక సిఫార్సులను చేసింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్ కల్పించడం ఇందులో ఒకటి. ఈ నివేదిక, దీని సిఫారసులపై పార్లమెంటులో చర్చ జరిగింది.

అనేక సంవత్సరాలుగా అనేక మంది పార్లమెంట్ సభ్యులు, పార్టీలు కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఆ తర్వాత 1989లో లోక్‌సభకు ఎన్నికలు వచ్చాయి. జనతాదళ్ తన ఎన్నికల మేనిఫెస్టోలో తాను అధికారంలోకి వస్తే , మండల్ కమీషన్ నివేదికను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ ఎన్నికల తర్వాత జనతాదళ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దాని నాయకుడు అయిన వి.పి.సింగ్ ప్రధానమంత్రి అయ్యారు. ఆ తర్వాత అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి.



ప్రతి ఆఫీసు మెమోరాండం ఒక ప్రధాన రాజకీయ నిర్ణయమేనా? లేకుంటే ఇది ఏ విధంగా భిన్నమైనది?



నేను ఇప్పుడు స్పష్టంగా చూడ గలుగుతున్నాను, అందుకనే వారు రాజకీయాలను మండలైజేషన్ చేస్తామంటున్నారు. కాదా?

**read the cartoon**

Reservation debate was such an important issue during 1990-91 that advertisers used this theme to sell their products. Can you spot some references to political events and debates in these Amul Butter hoardings?

- The President of India in his address to the Parliament announced the intention of the government to implement the recommendations of the Mandal Commission.
- On 6 August 1990, the Union Cabinet took a formal decision to implement the recommendations.
- Next day Prime Minister V.P. Singh informed the Parliament about this decision through a statement in both the Houses of Parliament.
- The decision of the Cabinet was sent to the Department of Personnel and Training. The senior officers of the Department drafted an order in line with the Cabinet decision and took the minister's approval. An officer signed the order on behalf of the Union Government. This was how O.M. No. 36012/ 31/90 was born on 13 August 1990.

For the next few months, this was the most hotly debated issue in the country. Newspapers and magazines were full of different views and opinions on this issue. It led to widespread protests and counter-protests, some of which were violent. People reacted strongly because this decision affected thousands of job opportunities. Some felt that existence of inequalities among people of different castes in India necessitated job reservations. They felt, this would give a fair opportunity to those communities who so far had not adequately been represented in government employment.

Others felt that this was unfair as it would deny equality of opportunity to those who did not belong to backward communities. They would be denied jobs even though they could be more qualified. Some felt that this would perpetuate caste feelings among people and hamper national unity. In this chapter we won't discuss whether the decision was good or not. We only take this example to understand how major decisions are taken and implemented in the country.

Who resolved this dispute? You know that the Supreme Court and the High Courts in India settle disputes arising out of governmental decisions. Some persons and associations opposed to this order filed a number of cases in the courts. They appealed to the courts to declare the order invalid and stop its implementation. The Supreme Court of India bunched all these cases together. This case was known as the 'Indira Sawhney and others Vs Union of India case'. Eleven judges of the Supreme Court heard arguments of both sides. By a majority, the Supreme Court judges in 1992 declared that this order of the Government of India was valid. At the same time the Supreme Court asked the government to modify its

©GCMMF India






**ఈ వ్యంగ్య చిత్రాన్ని చదవండి.**

1990-91 సంవత్సరాల మధ్య రిజర్వేషన్‌పై చర్చ చాలా ముఖ్యమైన విషయం. ప్రకటనదారులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి ఈ వృత్తాంతాన్ని ఉపయోగించారు. ఈ అమూల్ బటర్ ప్రకటన తెరలో రాజకీయ సంఘటనలు, చర్చలకు సంబంధించిన కొన్ని సూచనలను మీరు గుర్తించగలరా?

మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్న ప్రభుత్వ ఉద్దేశాన్ని భారత రాష్ట్రపతి పార్లమెంట్‌లో చేసిన ప్రసంగంలో ప్రకటించారు.

- 1990 ఆగస్టు 6న కేంద్ర మంత్రివర్గం ఈ సిఫార్సులను అమలు చేయడానికి ఒక నిర్ణయం తీసుకుంది.
- మరుసటి రోజు ప్రధానమంత్రి వి.పి.సింగ్ ఈ నిర్ణయాన్ని పార్లమెంట్ ఉభయ సభల్లో ఒక ప్రకటన ద్వారా పార్లమెంటుకు తెలియజేశారు.
- క్యాబినెట్ నిర్ణయాన్ని సిబ్బంది, శిక్షణ శాఖకు పంపారు. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు రూపొందించి మంత్రి ఆమోదం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఒక అధికారి ఈ ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ విధంగా ఓ.యం.నం. 36012/31/90 13 ఆగస్టు 1990న తయారయింది.

ఆ తర్వాత కొన్ని నెలలపాటు దేశంలో ఇదే అత్యంత వాడి వేడి చర్చనీయాంశమైంది. దీనిపై వార్తా పత్రికలు, పత్రికలలో వివిధ రకాల అభిప్రాయాలు, వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇది తీవ్ర నిరసనలు, ప్రతిఘటనలకు దారితీసింది. వాటిలో కొన్ని హింసాత్మకమైనవి. ఈ నిర్ణయం వేలాదిమంది ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపడంతో ప్రజలు తీవ్రంగా స్పందించారు. భారతదేశంలోని వివిధ కులాల ప్రజల మధ్య అసమానతలు ఉన్నందున ఉద్యోగ రిజర్వేషన్లు అవసరమని కొందరు భావించారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగాలలో తగిన ప్రాతినిధ్యం లేని వర్గాలకు ఇది సముచిత అవకాశం కల్పిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

వెనుకబడిన వర్గాలకు చెందని వారికి సమాన అవకాశాలను నిరాకరించడం వల్ల ఇది అన్యాయమని మరికొందరు అభిప్రాయపడ్డారు. వారు ఎక్కువ అర్హత కలిగి ఉన్నప్పటికీ వారికి ఉద్యోగాలు నిరాకరించబడతాయి. ఇది ప్రజలలో కుల భావాలను శాశ్వతం చేస్తుందని, జాతీయ సమైక్యతకు విఘాతం కలిగిస్తుందని కొందరు భావించారు. ఈ అధ్యాయంలో మనము ఆ నిర్ణయం మంచిదా కాదా అనే విషయాన్ని చర్చించము. దేశంలో ప్రధాన నిర్ణయాలు ఎలా తీసుకుంటారో, ఎలా అమలు చేయబడతాయో అర్థం చేసుకోవడానికి మాత్రమే ఈ ఉదాహరణను తీసుకున్నాము.

ఈ వివాదాన్ని ఎవరు పరిష్కరించారు? ప్రభుత్వ నిర్ణయాల వల్ల తలెత్తే వివాదాలను భారతదేశంలోని సుప్రీంకోర్టు, హైకోర్టులు పరిష్కరిస్తాయని మీకు తెలుసు. ఈ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ కొందరు వ్యక్తులు, సంఘాలు న్యాయస్థానాల్లో అనేక కేసులు దాఖలు చేశారు. ఈ ఉత్తర్వు చెల్లదని ప్రకటించి, అమలును నిలిపివేయాలని న్యాయస్థానాలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఈ కేసులన్నింటినీ కలిపి విచారించింది. ఈ కేసును 'ఇందిరా సాహ్నీ మరియు ఇతరులు Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు' అని పిలుస్తారు. 11 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇరుపక్షాల వాదనలను ఆలకించారు. ఈ సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో మెజారిటీ న్యాయమూర్తులు భారత ప్రభుత్వం యొక్క ఈ ఉత్తర్వు చెల్లుబాటు అవుతుందని 1992లో ప్రకటించారు. అదే సమయంలో మూల ఉత్తర్వులో కొన్ని సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.

©GCMMF భారతదేశం



original order. It said that well-to-do persons among the backward classes should be excluded from getting the benefit of reservation. Accordingly, the Department of Personnel and Training issued another Office Memorandum on 8 September 1993. The dispute thus came to an end and this policy has been followed since then.

**Who did what in this case of reservations for backward classes?**

| | |
|---|---|
| Supreme Court | Made formal announcement about this decision |
| Cabinet | Implemented the decision by issuing an order |
| President | Took the decision to give 27% job reservations |
| Government Officials | Upheld reservations as valid |

**CHECK YOUR PROGRESS**

## Need for Political Institutions

We have seen one example of how the government works. Governing a country involves various such activities. For example, the government is responsible for ensuring security to the citizens and providing facilities for education and health to all. It collects taxes and spends the money thus raised on administration, defence and development programmes. It formulates and implements several welfare schemes. Some persons have to take decisions on how to go about these activities. Others have to implement these decisions. If disputes arise on these decisions or in their implementation, there should be someone to determine what is right and what is wrong. It is important that everyone should know who is responsible for doing what. It is also important that these activities keep taking place even if the persons in key positions change.

So, to attend to all these tasks, several arrangements are made in all modern democracies. Such arrangements are called institutions. A democracy works well when these institutions perform functions assigned to them. The Constitution of any country lays down basic rules on the powers and functions of each institution. In the example above, we saw several such institutions at work.

- The Prime Minister and the Cabinet are institutions that take all important policy decisions.
- The Civil Servants, working together, are responsible for taking steps to implement the ministers' decisions.
- Supreme Court is an institution where disputes between citizens and the government are finally settled.

Can you think of some other institutions in this example? What is their role?

Working with institutions is not easy. Institutions involve rules and regulations. This can bind the hands of leaders. Institutions involve meetings, committees and routines. This often leads to delays and complications. Therefore dealing with institutions can be frustrating. One might feel that it is much better to have one person take all decisions without any rules, procedures and meetings. But that is not the spirit of democracy. Some of the delays and complications introduced by institutions are very useful. They provide an opportunity for a wider set of people to be consulted in any decision. Institutions make it



Which institutions are at work in the running of your school? Would it be better if one person alone took all the decisions regarding management of your school?

ఇందులో భాగంగా వెనుకబడిన తరగతులలో బాగా సంపన్న వ్యక్తులను రిజర్వేషన్ల ప్రయోజనం పొందకుండా మినహాయించాలని పేర్కొంది. దీనిని అనుసరించి సిబ్బంది, శిక్షణా శాఖ 1993 సెప్టెంబరు 8న మరొక ఆఫీస్ మెమోరాండంను జారీ చేసింది. ఆ విధంగా వివాదం ముగిసింది. అప్పటి నుండి ఈ విధానం అనుసరించ బడుతున్నది..

**వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల కేసులో ఎవరేమి చేశారు?**

| | |
|---|---|
| అత్యున్నత న్యాయస్థానం | ఈ నిర్ణయం గురించి సాధారణ ప్రకటన చేసారు. |
| క్యాబినెట్ | ఉత్తర్వుని విడదల చేసి నిర్ణయాన్ని అమలు చేసారు. |
| అధ్యక్షుడు | ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించారు. |
| ప్రభుత్వ అధికారులు | రిజర్వేషన్ల చెల్లుబాటును సమర్థించారు. |

**మీ పురోగతి పరిశీలించుకోండి**

## రాజకీయ సంస్థల అవసరం

మనము ఒక ఉదాహరణ ద్వారా ప్రభుత్వం ఎలా పని చేస్తుందో చూశాము. ఒక దేశాన్ని పరిపాలించడంలో ఇలాంటి అనేక కార్య కలాపాలు ఇమిడి ఉంటాయి. ఉదాహరణకు పౌరులకు భద్రత కల్పించడం, అందరికీ విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇది పన్నులను వసూలు చేస్తుంది. అలా సేకరించిన డబ్బును పరిపాలన, రక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంది. ఇది అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తుంది. ఈ కార్యకలాపాలపై ఎలా ముందుకు వెళ్ళాలనే దానిపై కొందరు వ్యక్తులు నిర్ణయాలు తీసుకోవాలి. ఇతరులు ఈ నిర్ణయాలను అమలు చేయాలి. ఈ నిర్ణయాలు లేదా వాటి అమలు విషయంలో వివాదాలు తలెత్తితే ఏది ఒప్పు ఏది తప్పు అని నిర్ణయించడానికి ఎవరో ఒకరు ఉండాలి. ఏ పనికి ఎవరు బాధ్యులో ప్రతి ఒక్కరు తెలుసుకోవడం ముఖ్యం. కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులు మారినప్పటికీ ఈ కార్యకలాపాలు జరుగుతూనే ఉండటం కూడా ముఖ్యమే.

కాబట్టి ఈ పనులన్నింటినీ చేపట్టడానికి అన్ని ఆధునిక ప్రజాస్వామ్యాలలో అనేక ఏర్పాట్లు చేయబడ్డాయి. ఇటువంటి ఏర్పాట్లనే సంస్థలు అంటారు. ఈ సంస్థలు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడు ప్రజాస్వామ్యం బాగా పని చేస్తుంది. ఏ దేశ రాజ్యాంగమైనా ఇటువంటి సంస్థల అధికారాలు, విధులపై కొన్ని ప్రాథమిక నియమాలను నిర్దేశిస్తుంది.

అలా పనిచేస్తున్న అనేక సంస్థలను పై ఉదాహరణలో మనము చూశాము.

- ప్రధాన మంత్రి, క్యాబినెట్ అన్ని ముఖ్యమైన విధాన నిర్ణయాలను తీసుకునే సంస్థలు.
- ప్రభుత్వ అధికారులు కలిసికట్టుగా పనిచేస్తూ మంత్రులు తీసుకునే నిర్ణయాలను అమలు చేయడానికి బాధ్యత వహిస్తారు.
- సుప్రీంకోర్టు అనేది పౌరులకు, ప్రభుత్వానికి మధ్య ఏర్పడే వివాదాలను అంతిమంగా పరిష్కరించే సంస్థ.

మీరు ఈ ఉదాహరణలో కొన్ని ఇతర సంస్థల గురించి ఆలోచించగలరా? వాటి పాత్ర ఏమిటి?

సంస్థలతో కలిసి పనిచేయడం అంత సులభమేమి కాదు. సంస్థలు నియమాలు, నిబంధనలను కలిగి ఉంటాయి. ఇది రాజకీయ నాయకుల దూకుడుకు కళ్ళెం వేస్తుంది. ఈ సంస్థలలో సమావేశాలు, కమిటీలు, రోజువారీ కార్యకలాపాలతో నడుస్తూ ఉంటాయి. ఇది తరచుగా ఆలస్యానికి, సంక్లిష్టతలకు దారితీస్తుంది. అందువల్ల సంస్థలతో వ్యవహరించడం విసుగు పుట్టిస్తుంది. ఎటువంటి నియమాలు, విధానాలు, సమావేశాల నిర్వహణ లేకుండా ఒక వ్యక్తి అన్ని నిర్ణయాలను తీసుకోవడం చాలా మంచిదని ఎవరైనా భావించవచ్చు. అయితే అది ప్రజాస్వామ్య స్ఫూర్తి కాదు. సంస్థలు కల్పించే కొన్ని ఆలస్యాలు, సంక్లిష్టతలు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఏదైనా నిర్ణయం తీసుకోవడంలో ఎక్కువమంది ప్రజలను సంప్రదించడానికి ఇవి అవకాశం కల్పిస్తాయి. త్వరితగతిని మంచి నిర్ణయాన్ని తీసుకోవడాన్ని సంస్థలు కష్టతరం



మీ పాఠశాల నిర్వహణలో ఏ సంస్థలు పని చేస్తున్నాయి? మీ పాఠశాల నిర్వహణకు సంబంధించి అన్ని నిర్ణయాలు ఒక్కరే తీసుకుంటే బాగుంటుందా?

difficult to have a good decision taken very quickly. But they also make it equally difficult to rush through a bad decision. That is why democratic governments insist on institutions.

## 4.2 Parliament

In the example of the Office Memorandum, do you remember the role of Parliament? Perhaps not. Since this decision was not taken by Parliament, you might think that Parliament had no role in it. But let us go back to the story and see whether Parliament figures in it. Let us recall the points made earlier by completing the following sentences:

- The Report of the Mandal Commission was discussed ...
- The President of India mentioned this in his ...
- The Prime Minister made a ...

The decision was not directly taken in Parliament. But Parliamentary discussions on the Report influenced and shaped the decision of the government. They brought pressure on the government to act on the Mandal recommendation. If Parliament was not in favour of this decision, the Government could not have gone ahead with it. Can you guess why? Recall what you read about Parliament in the earlier class and try to imagine what Parliament could have done if it did not approve of the Cabinet's decision.




### Why do we need a Parliament?

In all democracies, an assembly of elected representatives exercises supreme political authority on behalf of the people. In India such a national assembly of elected representatives is called Parliament. At the state level this is called Legislature or Legislative Assembly. The name may vary in different countries, but such an assembly exists in every democracy. It exercises political authority on behalf of the people in many ways:

1. Parliament is the final authority for making laws in any country. This task of law making or legislation is so crucial that these assemblies are called legislatures. Parliaments all over the world can make new laws, change existing laws, or abolish existing laws and make new ones in their place.
2. Parliaments all over the world exercise some control over those who run the government. In some countries like India this control is direct and full. Those who run the government can take decisions only so long as they enjoy support of Parliament.
3. Parliaments control all the money that governments have. In most countries the public money can be spent only when Parliament sanctions it.

చేస్తాయి. ఒక చెడు నిర్ణయాన్ని తీసుకోవడాన్ని కూడా అవి అంతే కష్టతరం చేస్తాయి. అందుకే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు సంస్థలు ఉండాలని పట్టుబడతాయి.

తరగతిలో ఏమి చదివారో గుర్తు చేసుకోండి. క్యాబినెట్ నిర్ణయాన్ని అది ఆమోదించకపోతే పార్లమెంటు ఏం చేసి ఉండేదో ఊహించుకోవడానికి ప్రయత్నించండి.

## 4.2 పార్లమెంట్

ఆఫీస్ మెమోరాండం ఉదాహరణలో పార్లమెంటు పాత్ర మీకు గుర్తుందా? బహుశా ఉండకపోవచ్చు. ఈ నిర్ణయం పార్లమెంటు తీసుకోలేదు గనుక ఇందులో పార్లమెంటు పాత్ర లేదని మీరు భావించవచ్చు. అయితే మనం కథలోకి వెనక్కి వెళ్ళి పార్లమెంటు అందులో ఉందో లేదో చూద్దాం. కింది వాక్యాలను పూర్తి చేయడం ద్వారా ముందుగా పేర్కొన్న అంశాలను గుర్తుచేసుకుందాం:

- మండల కమిషన్ నివేదిక....లోచర్చించబడింది
- భారత రాష్ట్రపతి ఇది తన... అని ప్రస్తావించారు.
- ప్రధాని......చేసారు.

పార్లమెంటులో ఈ నిర్ణయం నేరుగా తీసుకోబడలేదు. కానీ ఈ నివేదికపై పార్లమెంటులో జరిగిన చర్చలు ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రభావితం చేసి, దానికి ఒక రూపాన్ని ఇచ్చాయి. మండల్ కమీషన్ సిఫార్సులపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చారు. పార్లమెంటు ఈ నిర్ణయానికి అనుకూలంగా లేకపోయుంటే ప్రభుత్వం దానితో ముందుకు సాగి ఉండేది కాదు. ఎందుకు అలా అని మీరు ఊహించగలరా? పార్లమెంటు గురించి మీరు ఇంతకు ముందు




### మనకు పార్లమెంటు ఎందుకు అవసరం?

అన్ని ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నుకోబడిన ప్రతినిధుల సభ ప్రజల తరపున అత్యున్నత రాజకీయ అధికారాన్ని నిర్వహిస్తుంది. భారతదేశంలో అటువంటి ఎన్నుకోబడిన ప్రతినిధుల జాతీయ అసెంబ్లీని పార్లమెంటు అంటారు. రాష్ట్ర స్థాయిలో దీనిని శాసనసభ లేదా చట్టసభ అంటారు. వివిధ దేశాలలో వివిధ పేర్లతో పిలవబడవచ్చు, కానీ ప్రతీ ప్రజాస్వామ్యంలో ఇటువంటి **చట్టసభ** ఉంటుంది. ఇది అనేక విధాలుగా ప్రజల తరపున రాజకీయ అధికారాన్ని చెలాయిస్తుంది:

1 ఏ దేశంలోనైనా చట్టాలను రూపొందించే అంతిమ అధికారం పార్లమెంటుదే. చట్టాన్ని రూపొందించడం లేదా శాసనాలు చేయడం చాలా కీలకమైనది కాబట్టి ఈ సభలను శాసనసభలు అంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంటులు కొత్త చట్టాలను రూపొందించవచ్చు, అప్పటికే ఉన్న చట్టాలను మార్చవచ్చు లేదా ఉన్న చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త చట్టాలను రూపొందించవచ్చు.

2 ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంటులు ప్రభుత్వాన్ని నడిపే వారిపై కొంత నియంత్రణను కలిగి ఉంటాయి. భారతదేశం వంటి కొన్ని దేశాల్లో ఈ నియంత్రణ ప్రత్యక్షంగా, పూర్తి స్థాయిలో ఉంటుంది. ప్రభుత్వాన్ని నడిపే వారు పార్లమెంటు మద్దతు ఉన్నంత వరకు మాత్రమే నిర్ణయాలు తీసుకోగలరు.

3 ప్రభుత్వాల వద్ద ఉన్న డబ్బు మొత్తాన్ని పార్లమెంటులు నియంత్రిస్తాయి. చాలా దేశాల్లో పార్లమెంటు ఆమోదం పొందిన తరువాతనే ప్రజా ధనం ఖర్చు చేయబడుతుంది.

**4** Parliament is the highest forum of discussion and debate on public issues and national policy in any country. Parliament can seek information about any matter.

## Two Houses of Parliament

Since Parliament plays a central role in modern democracies, most large countries divide the role and powers of Parliament in two parts. They are called Chambers or Houses. One House is usually directly elected by the people and exercises the real power on behalf of the people. The second House is usually elected indirectly and performs some special functions. The most common work for the second House is to look after the interests of various states, regions or federal units.

In our country, Parliament consists of two Houses. The two Houses are known as the Council of States (Rajya Sabha) and the House of the People (Lok Sabha). The President of India is a part of Parliament, although she is not a member of either House. That is why all laws made in the Houses come into force only after they receive the assent of the President.

You have read about the Indian Parliament in earlier classes. From the Chapter 3 you know how Lok Sabha elections take place. Let us recall some key differences between the composition of these two Houses of Parliament. Answer the following for the Lok Sabha and the Rajya Sabha:

- What is the total number of members? ...
- Who elects the members? ...
- What is the length of the term (in years)? ...
- Can the House be dissolved or is it permanent? ...

Which of the two Houses is more powerful? It might appear that the Rajya Sabha is more powerful, for sometimes it is called the 'Upper Chamber' and the Lok Sabha the 'Lower Chamber'. But this does not mean that Rajya Sabha is more powerful than Lok Sabha. This is just an old style of speaking and not the language used in our Constitution.

Our Constitution does give the Rajya Sabha some special powers over the states. But on most matters, the Lok Sabha exercises supreme power. Let us see how:

**1** Any ordinary law needs to be passed by both the Houses. But if there is a difference between the two Houses, the final decision is taken in a joint session in which members of both the Houses sit together. Because of the larger number of members, the view of the Lok Sabha is likely to prevail in such a meeting.

**2** Lok Sabha exercises more powers in money matters. Once the Lok Sabha passes the budget of the government or any other money related law, the Rajya Sabha cannot reject it. The Rajya Sabha can only delay it by 14 days or suggest changes in it. The Lok Sabha may or may not accept these changes.

### ACTIVITY

When Parliament is in session, there is a special programme everyday on Doordarshan about the proceedings in Lok Sabha and Rajya Sabha. Watch the proceedings or read about it in the newspapers and note the following:

- Powers of the two Houses of Parliament.
- Role of the Speaker.
- Role of the Opposition.



What is the point in having so much debate and discussion in the Parliament when we know that the view of the ruling party is going to prevail?

4 ఏ దేశంలోనైనా పార్లమెంటు ప్రజా సమస్యలు, జాతీయ విధానంపై చర్చకు అత్యున్నత వేదిక. ఏ విషయానికి చెందిన సమాచారాన్ని అయినా పార్లమెంటు పొందవచ్చు.

## పార్లమెంటు ఉభయ సభలు

ఆధునిక ప్రజాస్వామ్యంలో పార్లమెంటు ప్రధాన పాత్ర పోషిస్తున్నప్పటికీ పెద్ద దేశాలు చాలా వరకు పార్లమెంటు పాత్ర, అధికారాలను రెండు భాగాలుగా విభాజిస్తాయి. వాటిని ఛాంబర్‌లు లేదా సభలు అంటారు. అందలి ఒక సభ సాధారణంగా ప్రజలచే నేరుగా ఎన్నుకోబడుతుంది, ప్రజల తరుపున నిజమైన అధికారాన్ని చెలాయిస్తుంది. రెండోవ సభ సాధారణంగా పరోక్షంగా ఎన్నుకోబడుతుంది, కొన్ని ప్రత్యేక విధులను నిర్వర్తిస్తుంది. రెండవ సభ చేసే పని సాధారణంగా రాష్ట్రాలు, ప్రాంతాలు, సమాఖ్య యూనిట్ల ప్రయోజనాలను సంరక్షించడమే.

మన దేశంలో పార్లమెంటులో రెండు సభలు ఉన్నాయి. వాటిని కౌన్సిల్‌అఫ్ స్టేట్స్ (రాజ్యసభ), హౌస్ అఫ్ ది పీపుల్ (లోక్ సభ) అని పిలుస్తారు. భారత రాష్ట్రపతి రెండు సభలలోనూ సభ్యురాలు కాకపోయినప్పటికీ ఆమె పార్లమెంటులో ఒక భాగం. అందుకే సభలలో రూపొందిన చట్టాలన్నీ రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాతే అమల్లోకి వస్తాయి.

మునుపటి తరగతులలో మీరు భారత పార్లమెంటును గురించి చదివారు. లోక్‌సభ ఎన్నికలు ఎలా జరుగుతాయో 3వ అధ్యాయం నుండి తెలుసుకున్నారు. పార్లమెంటులోని రెండు సభల కూర్పు మధ్య కొన్ని కీలక తేడాలను గుర్తు చేసుకుందాం. లోక్‌సభ, రాజ్యసభలకు సంబంధించి ఈ క్రింది వాటికి సమాధానం ఇవ్వండి.

- మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?............
- సభ్యులను ఎవరు ఎన్నుకుంటారు?.........
- సభ యొక్క గడువు (సం.లలో)ఎంత?..........
- సభను రద్దు చేయవచ్చా లేదా అది శాశ్వతమా?

రెండుసభలలో ఏది ఎక్కువ శక్తివంతమైనది? రాజ్యసభ ఎక్కువ శక్తివంతమైనదిగా కనిపించవచ్చు, ఎందుకంటే కొన్నిసార్లు దీనిని ఎగువ సభ అని, లోకసభను దిగువ సభ అని పిలుస్తారు. కాని దీని అర్థం లోక్ సభ కంటే రాజ్యసభ ఎక్కువ శక్తి వంతమైనది అని కాదు. వ్యవహారికంలో అలా పిలుస్తున్నారు. కానీ రాజ్యాంగంలో అలాంటి పరిభాష లేదు. ఇది మాట్లాడే పాత శైలిని కలిగి ఉంది, మన రాజ్యాంగంలో ఉపయోగించిన భాష కాదు.

మన రాజ్యాంగం రాజ్యసభకు రాష్ట్రాలపై కొన్ని ప్రత్యేక అధికారాలను ఇచ్చింది. అయితే చాలా విషయాల్లో లోక్ సభ అత్యున్నత అధికారం కలిగి ఉంటుంది.

**అది ఎలాగో చూద్దాం:**

**1.** ఏ సాధారణ చట్టమైనా ఉభయ సభల ఆమోదం పొందాలి. ఒకవేళ ఉభయ సభల మధ్య బేదాభిప్రాయాలు ఉంటే ఉభయ సభల సభ్యులు కలిసి కూర్చునే ఉమ్మడి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోబడుతుంది. సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున అటువంటి సమావేశంలో లోక్‌సభ అభిప్రాయానికే ఎక్కువ విలువ ఉంటుంది.

**2.** ద్రవ్య సంభందిత విషయాలలో లోక్‌సభ ఎక్కువ అధికారాలను కలిగి ఉంటుంది. ప్రభుత్వం యొక్క బడ్జెట్‌ను లేదా మరేదైనా ద్రవ్య సంబంధిత చట్టాన్ని ఒకసారి లోక్ సభ ఆమోదించిన తర్వాత రాజ్యసభ దానిని తిరస్కరించరాదు. రాజ్యసభ దానిని 14 రోజులు ఆలస్యం మాత్రమే చేయ గలదు లేదా దానిలో మార్పులను సూచించ గలదు. ఆ మార్పులను లోక్‌సభ ఆమోదించవచ్చు లేదా ఆమోదించకపోవచ్చు.



### కృత్యము

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు లోక్‌సభ, రాజ్యసభలో జరిగే కార్యక్రమాల గురించి దూరదర్శన్లో ప్రతిరోజూ ఒక ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. ఆ కార్యకలాపాలను చూడండి లేదా వార్తా పత్రికలలో దాని గురించి చదవండి, క్రింది వాటిని రాయండి.

- పార్లమెంటు ఉభయ సభల అధికారాలు.
- స్పీకర్ పాత్ర.
- ప్రతిపక్ష పార్టీల పాత్ర.



పార్లమెంటులో అధికార పక్షం వారి అభిప్రాయాలే అమలవుతాయని తెలిసినప్పుడు ఇంత చర్చ ఎందుకా అని నా అనుమానం ?

**3** Most importantly, the Lok Sabha controls the Council of Ministers. Only a person who enjoys the support of the majority of the members in the Lok Sabha is appointed the Prime Minister. If the majority of the Lok Sabha members say they have 'no confidence' in the Council of Ministers, all ministers including the Prime Minister, have to quit. The Rajya Sabha does not have this power.

## A day in the life of the Lok Sabha

7 December 2004 was an ordinary day in the life of the Fourteenth Lok Sabha. Let us take a look at what happened in the course of that day. Identify the role and powers of the parliament on the basis of the proceedings for the day as given below. You can also enact this day in your classroom.



**11:00** Various ministries gave written answers to about 250 questions that were asked by members. These included:

- What is the government's policy on talking to militant groups in Kashmir?
- What are the figures of atrocities against Scheduled Tribes, including those inflicted by the police?
- What is the government doing about over-pricing of medicines by big companies?



**12:00** A large number of official documents were presented and were available for discussion. These included:

- Recruitment rules for the Indo-Tibetan Border Police Force
- Annual Report of the Indian Institute of Technology, Kharagpur
- Report and accounts of Rashtriya Ispat Nigam Limited, Visakhapatnam



**12:02** The Minister of Development of North Eastern Region made a statement regarding Revitalisation of the North Eastern Council.

The Minister of State for Railways presented a statement showing the grant needed by the Railways in addition to that sanctioned in the Railway Budget.

The Minister of Human Resource Development introduced the National Commission for Minority Educational Institutions Bill, 2004. He also gave a statement explaining why the government had to bring an ordinance for this.



**12:14** Several members highlighted some issues, including:

- The vindictiveness of the Central Bureau of Investigation (CBI) in registering cases against some leaders in the Tehelka case.
- Need to include Rajasthani as an official language in the Constitution.
- Need to renew the insurance policies of farmers and agricultural workers of Andhra Pradesh.



**2:26** Two bills proposed by the government were considered and passed. These were:

- The Securities Laws (Amendment) Bill
- The Enforcement of Security Interest and Recovery of Debts Laws (Amendment) Bill



**4:00** Finally, there was a long discussion regarding the foreign policy of the government and the need to continue an independent foreign policy in the context of the situation in Iraq.



**7:17** Discussion concluded. House adjourned for next day.

3. ముఖ్యంగా, లోకసభ మంత్రి మండలిని నియంత్రిస్తుంది. లోక్‌సభలో మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్న వ్యక్తి మాత్రమే ప్రధానమంత్రిగా నియమించ బడతాడు. మెజారిటీ సభ్యులు మంత్రి మండలిపై వారికి 'విశ్వాసం లేదు' అని చెబితే ప్రధానమంత్రితో సహా మంత్రులందరూ నిష్క్రమించాలి. రాజ్యసభకు ఈ అధికారం లేదు.

## లోక్‌సభ కార్యకలాపాల సమయంలో ఒకరోజు

2004, డిసెంబర్ 7 పద్నాలుగవ లోకసభ కాలంలో ఒక సాధారణమైన రోజు. ఆ రోజంతా జరిగిన కార్యకలాపాలు ఏమిటో పరిశీలిద్దాం. క్రింద ఇవ్వబడిన వివిధ కార్యకలాపాల ఆధారంగా పార్లమెంటు పాత్ర, అధికారాలను గుర్తిద్దాం. ఈరోజు జరిగిన కార్యకలాపాలను మీ తరగతిలో కూడా అమలు చేయవచ్చు.



**11:00** వివిధ సభ్యులు అడిగిన దాదాపు 250 ప్రశ్నలకు సంబంధిత శాఖా మంత్రులు రాత పూర్వకంగా సమాధాన మిచ్చారు. వాటిలో ఇవి చేర్చబడి ఉన్నాయి:

- కాశ్మీర్‌లోని తీవ్రవాద సమూహాలతో చర్చల విషయంలో ప్రభుత్వం యొక్క విధానం ఏమిటి?
- గిరిజన తెగలపై పోలీసులతో సహా జరిపిన అఘాయిత్యాల సంగతి ఏమిటి?
- పెద్ద కంపెనీలు ధరలను అధికంగా పెంచేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది.



**12:00** పెద్ద సంఖ్యలో అధికారిక పత్రాలు సమర్పించబడి, చర్చలకు అందుబాటులో ఉంచబడ్డాయి. వాటిలో చేర్చబడినవి ఇవి:

- ఇండో-టిబెటన్ సరిహద్దు పోలీసుదళం నియామక నిబంధనలు
- ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి వార్షిక నివేదిక
- విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ యొక్క నివేదిక, లెక్కలు.



**12:02** ఈశాన్యప్రాంత అభివృద్ధి మంత్రి ఈశాన్య ప్రాంత మండలి పునరుద్ధరణకు సంబంధించి ఒక ప్రకటన చేశారు. రైల్వే బడ్జెట్‌కు అదనంగా కావలసిన నిధులను గూర్చి రైల్వేశాఖ సహాయమంత్రి ప్రకటన చేశారు.

మానవ వనరుల అభివృద్ధి మంత్రి జాతీయ మైనారిటీ విద్యాసంస్థల బిల్లు – 2004ను ప్రవేశపెట్టారు. దీనికోసం ప్రభుత్వం ఎందుకు అర్డినెన్స్ తీసుకురావల్సి వచ్చిందో వివరిస్తూ ఒక ప్రకటన కూడా చేశారు.



**12:14** అనేకమంది సభ్యులు కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించారు. అవి:

- తెహల్కా కేసులో కొందరు నేతలపై కేసులు నమోదు చేయడంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సి.బి.ఐ) ప్రతీకార చర్య చేపడుతోందని.
- రాజ్యాంగంలో అధికార భాషగా రాజస్థానీని చేర్చాలని.
- ఆంధ్రప్రదేశ్ రైతులు, వ్యవసాయ కార్మికుల భీమా పాలసీలను పునరుద్ధరించాలని.



**2:26** ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు బిల్లులు పరిశీలించబడ్డాయి, ఆమోదించబడ్డాయి. అవి:

- సెక్యూరిటీస్ చట్టాలు (సవరణ) బిల్లు
- ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, రుణాల రికవరీ చట్టాల (సవరణ) బిల్లు



**4:00** అంతిమంగా ప్రభుత్వ విదేశాంగ విధానం ఇరాక్‌లోని పరిస్థితుల నేపధ్యంలో స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం గురించి సుదీర్ఘ చర్చ జరిగింది.



**7:17** చర్చ ముగిసింది. సభ మరుసటి రోజుకు వాయిదా పడింది.

## 4.3 Political Executive

Do you remember the story of the Office Memorandum with which we started this chapter? We found out that the person who signed the document did not take this decision. He was only executing the policy decision taken by someone else. We noted the role of the Prime Minister in taking that decision. But we also know that he could not have taken that decision if he did not have support from the Lok Sabha. In that sense he was only executing the wishes of the Parliament.

Thus, at different levels of any government we find functionaries who take day-to-day decisions but do not exercise supreme power on behalf of the people. All those functionaries are collectively known as the executive. They are called executive because they are in charge of the 'execution' of the policies of the government. Thus, when we talk about 'the government' we usually mean the executive.

### Political and Permanent Executive

In a democratic country, two categories make up the executive. One that is elected by the people for a specific period, is called the political executive. Political leaders who take the big decisions fall in this category. In the second category, people are appointed on a long-term basis. This is called the permanent executive or civil services. Persons working in civil services are called civil servants. They remain in office even when the ruling party changes. These officers work under political executive and assist them in carrying out the day-to-day administration. Can you recall the role of political and non-political executive in the case of the Office Memorandum?

You might ask: Why does the political executive have more power than the non-political executive? Why is the minister more powerful than the civil servant? The civil servant is usually more educated and has more expert knowledge of the subject. The advisors working in the Finance Ministry know more about economics than the Finance Minister. Sometimes the ministers may know very little about the technical matters that come under their ministry. This could easily happen in ministries like Defence, Industry, Health, Science and Technology, Mines, etc. Why should the minister have the final say on these matters?

The reason is very simple. In a democracy the will of the people is supreme. The minister is an elected representative of the people and thus empowered to exercise the will of the people on their behalf. She is finally answerable to the people for all the consequences of her decision. That is why the minister takes all the final decisions. The minister decides the overall framework and objectives in which decisions on policy should be made. The minister is not, and is not expected to be, an expert in the matters of her ministry. The minister takes the advice of experts on all technical matters. But very often experts hold different opinions or place before her more than one option. Depending on what the overall objective is, the minister decides.

Actually this happens in any large organisation. Those who understand the overall picture take the most

## 4.3 రాజకీయ కార్యనిర్వాహక శాఖ

మనం ఈ అధ్యాయం ప్రారంభంలో చదివిన ఆఫీస్ మెమోరాండం కథ మీకు గుర్తుందా? పత్రంపై సంతకం చేసిన వ్యక్తి ఈ నిర్ణయం తీసుకోలేదని మనము తెలుసుకున్నాం. ఎవరో తీసుకున్న విధాన నిర్ణయాన్ని అమలు మాత్రమే చేస్తున్నాడు. ఆ నిర్ణయం తీసుకోవడంలో ప్రధాని పాత్రను గుర్తించాం. కానీ లోక్‌సభ నుంచి మద్దతు లేకుంటే ఆయన ఆ నిర్ణయం తీసుకోలేరని కూడా మనకు తెలుసు. ఆ కోణంలో ఆయన పార్లమెంటు ఆకాంక్షలను మాత్రమే అమలు చేస్తున్నారు.

ఈ విధంగా ఏ ప్రభుత్వంలోనైనా వివిధ స్థాయిలలో రోజువారీ నిర్ణయాలు తీసుకునే విధానకర్తలను మనం చూస్తాము. కాని ప్రజల తరపున వారు అత్యున్నత అధికారాన్ని చెలాయించరు. ఈ పనిచేసేవారందరినీ సమిష్టిగా కార్యనిర్వాహకులు అంటారు. ఈ విధంగా ప్రభుత్వ విధానాల 'అమలు'కు వారు బాధ్యత వహిస్తారు కాబట్టి వారిని కార్య నిర్వాహకులు అని పిలుస్తారు. ఈ విధంగా మనము 'ప్రభుత్వం' గురించి మాట్లాడేటప్పుడు సాధారణంగా కార్యనిర్వాహకులు అనే అర్థం వస్తుంది.

### రాజకీయ,శాశ్వత కార్యనిర్వాహకవర్గం.

ప్రజాస్వామ్య దేశంలో కార్యనిర్వాహక వర్గంలో రెండు విభాగాలు ఉంటాయి. ఒకటి నిర్దిష్ట కాలానికి ప్రజలచే ఎన్నుకోబడినది. దానిని రాజకీయ కార్య నిర్వాహకవర్గం అంటారు. పెద్ద నిర్ణయాలు తీసుకునే రాజకీయ నేతలు ఈ కోవలోకి వస్తారు. రెండవ వర్గంలో దీర్ఘకాలిక ప్రాతిపదికన వ్యక్తులు నియమించబడతారు. వీరిని శాశ్వత కార్యనిర్వాహక వర్గం లేదా ప్రభుత్వ ఉద్యోగులు అంటారు. పౌర సేవలలో పనిచేసే వ్యక్తులను ప్రభుత్వ సివిల్ సేవా అధికారులు అంటారు. పాలకపక్షం మారినా వారు పదవుల్లోనే ఉంటారు. ఈ అధికారులు రాజకీయకార్యనిర్వాహక వర్గం కింద పనిచేస్తారు, రోజు వారీ పరిపాలన నిర్వహణలో వారికి సహాయం చేస్తారు. మీరు ఆఫీసు మెమొరాండం విషయంలో రాజకీయ, రాజకీయేతర కార్యనిర్వహకవర్గం పాత్రను గుర్తుతెచ్చుకున్నారా?

మీరు అడగవచ్చు: రాజకీయ కార్యనిర్వహక వర్గానికి రాజకీయేతర కార్యనిర్వహక వర్గం కంటే ఎక్కువ అధికారం ఎందుకు ఉంటుంది? ప్రభుత్వ ఉద్యోగికంటే మంత్రి ఎందుకు చాలా శక్తివంతుడు? ప్రభుత్వ ఉద్యోగి సాధారణంగా ఎక్కువ విద్యా వంతుడు, ఏదైనా విషయంపై లోతైన పరిజ్ఞానాన్ని కలిగి ఉంటాడు. ఆర్థిక మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న సలహాదారులు ఆర్థిక మంత్రి కంటే అర్థశాస్త్రాన్ని గూర్చి ఎక్కువ తెలిసినవారు. కొన్నిసార్లు మంత్రులు తమ మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే సాంకేతిక విషయాలపట్ల చాలా తక్కువ పరిజ్ఞానం కలిగి ఉండవచ్చు, ఇటువంటివి రక్షణ, పరిశ్రమలు, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక, గనులు మొదలగు మంత్రిత్వ శాఖల్లో ఎక్కువగా జరుగుతుంటాయి. మంత్రిమాటే ఈ విషయాలలో తుది నిర్ణయం అవుతుంది. ఎందుకు?

కారణం చాలా చిన్నది. ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టమే అత్యున్నతమైనది. మంత్రి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధి. అందువలన ప్రజల అభీష్టాన్ని వారి తరుపున అమలు చేయడానికి అధికారం ఉంటుంది. ఆమె తీసుకున్న నిర్ణయం వల్ల వచ్చే అన్ని పరిణామాలకు ఆమె చివరకు ప్రజలకు జవాబుదారిగా ఉంటారు. అందుకే తుది నిర్ణయాలన్నీ మంత్రే తీసుకుంటారు. ఒక విధానంపై ఏ పరిధిలో, ఏ లక్ష్యాల సాధనకు నిర్ణయాలు తీసుకోవాలో మంత్రి నిర్ణయిస్తారు. తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన విషయాలలో ఆమె నిపుణు రాలు కాదు, అలా ఆశించకూడదు కూడా. మంత్రి అన్ని సాంకేతిక విషయాల్లో నిపుణుల సలహాలు తీసుకుంటారు. కానీ తరచుగా నిపుణులు విభిన్న అభిప్రాయాలను కలిగి ఉంటారు లేదా ఒకటి కంటే ఎక్కువ ఐచ్ఛికాలను ఆమె ముందు ఉంచుతారు. అసలు లక్ష్యం ఏమిటనే దానిపై ఆధారపడి మంత్రి నిర్ణయం తీసుకుంటారు.

నిజానికి ఏ పెద్ద సంస్థలోనైనా ఈ విధంగానే జరుగుతుంది. విషయ నిపుణులు కాకుండా విషయాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్న వారు మాత్రమే ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు,

important decisions, not the experts. The experts can tell the route, but someone with a larger view decides the destination. In a democracy elected ministers perform this role.

## Prime Minister and Council of Ministers

Prime Minister is the most important political institution in the country. Yet there is no direct election to the post of the Prime Minister. The President appoints the Prime Minister. But the President cannot appoint anyone she likes. The President appoints the leader of the majority party or the coalition of parties that commands a majority in the Lok Sabha, as Prime Minister. In case no single party or alliance gets a majority, the President appoints the person most likely to secure a majority support. The Prime Minister does not have a fixed tenure. He continues in power so long as he remains the leader of the majority party or coalition.

After the appointment of the Prime Minister, the President appoints other ministers on the advice of the Prime Minister. The Ministers are usually from the party or the coalition that has the majority in the Lok Sabha. The Prime Minister is free to choose ministers, as long as they are members of Parliament. Sometimes, a person who is not a member of Parliament can also become a minister. But such a person has to get elected to one of the Houses of Parliament within six months of appointment as minister.

Council of Ministers is the official name for the body that includes all the Ministers. It usually has 60 to 80 Ministers of different ranks.

- **Cabinet Ministers** are usually top-level leaders of the ruling party or parties who are in charge of the major ministries. Usually the Cabinet Ministers meet to take decisions in the name of the Council of Ministers. Cabinet is thus the inner ring of the Council of Ministers. It comprises about 25 ministers.
- **Ministers of State with independent charge** are usually in-charge of smaller Ministries. They participate in the Cabinet meetings only when specially invited.
- **Ministers of State** are attached to and required to assist Cabinet Ministers.

Since it is not practical for all ministers to meet regularly and discuss everything, the decisions are taken in Cabinet meetings. That is why parliamentary democracy in most countries is often known as the Cabinet form of government. The Cabinet works as a team. The ministers may have different views and opinions, but everyone has to own up to every decision of the Cabinet.

**read the cartoon**

The race to become minister is not new. Here is a cartoon depicting ministerial aspirants waiting to get a berth in Nehru's Cabinet after the 1962 elections. Why do you think political leaders are so keen to become ministers?




©Shankar. Don't Spare Me

నిపుణులు తీసుకోరు. నిపుణులు మార్గాన్ని మాత్రమే చెప్పగలరు, కానీ గమ్యాన్ని దూరదృష్టి ఉన్నవారు నిర్ణయిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మంత్రులు ఈ పాత్రను నిర్వహిస్తారు.

## ప్రధాన మంత్రి, మంత్రి మండలి

దేశంలో అత్యంత ముఖ్యమైన రాజకీయ సంస్థ ప్రధానమంత్రి. అయితే ప్రధానమంత్రి పదవికి ప్రత్యక్ష ఎన్నిక లేదు. ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. కానీ రాష్ట్రపతి ఆమె నచ్చినవారిని నియమించలేరు. మెజారిటీ పార్టీ లేదా లోక్‌సభలో మెజారిటీ ఉన్న పార్టీల కూటమి నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. ఏ ఒక్క పార్టీ లేదా పార్టీల కూటమికి మెజారిటీ రాని పక్షంలో మెజారిటీ మద్దతు పొందే అవకాశం ఉన్న వ్యక్తిని రాష్ట్రపతి నియమిస్తారు. ప్రధానమంత్రికి నిర్ణీత పదవీకాలం లేదు. మెజారిటీ పార్టీ లేదా సంకీర్ణ కూటమికి నాయకుడిగా ఉన్నంత కాలం ఆయన అధికారంలో కొనసాగుతారు.

ప్రధానమంత్రిని నియమించిన తర్వాత అతని సలహా మేరకు రాష్ట్రపతి ఇతర మంత్రులను నియమిస్తారు. మంత్రులు సాధారణంగా లోక్ సభలో మెజారిటీ ఉన్న పార్టీ లేదా కూటమికి చెందిన వారై ఉంటారు. వారు పార్లమెంటు సభ్యులుగా ఉన్నంత వరకు మంత్రులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ప్రధానికి ఉంటుంది. కొన్నిసార్లు పార్లమెంటు సభ్యుడు కాని వ్యక్తి కూడా మంత్రి కావచ్చు. కానీ అలాంటి వ్యక్తి మంత్రిగా నియమితులైన ఆరు నెలల్లోపు పార్లమెంటు ఉభయ సభలలో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

మంత్రులందరినీ కలిగి ఉన్న కూటమిని మంత్రి మండలి అని అధికారికంగా పిలుస్తారు. ఇందులో సాధారణంగా 60 నుంచి 80 మంది వివిధ హోదాల మంత్రులు ఉంటారు.

- **క్యాబినెట్ మంత్రులుగా** సాధారణంగా అధికార పార్టీ లేదా పార్టీల ప్రధాన మంత్రిత్వ శాఖలకు బాధ్యత వహించే ఉన్నత స్థాయి నాయకులు ఉంటారు. సాధారణంగా కేబినెట్ మంత్రులు సమావేశమై మంత్రి మండలి పేరుతో నిర్ణయాలు తీసుకుంటారు. క్యాబినెట్ అనేది మంత్రి మండలి యొక్క లోపలి వలయం. ఇందులో దాదాపు 25 మంది మంత్రులు ఉంటారు.
- **స్వతంత్ర బాధ్యత కలిగిన సహాయ మంత్రులు** సాధారణంగా చిన్న శాఖలను నిర్వహిస్తారు. ప్రత్యేకంగా ఆహ్వానించినప్పుడు మాత్రమే వారు కేబినెట్ సమావేశాల్లో పాల్గొంటారు.
- **సహాయ మంత్రులు** క్యాబినెట్‌కు అనుబంధంగా ఉంటూ వారికి సహాయం చేయవలసి ఉంటుంది.

మంత్రులందరూ క్రమం తప్పకుండా సమావేశమై అన్నీ చర్చించుకోవడం ఆచరణ సాధ్యం కాదు కాబట్టి కేబినెట్ సమావేశాల్లోనే నిర్ణయాలు తీసుకుంటారు. అందుకే చాలా దేశాల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని క్యాబినెట్ తరహా ప్రభుత్వం అని పిలుస్తారు. క్యాబినెట్ ఒక బృందంగా పనిచేస్తుంది. మంత్రులకు భిన్నమైన అభిప్రాయాలు, ఆలోచనలు ఉండవచ్చు, కానీ కేబినెట్ యొక్క ప్రతి నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి.

**ఈ వ్యంగ్య చిత్రాన్ని చదవండి.**

మంత్రి పదవి కోసం పోటీ – పోటీ పడటం కొత్త కాదు. ఇక్కడ ఒక వ్యంగ్య చిత్రం ఉంది. 1962 ఎన్నికల తర్వాత నెహ్రూ మంత్రివర్గంలో బెర్త్ పొంది క్యాబినెట్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు. మంత్రులు కావడానికి రాజకీయ నేతలు ఎందుకు అంత ఆసక్తి చూపుతున్నారని అనుకుంటున్నారా?



No minister can openly criticise any decision of the government, even if it is about another Ministry or Department. Every ministry has secretaries, who are civil servants. The secretaries provide the necessary background information to the ministers to take decisions. The Cabinet as a team is assisted by the Cabinet Secretariat. This includes many senior civil servants who try to coordinate the working of different ministries.

### ACTIVITY

- List the names of five Cabinet Ministers and their ministries each at the Union level and in your state.
- Meet the Mayor or Municipal Chairperson of your town or the President of Zilla Parishad of your district and ask him or her about how the city, town or district is administered.

## Powers of the Prime Minister

The Constitution does not say very much about the powers of the Prime Minister or the ministers or their relationship with each other. But as head of the government, the Prime Minister has wide ranging powers. He chairs Cabinet meetings. He coordinates the work of different Departments. His decisions are final in case disagreements arise between Departments. He exercises general supervision of different ministries. All ministers work under his leadership. The Prime Minister distributes and redistributes work to the ministers. He also has the power to dismiss ministers. When the Prime Minister quits, the entire ministry quits.

Thus, if the Cabinet is the most powerful institution in India, within the Cabinet it is the Prime Minister who is the most powerful. The powers of the Prime Minister in all parliamentary democracies of the world have increased so much in recent decades that parliamentary democracies are some times seen as Prime Ministerial form of government. As political parties have come to play a major role in politics, the Prime Minister controls the Cabinet and Parliament through the party. The media also contributes to this trend by making politics and elections as a competition between top leaders of parties. In India too we have seen such a tendency towards the concentration of powers in the hands of the Prime Minister. Jawaharlal Nehru, the first Prime Minister of India, exercised enormous authority because he had great influence over the public. Indira Gandhi was also a very powerful leader compared to her colleagues in the Cabinet. Of course, the extent of power wielded by a Prime Minister also depends on the personality of the person holding that position.

However, in recent years the rise of coalition politics has imposed certain constraints on the power of the Prime Minister. The Prime



©R.K. Laxman, *The Times of India*

**read the cartoon**

This cartoon depicts a cabinet meeting chaired by Prime Minister Indira Gandhi in early 1970s, at the peak of her popularity. Do you think similar cartoons could be drawn about other prime ministers who followed her?

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇతర మంత్రిత్వ శాఖలకు లేదా విభాగాలకు సంబంధించినది అయినప్పటికీ ఏ మంత్రి కూడా దీనిని బహిరంగంగా విమర్శించలేరు. ప్రతి మంత్రిత్వ శాఖలోను ప్రభుత్వ ఉద్యోగులే కార్యదర్శులుగా ఉంటారు, వారు సివిల్ సర్వెంట్లు. నిర్ణయాలు తీసుకోవడానికి మంత్రులకు అవసరమైన నేపథ్య సమాచారాన్ని కార్యదర్శులు అందజేస్తారు. కార్యదర్శి బృందం క్యాబినెట్ బృందానికి సహాయం చేస్తుంది. క్యాబినెట్ వివిధ మంత్రిత్వ శాఖల పనిని సమన్వయం చేయడానికి ప్రయత్నించే అనేక మంది సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులు ఇందులో ఉంటారు.

## కృత్యము

- కేంద్ర స్థాయిలో, మీ రాష్ట్రంలో ఐదుగురు క్యాబినెట్ మంత్రులు, వారి మంత్రిత్వ శాఖల పేర్ల జాబితాను రాయండి.
- మీ పట్టణంలోని మేయర్ లేదా మున్సిపల్ చైర్ పర్సన్ లేదా మీ జిల్లా పరిషత్ అధ్యక్షుడిని కలవండి. నగరం, పట్టణం లేదా జిల్లా ఎలా నిర్వహించబడుతుందో అతనిని లేదా ఆమెను అడగండి.

## ప్రధాన మంత్రి అధికారాలు

ప్రధానమంత్రి లేదా మంత్రుల అధికారాలు లేదా ఒకరితో ఒకరికి గల సంబంధాల గురించి రాజ్యాంగం పెద్దగా ప్రస్తావించలేదు. కానీ ప్రభుత్వాధి నేతగా ప్రధానమంత్రికి విస్తృత అధికారాలున్నాయి. అతను కేబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. అతను వివిధ శాఖల పనిని సమన్వయం చేస్తారు. శాఖల మధ్య విభేదాలు తలెత్తితే అతని నిర్ణయాలే అంతిమమైనవి. అతను వివిధ మంత్రిత్వ శాఖల మీద సాధారణ పర్యవేక్షణను నిర్వహిస్తాడు. మంత్రులందరూ ఆయన నాయకత్వంలోనే పనిచేస్తారు. ప్రధానమంత్రి మంత్రులకు పనిని పంపిణీ, పునఃపంపిణీ చేస్తారు. మంత్రులను తొలగించే అధికారం కూడా ఆయనకు ఉంది. ప్రధానమంత్రి రాజీనామా చేస్తే మంత్రివర్గం మొత్తం నిష్క్రమిస్తుంది.

ఆ విధంగా క్యాబినెట్ భారతదేశంలో అత్యంత


©R.K. Laxman, *The Times of India*

శక్తివంతమైన సంస్థ. అయితే ఆ క్యాబినెట్లో ప్రధాన మంత్రి అత్యంత శక్తిమంతుడు. ప్రపంచంలోని అన్ని పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశాలలో ప్రధాన మంత్రి అధికారాలు ఇటీవలి దశాబ్దాలలో చాలా పెరిగాయి. అందుకే పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలు కొన్నిసార్లు ప్రధానమంత్రి తరహా ప్రభుత్వ రూపంలా కనిపిస్తాయి. రాజకీయ పార్టీలు రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించినట్లు ప్రధానమంత్రి పార్టీ ద్వారా క్యాబినెట్‌ను, పార్లమెంటును నియంత్రిస్తారు. ప్రసారమాధ్యమాలు కూడా రాజకీయాలు, ఎన్నికలలో పార్టీల అగ్ర నాయకుల మధ్య పోటీ వాతావరణం నెలకొనేలా తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నాయి. భారతదేశంలో కూడా ప్రధాన మంత్రి చేతిలో అధికారాలు కేంద్రీకరించడం లాంటి ధోరణిని మనం చూశాము. భారత మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ ప్రజలపై గొప్ప ప్రభావాన్ని చూపినందున అపారమైన అధికారాన్ని చెలాయించారు. మంత్రివర్గంలోని తన సహచరులతో పోలిస్తే ఇందిరా గాంధీ కూడా చాలా శక్తివంతమైన నాయకురాలు. సహజంగానే ఒక ప్రధానమంత్రి ఎంత అధికారం నిర్వహించారు అన్నది ఆ పదవిలో ఉన్న వ్యక్తియొక్క వ్యక్తిత్వంపై కూడా ఆధారపడి ఉంటుంది.

అయితే ఇటీవలి సంవత్సరాలలో సంకీర్ణ రాజకీయాల పెరుగుదల ప్రధానమంత్రి అధికారంపై కొన్ని పరిమితులను విధించింది.

**ఈ వ్యంగ్య చిత్రాన్ని చదవండి**

ఈ కార్టూన్1970ల ప్రారంభంలో ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీకి జనాదరణ అత్యున్నత స్థాయితో ఉన్నప్పుడు ఆమె అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశాన్ని గూర్చి వర్ణిస్తుంది. దీనిని అనుసరించిన ఇతర ప్రధానుల వ్యంగ్య చిత్రాలను మరికొన్ని ఆలోచించి గీయగలరా?

Minister of a coalition government cannot take decisions as he likes. He has to accommodate different groups and factions in his party as well as among alliance partners. He also has to heed to the views and positions of the coalition partners and other parties, on whose support the survival of the government depends.



Why does this book refer to the President as 'she'? Have we ever had a woman President in our country?



Did you protest when the book referred to the Prime Minister as 'he'? Have we not had a woman Prime Minister? Why should we assume that all the important positions are held by men?

## The President

While the Prime Minister is the head of the government, the President is the head of the State. In our political system the head of the State exercises only nominal powers. The President of India is like the Queen of Britain whose functions are to a large extent ceremonial. The President supervises the overall functioning of all the political institutions in the country so that they operate in harmony to achieve the objectives of the State.

The President is not elected directly by the people. The elected Members of Parliament (MPs) and the elected Members of the Legislative Assemblies (MLAs) elect her. A candidate standing for President's post has to get a majority of votes to win the election. This ensures that the President can be seen to represent the entire nation. At the same time the President can never claim the kind of direct popular mandate that the Prime Minister can. This ensures that she remains only a nominal executive.

The same is true of the powers of the President. If you casually read the Constitution you would think that there is nothing that she cannot do. All governmental activities take place in the name of the President. All laws and major policy decisions of the government are issued in her name. All major appointments are made in the name of the President. These include the appointment of

Press Information Bureau



The President, Shri Ram Nath Kovind administering the oath of office of the Prime Minister to Shri Narendra Modi, at a Swearing-in Ceremony, at Rashtrapati Bhavan on 30 May 2019.



ఈ పుస్తకం ఎందుకని రాష్ట్రపతిని 'ఆమె' అని సంభోధించింది? మన దేశానికి ఎప్పుడైనా ఒక మహిళ రాష్ట్రపతిగా చేసారా?



ప్రధానమంత్రిని 'అతడు' అని పుస్తకంలో సంభోదించడాన్ని నీవు వ్యతిరేకించావా? మనకు మహిళా ప్రధానులు లేరా? అన్ని ముఖ్యమైన పదవులను పురుషులే నిర్వహించాలి అని మనం ఎందుకు ఊహించాలి?

సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రధానమంత్రి తన ఇష్ట ప్రకారం నిర్ణయాలు తీసుకోలేరు. ఆయన తన పార్టీలో వివిధ గ్రూపులు, వర్గాలను, అలాగే కూటమి భాగస్వామ్య పక్షాలనూ కలుపుకు పోవాలి. ప్రభుత్వ మనుగడకు ఆధారమైన సంకీర్ణ భాగస్వామ్య పక్షాలు, ఇతర పార్టీల అభిప్రాయాలు, స్థితిని కూడా అతను జాగ్రత్తగా గమనించాలి.

## రాష్ట్రపతి

ప్రధానమంత్రి ప్రభుత్వానికి అధిపతి అయితే, రాష్ట్రపతి దేశానికి అధిపతి. మన రాజకీయ వ్యవస్థలో దేశాధినేత నామమాత్రపు అధికారాలను మాత్రమే వినియోగించుకుంటారు. భారత రాష్ట్రపతి బ్రిటన్ రాణి వంటివారు. వీరి విధులు చాలా వరకు ఉత్సవ వేడుకలాగా ఉంటాయి. దేశంలోని అన్ని రాజకీయ సంస్థల మొత్తం పని తీరును రాష్ట్రపతి పర్యవేక్షిస్తారు. తద్వారా దేశ లక్ష్యాలను సాధించడానికి అవి సామరస్యంగా పని చేస్తాయి.

రాష్ట్రపతి ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడరు. ఎన్నికైన పార్లమెంటు సభ్యులు (MPలు), ఎన్నికైన శాసనసభల సభ్యులు (MLAలు) ఆమెను ఎన్నుకుంటారు. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల్లో గెలవాలంటే మెజారిటీ ఓట్లను పొందాలి. రాష్ట్రపతి దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహించరని ఇది చూపుతుంది. అదే సమయంలో ప్రధానమంత్రి పొందిన ప్రత్యక్ష ప్రజామోదాన్ని రాష్ట్రపతి తాను పొందినట్లు భావించలేరు. అందుకే ఆమె నామ మాత్రపు కార్య నిర్వాహకురాలు మాత్రమే అని ఇది నిర్ధారిస్తుంది.

రాష్ట్రపతి అధికారాల విషయంలోనూ ఇదే నిజం. మీరు సాధారణంగా రాజ్యాంగాన్ని చదివితే ఆమె చేయలేని ముఖ్యమైన పని అంటూ ఏమీ లేదని మీ తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యకలాపాలన్నీ రాష్ట్రపతి పేరు మీదే జరుగుతాయి. ప్రభుత్వం యొక్క అన్ని చట్టాలు, ప్రధాన విధాన నిర్ణయాలు ఆమె పేరు మీద జారీ చేయబడతాయి. ప్రధాన నియామకాలన్నీ రాష్ట్రపతి పేరుతోనే జరుగుతాయి. భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తులు, రాష్ట్రాల గవర్నర్లు, ఎన్నికల కమీషనర్లు, ఇతర దేశాలకు

Press Information Bureau



2014 మే 26న రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార వేడుకలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ గారు.

the Chief Justice of India, the Judges of the Supreme Court and the High Courts of the states, the Governors of the states, the Election Commissioners, ambassadors to other countries, etc. All international treaties and agreements are made in the name of the President. The President is the supreme commander of the defence forces of India.

But we should remember that the President exercises all these powers only on the advice of the Council of Ministers. The President can ask the Council of Ministers to reconsider its advice. But if the same advice is given again, she is bound to act according to it. Similarly, a bill passed by the Parliament becomes a law only after the President gives assent to it. If the President wants, she can delay this for some time and send the bill back to Parliament for reconsideration. But if Parliament passes the bill again, she has to sign it.

So you may wonder what does the President really do? Can she do anything on her own at all? There is one very important thing she should do on her own: appoint the Prime Minister. When a party or coalition of parties secures a clear majority in the elections, the President, has to appoint the leader of the majority party or the coalition that enjoys majority support in the Lok Sabha. When no party or coalition gets a majority in the Lok Sabha, the President exercises her discretion. The President appoints a leader who in her opinion can muster majority support in the Lok Sabha. In such a case, the President can ask the newly appointed Prime Minister to prove majority support in the Lok Sabha within a specified time.

## The Presidential System

Presidents all over the world are not always nominal executives like the President of India. In many countries of the world, the President is both the head of the state and the head of the government. The President of the United States of America is the most well known example of this kind of President. The US President is directly elected by the people. He personally chooses and appoints all Ministers. The law making is still done by the legislature (called the Congress in the US), but the president can veto any law. Most importantly, the president does not need the support of the majority of members in the Congress and neither is he answerable to them. He has a fixed tenure of four years and completes it even if his party does not have a majority in the Congress.

This model is followed in most of the countries of Latin America and many of the ex-Soviet Union countries. Given the centrality of the President, this system of government is called the Presidential form of government. In countries like ours that follow the British model, the parliament is supreme. Therefore our system is called the parliamentary system of government.

read the cartoon



What is better for a democracy: A Prime Minister who can do whatever he wishes or a Prime Minister who needs to consult other leaders and parties?

CHECK YOUR PROGRESS

Eliamma, Annakutti and Marymol read the section on the President. Each of them had a question. Can you help them in answering these questions?

**Eliamma**: What happens if the President and the Prime Minister disagree about some policy? Does the view of the Prime Minister always prevail?

**Annakutti**: I find it funny that the President is the Supreme Commander of Armed Forces. I doubt if the President can even lift a heavy gun. What is the point in making the President the Commander?

**Marymol**: I would say, what is the point in having a President at all if all the real powers are with the Prime Minister?

రాయబారులు మొదలైన నియామకాలు అన్నీ రాష్ట్రపతి పేరుమీద జరుగుతాయి. అంతర్జాతీయ సంధులు, ఒప్పందాలు అన్నీ రాష్ట్రపతి పేరు మీద చేయబడతాయి. రాష్ట్రపతి భారత రక్షణ దళాలకు సుప్రీం కమాండర్.

అయితే రాష్ట్రపతి ఈ అధికారాలన్నింటినీ మంత్రి మండలి సలహా మేరకు మాత్రమే నిర్వహిస్తారని మనం గుర్తుంచుకోవాలి. రాష్ట్రపతి తన సలహాను పునఃపరిశీలించమని మంత్రి మండలిని కోరవచ్చు. అయితే మరలా అదే సలహా ఇస్తే దాని ప్రకారం నడుచుకోవాల్సి వస్తుంది. అదేవిధంగా పార్లమెంటు ఆమోదించిన బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే చట్టంగా మారుతుంది. ఒకవేళ రాష్ట్రపతి కోరుకుంటే బిల్లును ఆమె కొంతకాలం ఆలస్యం చేయవచ్చు, పునర్విచారణ కోసం తిరిగి ఆ బిల్లును పార్లమెంటుకు పంపవచ్చు. అయితే పార్లమెంటు మళ్లీ ఆ బిల్లును ఆమోదించినట్లయితే ఆమె దానిపై సంతకం చేయాలి.

కాబట్టి రాష్ట్రపతి నిజంగా ఏమి చేస్తారు? అని మీరు ఆశ్చర్యపోవచ్చు. ఆమె సొంతంగా ఏమైనా చేయగలరా? ఆమె స్వయంగా చేయవలసిన ముఖ్యమైన విషయం ఒకటి ఉంది: ప్రధానమంత్రిని నియమించడం. ఒక పార్టీ లేదా పార్టీల కూటమి ఎన్నికలలో స్పష్టమైన మెజారిటీని పొందినప్పుడు రాష్ట్రపతి మెజారిటీ పార్టీ లేదా లోక్‌సభలో మెజారిటీ మద్దతు ఉన్న కూటమికి నాయకుడిని ప్రధాన మంత్రిగా నియమించాలి. లోక్‌సభలో ఏ పార్టీ లేదా కూటమి మెజారిటీని పొందనప్పుడు, రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. రాష్ట్రపతి తన అభిప్రాయం ప్రకారం లోక్‌సభలో మెజారిటీ మద్దతును కూడగట్టగల నాయకుడిని నియమిస్తారు. అటువంటి సందర్భంలో, లోకసభలో నిర్దిష్ట సమయంలోగా మెజారిటీ మద్దతును నిరూపించు కోవలసిందిగా కొత్తగా నియమితులైన ప్రధాన మంత్రిని రాష్ట్రపతి కోరవచ్చు.

ఈ వ్యంగ్య చిత్రాన్ని చదవండి

## రాష్ట్రపతి వ్యవస్థ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అధ్యక్షులు అందరూ భారత అధ్యక్షుడివలె నామమాత్రపు కార్యనిర్వాహకులు కాదు. ప్రపంచంలోని అనేక దేశాలలో అధ్యక్షుడు దేశానికి, ప్రభుత్వానికి రెండింటికీ అధిపతి. ఈ రకమైన అధ్యక్షునికి అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు ఒక మంచి ఉదాహరణ. అమెరికా అధ్యక్షుడు ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడతాడు. మంత్రులందరినీ అతనే వ్యక్తిగతంగా ఎంచుకుని, నియమిస్తాడు. చట్టాన్ని రూపొందించడం ఇప్పటికీ శాసనసభ (లేజిస్లేచర్) (అ.సం.రాష్ట్రాలలో దీనిని కాంగ్రెస్ అని పిలుస్తారు) చేత చేయబడుతుంది. అయితే అధ్యక్షుడు ఏ చట్టాన్ని అయినా వీటో చేయవచ్చు. మరీ ముఖ్యంగా అధ్యక్షుడికి కాంగ్రెస్‌లో మెజారిటీ సభ్యుల మద్దతు అవసరం లేదు, వారికి జవాబుదారీ కాదు. ఆయనకు నాలుగేళ్ల నిర్ణీత పదవీకాలం ఉంది, తన పార్టీకి కాంగ్రెస్‌లో మెజారిటీ లేకపోయినా దానిని పూర్తి చేస్తారు.

ఈ తరహా విధానం లాటిన్ అమెరికాలోని చాలా దేశాలు, అనేక మాజీ సోవియట్ యూనియన్ దేశాలు అనుసరిస్తున్నాయి. అధ్యక్షుడి యొక్క కేంద్రీకరణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రభుత్వ వ్యవస్థను 'అధ్యక్ష తరహా' ప్రభుత్వ విధానం అంటారు. బ్రిటన్ దేశపు విధానాన్ని అనుసరిస్తున్న మనలాంటి దేశాల్లో పార్లమెంటే అత్యున్నతమైనది. కాబట్టి మన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అంటారు.



ప్రజాస్వామ్యానికి ఏది మంచిది: ఒక ప్రధానమంత్రి తను అనుకొన్నది అనుకొన్నట్లు చేయగలిగే విధానమా లేదా ప్రధానమంత్రి ఇతర నాయకులను, పార్టీలను సంప్రదించి నిర్ణయాలను తీసుకునే విధానమా?

రాష్ట్రపతిపై గల విభాగాన్ని ఏలియమ్మ, అన్నకుట్టి, మేరీమోల్‌లు చదివారు. వారిలో ఒక్కొక్కరికి ఒక్కో ప్రశ్న వచ్చింది. ఈ ప్రశ్నలకు సమాధానమివ్వడంలో మీరు వారికి సహాయం చేయగలరా?

**ఏలియమ్మ:** ఏదైనా ఒక విధానంపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి విభేదిస్తే ఏమి జరుగుతుంది? ప్రధానమంత్రి అభిప్రాయం చెల్లుబాటు అవుతుందా?

**అన్నకుట్టి:** సాయుధ బలగాలకు అత్యున్నత అధికారి. రాష్ట్రపతి అని అంటే నాకు వింతగా అనిపిస్తుంది. రాష్ట్రపతి బరువైనా తుపాకీని ఎత్తగలరా అని నాకు సందేహంగా ఉంది. రాష్ట్రపతిని అత్యున్నత అధికారిగా చేయడంలో ఉద్దేశం ఏమిటి?

**మేరీమోల్:** అసలైన అధికారాలన్నీ ప్రధానమంత్రికే ఉంటే రాష్ట్రపతి ఉండడం వల్ల దేశానికి ప్రయోజనం ఏమిటి? అని నేనంటాను.

**మీ పురోగతి పరిశీలించుకోండి**

## 4.4 The Judiciary

It is quite common in the US for judges to be nominated on the basis of well-known political opinions and affiliations. This fictitious advertisement appeared in the US in 2005 when President Bush was considering various candidates for nomination to the US supreme court. What does this cartoon say about the independence of the judiciary? Why do such cartoons not appear in our country? Does this demonstrate the independence of our judiciary?

Let us return, one final time, to the story of Office Memorandum that we started with. This time let us not recall the story, but imagine how different the story could have been. Remember, the story came to a satisfactory end because the Supreme Court gave a verdict that was accepted by everyone. Imagine what would have happened in the following situations:

- If there was nothing like a Supreme Court in the country.
- Even if there was a Supreme Court, if it had no power to judge actions of the government.
- Even if it had the power, if no one trusted the Supreme Court to give a fair verdict.
- Even if it gave a fair judgement, if those who appealed against the Government Order did not accept the judgement.




©M.E. Cohen, *National*, Cagle Cartoons Inc.

### Activity

Follow the news about any major court case in a High Court or the Supreme Court. What was the original verdict? Did the High Court or the Supreme Court change it? What was the reason?

This is why an independent and powerful judiciary is considered essential for democracies. All the courts at different levels in a country put together are called the judiciary. The Indian judiciary consists of a Supreme Court for the entire nation, High Courts in the states, District Courts and the courts at local level. India has an integrated judiciary. It means the Supreme Court controls the judicial administration in the country. Its decisions are binding on all other courts of the country. It can take up any dispute

- Between citizens of the country;
- Between citizens and government;
- Between two or more state governments; and
- Between governments at the union and state level.

It is the highest court of appeal in civil and criminal cases. It can hear appeals against the decisions of the High Courts.

Independence of the judiciary means that it is not under the control of the legislature or the executive. The judges do not act on the direction of the government or according to the wishes of the party in power. That is why all modern democracies have courts that are independent of the legislature and the executive. India has achieved this. The judges of the Supreme Court and the High Courts are appointed by the President on the advice of the Prime Minister and in

## 4.4 న్యాయ వ్యవస్థ

USలో బాగా రాజకీయ అనుభవం, అనుబంధాలు కలిగిన వారినే న్యాయమూర్తులుగా నియమించడం సర్వసాధారణం. 2005లో అధ్యక్షుడు బుష్ అమెరికా సుప్రీం కోర్టుకు నామినేషన్ చేయడానికి వివిధ అభ్యర్థులను పరిశీలిస్తున్నప్పుడు ఈ క్రింది కల్పిత ప్రకటన కనిపించింది. న్యాయవ్యవస్థ స్వతంత్రత గురించి ఈ వ్యంగ్య చిత్రం ఏమి తెలియజేస్తుంది? ఇటువంటి వ్యంగ్య చిత్రం మన దేశంలో ఎందుకు కనిపించవు? ఇది మన న్యాయవ్యవస్థ స్వతంత్రతకు నిదర్శనమా?

చివరిసారిగా తిరిగి మనము ఈ పాఠం ప్రారంభంలో చెప్పుకొన్న ఆఫీస్ మెమోరాండం యొక్క కథనాన్ని గుర్తు చేసుకుందాం. ఈసారి మనం కథను గుర్తుకు చేసుకోవడం కాదు, కథ ఎంత భిన్నంగా ఉంటుందో ఊహించండి. అందరూ అంగీకరించే తీర్పును సుప్రీంకోర్టు ఇచ్చినందున కథ సంతృప్తికరంగా ముగిసిందని గుర్తుంచుకోండి. కింది పరిస్థితులలో ఏమి జరుగుతుందో ఊహించండి:

- దేశంలో సుప్రీంకోర్టు లాంటిదేమీ లేకుంటే.
- సుప్రీం కోర్టు ఉన్నప్పటికీ దానికి ప్రభుత్వం యొక్క చర్యలపై తీర్పు చెప్పే అధికారం లేకుంటే.
- దానికి అధికారం ఉన్నప్పటికీ అది ఇచ్చే న్యాయమైన తీర్పును ఎవరూ విశ్వసించకపోతే.
- అది న్యాయమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వుపై అప్పీలు చేసిన వారు అంగీకరించకపోతే.




©M.E. Cohen, *National*, Cagle Cartoons Inc.

### కృత్యము

హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో ఏదైనా ప్రధాన కోర్టు కేసును గురించిన వార్తలను చూడండి. అసలు తీర్పు ఏమిటి? హైకోర్టు లేదా సుప్రీంకోర్టు తీర్పును ఏమైనా మార్చాయా? కారణం ఏమిటి?

అందుకే స్వతంత్రమైన, శక్తివంతమైన న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యాలకు అవసరమని భావిస్తారు. దేశంలోని వివిధ స్థాయిలలో ఉన్న అన్ని న్యాయ స్థానాలను కలిపి న్యాయవ్యవస్థ అంటారు. మొత్తానికి సుప్రీంకోర్టు అనే అత్యున్నత న్యాయస్థానాన్ని, రాష్ట్రాలలో హైకోర్టులను, స్థానిక స్థాయిలో జిల్లా కోర్టులు, స్థానిక కోర్టులను భారతదేశ న్యాయవ్యవస్థ కలిగి ఉంది. భారతదేశం ఏకీకృత న్యాయ వ్యవస్థను కలిగిఉంది. అంటే దేశంలోని న్యాయ పరిపాలనను సుప్రీంకోర్టు నియంత్రిస్తుంది. దేశంలోని అన్ని ఇతర న్యాయస్థానాలు దాని నిర్ణయానికి కట్టుబడి ఉంటాయి. ఇది ఏ వివాదాన్ని అయినా విచారించవచ్చు.

- దేశ పౌరుల మధ్య
- పౌరులు, ప్రభుత్వం మధ్య
- రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రప్రభుత్వాల మధ్య.
- కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వాల మధ్య.

సివిల్, క్రిమినల్ కేసుల విచారణలో ఇదే అత్యున్నత న్యాయస్థానం. ఇది హైకోర్టుల నిర్ణయాలపై అప్పీళ్లను విచారించవచ్చు.

న్యాయవ్యవస్థ స్వతంత్రత అంటే అది శాసన నిర్మాణశాఖ, కార్యనిర్వాహక శాఖ నియంత్రణలో ఉండదు. దీనినే స్వతంత్ర్య న్యాయవ్యవస్థ అంటారు. న్యాయమూర్తులు ప్రభుత్వ ఆదేశానుసారం లేదా అధికారంలో ఉన్న పార్టీ ఇష్టానుసారం పనిచేయరు. అందుచే అన్ని ఆధునిక ప్రజాస్వామ్యాలు శాసన నిర్మాణ, కార్యనిర్వాహక శాఖలతో సంబంధం లేని స్వతంత్ర న్యాయస్థానాలను కలిగి ఉన్నాయి. భారతదేశంలో ఈ విధానం ఉంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను నియమిస్తారు.

consultation with the Chief Justice of the Supreme Court. In practice it now means that the senior judges of the Supreme Court select the new judges of the Supreme Court and the High Courts. There is very little scope for interference by the political executive. The senior most judge of the Supreme Court is usually appointed the Chief Justice. Once a person is appointed as judge of the Supreme Court or the High Court it is nearly impossible to remove him or her from that position. It is as difficult as removing the President of India. A judge can be removed only by an impeachment motion passed separately by two-thirds members of the two Houses of the Parliament. It has never happened in the history of Indian democracy.

The judiciary in India is also one of the most powerful in the world. The Supreme Court and the High Courts have the power to interpret the Constitution of the country. They can declare invalid any law of the legislature or the actions of the executive, whether at the Union level or at the state level, if they find such a law or action is against the Constitution. Thus they can determine the Constitutional validity of any legislation or action of the executive in the country, when it is challenged before them. This is known as the judicial review. The Supreme Court of India has also ruled that the core or basic principles of the Constitution cannot be changed by the Parliament.

The powers and the independence of the Indian judiciary allow it to act as the guardian of the Fundamental Rights. We shall see in the next chapter that the citizens have a right to approach the courts to seek remedy in case of any violation of their rights. In recent years the Courts have given several judgments and directives to protect public interest and human rights. Any one can approach the courts if public interest is hurt by the actions of government. This is called public interest litigation. The courts intervene to prevent the misuse of the government's power to make decisions. They check malpractices on the part of public officials. That is why the judiciary enjoys a high level of confidence among the people.



Why are people allowed to go to courts against the government's decisions?

**CHECK YOUR PROGRESS**

Give one reason each to argue that Indian judiciary is independent with respect to:
**Appointment of judges**: ...
**Removal of judges**: ...
**Powers of the judiciary**: ...



The Chief Justice of India, Shri Justice J.S. Khehar administering the oath of the office of the President of India to Shri Ram Nath Kovind, at a swearing-in ceremony in the Central Hall of Parliament in New Delhi on 25 July 2017.

దీని అర్థం వాస్తవంగా సుప్రీంకోర్టు యొక్క సీనియర్ న్యాయమూర్తులు సుప్రీంకోర్టు, హైకోర్టులకు నూతన న్యాయమూర్తులను ఎన్నుకుంటారు. ఎంపిక చేసే పద్ధతి అమలులో ఉంది. రాజకీయ కార్యనిర్వాహక వర్గం జోక్యం చేసుకునే అవకాశం చాలా తక్కువ. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని సాధారణంగా ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తారు. ఒకవ్యక్తి సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తర్వాత అతన్ని లేదా ఆమెను ఆ పదవి నుండి తొలగించడం దాదాపు అసాధ్యం. ఈ విధానం భారత రాష్ట్రపతిని తొలగించడం ఎంతటి కష్టతరమో అంతటి కష్టతరం. పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల సభ్యులు విడి విడిగా ఆమోదించిన అభిశంసన తీర్మానం ద్వారా మాత్రమే న్యాయమూర్తిని తొలగించవచ్చు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు.

ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన న్యాయ వ్యవస్థలలో భారత న్యాయవ్యవస్థ కూడా ఒకటి. దేశ రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీం కోర్టు, హైకోర్టులకు ఉంది. కేంద్ర లేదా రాష్ట్ర స్థాయిలో శాసననిర్మాణశాఖ యొక్క ఏదైనా చట్టం లేదా కార్యనిర్వాహక శాఖ యొక్క ఏవైనా చర్యలు రాజ్యాంగ వ్యతిరేకమని వారు భావిస్తే వాటిని చెల్లనివిగా ప్రకటించవచ్చు. ఆ విధంగా దేశంలో గల ఒక చట్టం లేదా కార్యనిర్వాహక శాఖ చర్యను న్యాయస్థానాల ముందు సవాలు చేస్తే వాటి రాజ్యాంగబద్ధతను అవి నిర్ణయిస్తాయి. దానిని న్యాయ సమీక్ష అంటారు. రాజ్యాంగంలోని మౌలిక లేదా ప్రాథమిక సూత్రాలను పార్లమెంటు మార్చలేదని భారత సుప్రీంకోర్టు కూడా తీర్పు నిచ్చింది.

భారత న్యాయవ్యవస్థ యొక్క అధికారాలు, స్వతంత్రత ప్రాథమిక హక్కులకు సంరక్షకునిగా ఉండేట్టు దానిని మార్చాయి. పౌరులు తమ హక్కులకు ఏ భంగం వాటిల్లినా పౌరుడు వాటి పరిష్కారం కొరకు న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కు ఉందని తదుపరి అధ్యాయంలో మనం చూద్దాం. ఇటీవలి సంవత్సరాలలో న్యాయస్థానాలు ప్రజా ప్రయోజనాలను, మానవ హక్కులను పరిరక్షించడానికి అనేక తీర్పులు, ఆదేశాలు ఇచ్చాయి. ప్రభుత్వ చర్యలవల్ల ప్రజా ప్రయోజనం దెబ్బతింటే ఎవరైనా న్యాయ స్థానాన్ని ఆశ్రయించవచ్చు. దీనిని ప్రజా ప్రయోజన వ్యాజ్యం అంటారు. నిర్ణయాలను తీసుకునేటప్పుడు ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా నిరోధించ డానికి కోర్టులు జోక్యం చేసుకుంటాయి. ప్రభుత్వ అధికారుల అవకతవకలను అవి అరికడతాయి. అందుకే న్యాయవ్యవస్థ ప్రజల్లో అధిక విశ్వాసాన్ని కలిగి ఉంది.



ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు న్యాయస్థానాలకు వెళ్ళడానికి ఎందుకు అనుమతిస్తారు?

భారతీయ న్యాయవ్యవస్థ కింది వాటికి సంబంధించి స్వతంత్రంగా ఉందని వాదించడానికి ఒక్కొక్కదానికి ఒక్కో కారణం ఇవ్వండి:

**న్యాయమూర్తుల నియామకం...**

**న్యాయమూర్తుల తొలగింపు.....**

**న్యాయవ్యవస్థ అధికారాలు....**



**మీ పురోగతి పరిశీలించుకోండి**



2017జులై 25న న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన ప్రమాణస్వీకార వేడుకలో రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ గారిచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ జె.ఎస్. ఖెహర్.

## GLOSSARY

**Coalition government**: A government formed by an alliance of two or more political parties, usually when no single party enjoys majority support of the members in a legislature.

**Executive**: A body of persons having authority to initiate major policies, make decisions and implement them on the basis of the Constitution and laws of the country.

**Government**: A set of institutions that have the power to make, implement and interpret laws so as to ensure an orderly life. In its broad sense, government administers and supervises over citizens and resources of a country.

**Judiciary**: An institution empowered to administer justice and provide a mechanism for the resolution of legal disputes. All the courts in the country are collectively referred to as judiciary.

**Legislature**: An assembly of people's representatives with the power to enact laws for a country. In addition to enacting laws, legislatures have authority to raise taxes and adopt the budget and other money bills.

**Office Memorandum**: A communication issued by an appropriate authority stating the policy or decision of the government.

**Political Institution**: A set of procedures for regulating the conduct of government and political life in the country.

**Reservations**: A policy that declares some positions in government employment and educational institutions 'reserved' for people and communities who have been discriminated against, are disadvantaged and backward.

**State**: Political association occupying a definite territory, having an organised government and possessing power to make domestic and foreign policies. Governments may change, but the state continues. In common speech, the terms country, nation and state are used as synonyms.

## exercises

**1** If you are elected as the President of India which of the following decision can you take on your own?

**a** Select the person you like as Prime Minister.
**b** Dismiss a Prime Minister who has a majority in Lok Sabha.
**c** Ask for reconsideration of a bill passed by both the Houses.
**d** Nominate the leaders of your choice to the Council of Ministers.

**2** Who among the following is a part of the political executive?

**a** District Collector
**b** Secretary of the Ministry of Home Affairs
**c** Home Minister
**d** Director General of Police

**3** Which of the following statements about the judiciary is false?

**a** Every law passed by the Parliament needs approval of the Supreme Court
**b** Judiciary can strike down a law if it goes against the spirit of the Constitution
**c** Judiciary is independent of the Executive
**d** Any citizen can approach the courts if her rights are violated

## పదకోశం

**సంకీర్ణ ప్రభుత్వం:** శాసనసభలో సాధారణంగా ఏ ఒక్క రాజకీయ పార్టీకి కూడా ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడా మెజారిటీ సభ్యుల మద్దతు లేనప్పుడు రెండు లేదా అంతకంటే ఎక్కువ రాజకీయ పార్టీల కూటమితో ఏర్పడిన ప్రభుత్వం.

**కార్యనిర్వహక శాఖ:** రాజ్యాంగం, దేశ న్యాయ సూత్రాల ఆధారంగా ప్రధాన విధానాలను, నిర్ణయాలను తీసుకుని వాటిని అమలు చేసే అధికారం కలిగిన వ్యక్తుల సమూహము.

**ప్రభుత్వం:** క్రమబద్ధమైన జీవితాన్ని నిర్ధారించడం కోసం, చట్టాలను రూపొందించడానికి, అమలు చేయడానికి, వివరించడానికి అధికారం ఉన్న సంస్థల కూటమి. దాని విస్తృత అర్థంలో ఒక దేశంలో గల పౌరులు, వనరులపై ప్రభుత్వం నిర్వహణ, పర్యవేక్షణ చేస్తుంది.

**న్యాయవ్యవస్థ:** న్యాయాన్ని నిర్వహించడానికి, న్యాయపరమైన వివాదాల పరిష్కారానికి అవసరమైన యంత్రాంగాన్ని అందించడానికి అధికారం కలిగిన సంస్థ. దేశంలోని అన్ని కోర్టులను సమిష్టిగా న్యాయవ్యవస్థ అని సూచిస్తారు.

**శాసన సభ:** ఒక దేశానికి చట్టాలను రూపొందించే అధికారం కలిగిన ప్రజాప్రతినిధుల సభ. చట్టాలను రూపొందించడంతో పాటు, శాసనసభలకు పన్నులు పెంచడానికి, బడ్జెట్, ఇతర ద్రవ్య బిల్లులను ఆమోదించడానికి శాసనసభలకు అధికారం ఉంటుంది.

**ఆఫీస్ మెమోరాండం:** ప్రభుత్వ విధానం లేదా నిర్ణయాన్ని గూర్చి సంబంధిత అధికారి జారీ చేసే సమాచార పత్రం.

**రాజకీయ సంస్థ:** దేశంలో ప్రభుత్వ నిర్వహణను, రాజకీయ జీవితాన్ని నియంత్రించే విధానాల సముదాయం.

**రిజర్వేషన్లు:** వెనుకబడిన వారు, వివక్షకు గురైన వారు, ప్రతికూలతను ఎదుర్కొంటున్న ప్రజలు, సమూహాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థలలో కొన్ని స్థానాలను 'ప్రత్యేకంగా' కేటాయించే విధానం.

**రాజ్యం:** ఒక నిర్దిష్ట భూభాగాన్ని ఆక్రమించిన రాజకీయ సంఘం. దీనిలో అంతర్గత, విదేశీ విధానాలపై నిర్ణయాలు తీసుకోగల వ్యవస్థీకృత ప్రభుత్వం ఉంటుంది. ప్రభుత్వాలు మారవచ్చు, కానీ రాజ్యం కొనసాగుతుంది. సాధారణ పరిభాషలో దేశం, జాతి, రాష్ట్రం అనేవి పర్యాయపదాలుగా ఉపయోగించ బడతాయి.

## అభ్యాసాలు

1 మీరు భారత రాష్ట్రపతిగా ఎన్నికైనట్లయితే ఈ క్రింది వాటిలో మీరు స్వంతంగా ఏ నిర్ణయాన్ని తీసుకుంటారు?

ఎ) మీకు నచ్చిన వ్యక్తిని ప్రధానమంత్రిగా ఎంపిక చేయుట.

బి) లోక్ సభలో మెజారిటీ ఉన్న ప్రధానమంత్రిని తొలగించుట.

సి) ఉభయ సభలు ఆమోదించిన బిల్లును పునఃపరిశీలించమని కోరుట.

డి) మీకు నచ్చిన నాయకులను మంత్రి మండలికి నామినేట్ చేయుట.

2 కింది వారిలో రాజకీయ కార్యనిర్వహకవర్గంలో భాగం ఎవరు ?

ఎ) జిల్లా కలెక్టర్

బి) హెూం మంత్రిత్వశాఖ కార్యదర్శి

సి) హెూంమంత్రి

డి) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

3 న్యాయవ్యవస్థ గురించిన కింది ప్రకటనలలో ఏది తప్పు?

ఎ) పార్లమెంటు ఆమోదించిన ప్రతి చట్టానికి సుప్రీం ఆమోదం అవసరం.

బి) రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంటే అటువంటి చట్టాన్ని న్యాయవ్యవస్థ కొట్టివేయవచ్చు.

సి) న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక శాఖ నుండి స్వతంత్రంగా ఉంటుంది.

డి) ఆమె హక్కులు ఉల్లంఘించబడితే ఏ పౌరుడైనా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు

4 Which of the following institutions can make changes to an existing law of the country?

**a** The Supreme Court
**b** The President
**c** The Prime Minister
**d** The Parliament

5 Match the ministry with the news that the ministry may have released:

| | | | |
|---|---|---|---|
| **a** | A new policy is being made to increase the jute exports from the country. | **i** | Ministry of Defence |
| **b** | Telephone services will be made more accessible to rural areas. | **ii** | Ministry of Agriculture, Food and Public Distribution |
| **c** | The price of rice and wheat sold under the Public Distribution System will go down. | **iii** | Ministry of Health |
| **d** | A pulse polio campaign will be launched. | **iv** | Ministry of Commerce and Industry |
| **e** | The allowances of the soldiers posted on high altitudes will be increased. | **v** | Ministry of Communications and Information Technology |

6 Of all the institutions that we have studied in this chapter, name the one that exercises the powers on each of the following matters.

**a** Decision on allocation of money for developing infrastructure like roads, irrigation etc. and different welfare activities for the citizens
**b** Considers the recommendation of a Committee on a law to regulate the stock exchange
**c** Decides on a legal dispute between two state governments
**d** Implements the decision to provide relief for the victims of an earthquake.

7 Why is the Prime Minister in India not directly elected by the people? Choose the most appropriate answer and give reasons for your choice.

**a** In a Parliamentary democracy only the leader of the majority party in the Lok Sabha can become the Prime Minister.
**b** Lok Sabha can remove the Prime Minister and the Council of Ministers even before the expiry of their term.
**c** Since the Prime Minister is appointed by the President there is no need for it.
**d** Direct election of the Prime Minister will involve lot of expenditure on election.

8 Three friends went to watch a film that showed the hero becoming Chief Minister for a day and making big changes in the state. Imran said this is what the country needs. Rizwan said this kind of a personal

4 దేశంలో అమలులో ఉన్న చట్టానికి కింది వాటిలో ఏ సంస్థ మార్పులు చేయగలదు ?

ఎ) సుప్రీం కోర్టు

బి) రాష్ట్రపతి

సి) ప్రధాన మంత్రి

డి) పార్లమెంట్

5 మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ఆధారంగా మంత్రిత్వ శాఖను సరిపోల్చండి:

| | | |
|---|---|---|
| ఎ) దేశ జనపనార ఎగుమతులను పెంచడానికి నూతన విధానం రూపొందించబడింది. | i | రక్షణ మంత్రిత్వ శాఖ |
| బి) టెలిఫోన్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు మరింత అందుబాటులోకి తీసుకురాబడతాయి | ii | వ్యవసాయ, ఆహార మరియు ప్రజాపంపిణీ శాఖ |
| సి) ప్రజా పంపిణీ విధానంలో విక్రయించే బియ్యం, గోధుమల ధరలు తగ్గనున్నాయి. | iii | ఆరోగ్య మంత్రిత్వ శాఖ |
| డి) పల్స్ పోలియో ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. | iv | వాణిజ్యం, పరిశ్రమల శాఖ |
| ఇ) ఎత్తైన ప్రదేశాలలో నియమించబడిన సైనికుల భత్యాలు పెంచబడతాయి. | v | సాంకేతిక సమాచార ప్రసార శాఖ |

6 ఈ అధ్యాయంలో మనం అధ్యయనం చేసిన అన్ని సంస్థలలో క్రింది విషయాలలో ప్రతీ అంశంపై అధికారాలను చెలాయించే సంస్థల పేర్లు పేర్కొనండి.

ఎ) రోడ్లు, నీటిపారుదల మొదలైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి, పౌరుల కోసం వివిధ సంక్షేమ కార్యకలాపాలకు నిధుల కేటాయింపుపై నిర్ణయం.

బి) స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని నియంత్రించడానికి గల చట్టంపై కమిటీ సిఫార్సును పరిగణనలోకి తీసుకుంటుంది.

సి) రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చట్టపరమైన వివాదంపై నిర్ణయం తీసుకుంటుంది.

డి) భూకంప బాధితులకు ఉపశమనం కల్పించే నిర్ణయాన్ని అమలు చేస్తుంది.

7 భారతదేశంలో ప్రధానమంత్రిని ప్రజలు నేరుగా ఎందుకు ఎన్నుకోరు? సరైన సమాధానాన్ని ఎంచుకోండి, మీ ఎంపికకు కారణాలను తెలియజేయండి.

ఎ) పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో లోక్‌సభలో మెజారిటీ ఉన్న పార్టీనాయకుడు మాత్రమే ప్రధానమంత్రి కాగలరు.

బి) ప్రధానమంత్రి, మంత్రిమండలిని వారి పదవీకాలం ముగియకముందే లోకసభ తొలగించగలదు.

సి) ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు కాబట్టి దాని అవసరం ఏదీ లేదు.

డి) ప్రధానమంత్రిని ప్రత్యక్షంగా ఎన్నుకోవడంలో ఎన్నికలపై చాలా ఖర్చు అవుతుంది.

8 హీరో ఒక్కరోజు ముఖ్యమంత్రి అయి రాష్ట్రంలో పెను మార్పులు చేర్పులు చేసిన సినిమాను చూడటానికి ముగ్గురు స్నేహితులు వెళ్లారు. దేశానికి ఇలా చేయడం అవసరమని ఇమ్రాన్ అన్నాడు. సంస్థలు లేని ఇటువంటి వ్యక్తిగత పాలన ప్రమాదకరమని రిజ్వాన్ అన్నాడు.

rule without institutions is dangerous. Shankar said all this is a fantasy. No minister can do anything in one day. What would be your reaction to such a film?

**9** A teacher was making preparations for a mock parliament. She called two students to act as leaders of two political parties. She gave them an option: Each one could choose to have a majority either in the mock Lok Sabha or in the mock Rajya Sabha. If this choice was given to you, which one would you choose and why?

**10** After reading the example of the reservation order, three students had different reactions about the role of the judiciary. Which view, according to you, is a correct reading of the role of judiciary?

- **a** Srinivas argues that since the Supreme Court agreed with the government, it is not independent.
- **b** Anjaiah says that judiciary is independent because it could have given a verdict against the government order. The Supreme Court did direct the government to modify it.
- **c** Vijaya thinks that the judiciary is neither independent nor conformist, but acts as a mediator between opposing parties. The court struck a good balance between those who supported and those who opposed the order.

---




Collect newspapers for the last one week and classify the news related to the working of any of the institutions discussed in this chapter into four groups:

- Working of the **legislatures**
- Working of the **political executive**
- Working of the **civil services**
- Working of the **judiciary**

**అభ్యాసాలు**

ఇదంతా కల్పితగాథ అని శంకర్ అన్నాడు. ఒక్క రోజులో ఏ మంత్రి ఏమీ చేయలేరు. అలాంటి సినిమాపై మీ స్పందన ఎలా ఉంటుంది?

9 మాదిరి పార్లమెంట్ నిర్వహణ కోసం ఒక ఉపాధ్యాయురాలు సన్నాహాలు చేస్తున్నారు. రెండు రాజకీయ పార్టీలకు నేతలుగా వ్యవహరించాలని ఇద్దరు విద్యార్థులకు చెప్పారు. ఆమె వారికి ఒక ఎంపికను ఇచ్చారు. ప్రతి ఒక్కరూ మాదిరి లోక్‌సభలో లేదా మాదిరి రాజ్యసభలో మెజారిటీ కలిగి ఉన్న నాయకుడుగా ఉండవచ్చు. ఈ ఎంపిక మీకు ఇచ్చినట్లయితే మీరు దేనిని ఎంచుకుంటారు, ఎందుకు?

10 రిజర్వేషన్ ఆదేశం యొక్క ఉదాహరణను చదివిన తర్వాత ముగ్గురు విద్యార్థులు న్యాయవ్యవస్థ పాత్ర గురించి భిన్నమైన ప్రతిస్పందనలను కలిగి ఉన్నారు. మీ అభిప్రాయం ప్రకారం న్యాయవ్యవస్థ పాత్ర గురించి సరైన అభిప్రాయం ఏది?

**ఎ)** సుప్రీంకోర్టు ప్రభుత్వంతో ఏకీభవిస్తుంది కావున అది స్వతంత్రమైనది కాదని శ్రీనివాస్ వాదించాడు.

**బి)** అంజయ్య మాట్లాడుతూ న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉందని, ఎందుకంటే ప్రభుత్వ ఉత్తర్వుకు వ్యతిరేకంగా న్యాయవ్యవస్థ తీర్పు ఇవ్వవచ్చు. కాబట్టి అది స్వతంత్రంగా ఉందని అంజయ్య చెప్పాడు. దీనిని సవరించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**సి)** న్యాయవ్యవస్థ స్వతంత్రమైనది లేదా అనుకూలమైనది కాదు, కానీ విభేదిస్తున్న రెండు వర్గాలకు మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. ఈ ఉత్తర్వును సమర్థించిన వారికి, వ్యతిరేకించిన వారికి మధ్య న్యాయస్థానం మంచి సమతూకం పాటించిందని విజయ అభిప్రాయపడింది.




గత వారం రోజుల వార్తాపత్రికలను సేకరించి, ఈ అధ్యాయంలో చర్చించిన ఏదైనా సంస్థల పనికి సంబంధించిన వార్తలను నాలుగు విభాగాలుగా వర్గీకరించండి.:

- **శాసన నిర్మాణ శాఖ** పనితీరు
- **రాజకీయ కార్యనిర్వాహక వర్గం** పనితీరు
- **ప్రభుత్వ ఉద్యోగుల** పనితీరు
- **న్యాయవ్యవస్థ** పనితీరు

0972CH05

CHAPTER 5

# DEMOCRATIC RIGHTS

## Overview

In the previous two chapters we have looked at two major elements of a democratic government. In Chapter 3 we saw how a democratic government has to be periodically elected by the people in a free and fair manner. In Chapter 4 we learnt that a democracy must be based on institutions that follow certain rules and procedures. These elements are necessary but not sufficient for a democracy. Elections and institutions need to be combined with a third element – enjoyment of rights – to make a government democratic. Even the most properly elected rulers working through the established institutional process must learn not to cross some limits. Citizens' democratic rights set those limits in a democracy.

This is what we take up in this final chapter of the book. We begin by discussing some real life cases to imagine what it means to live without rights. This leads to a discussion on what we mean by rights and why do we need them. As in the previous chapters, the general discussion is followed by a focus on India. We discuss one by one the Fundamental Rights in the Indian Constitution. Then we turn to how these rights can be used by ordinary citizens. Who will protect and enforce them? Finally we take a look at how the scope of rights has been expanding.

Q8R6M8

అధ్యాయం - 5

# ప్రజాస్వామ్య హక్కులు

## అవలోకనం

గత రెండు అధ్యాయాలలో మనం ప్రజాస్వామ్యం యొక్క రెండు ప్రధాన అంశాలను పరిశీలించాము. మూడవ అధ్యాయంలో మనం ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం కాలానుగుణంగా ప్రజలచే స్వేచ్ఛగా, న్యాయంగా ఎలా ఎన్నుకోబడాలో చూశాము. నాల్గవ అధ్యాయంలో ప్రజాస్వామ్యం కొన్ని నియమాలు, విధానాలను అనుసరించే సంస్థలపై ఆధారపడి ఉండాలని తెలుసుకున్నాము. ప్రజాస్వామ్యానికి ఈ అంశాలు అవసరమే కానీ అవి సరిపోవు. ఒక ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతమైనది కావాలంటే ఎన్నికలు, సంస్థలను మూడవ అంశమైన 'హక్కులను అనుభవించడంతో' అనుసంధానం చేయాలి. ప్రజాస్వామ్యంలో పౌరుల ప్రజాస్వామ్య హక్కులు ఆ పరిమితులను నిర్దేశిస్తాయి.

దీనినే ఈ పుస్తకం చివరి అధ్యాయంలో మనం తీసుకుంటున్నాం. హక్కులు లేకుండా జీవించడం అంటే ఏమిటో ఊహించుకోవడానికి మనం కొన్ని నిజ జీవిత సన్నివేశాలను చర్చించడం ద్వారా ప్రారంభిస్తాము. ఇది హక్కులు అంటే ఏమిటి, మనకు అవి ఎందుకు అవసరం అనే చర్చకు దారి తీస్తుంది. మునుపటి అధ్యాయాలలోవలె, సాధారణ చర్చ తరువాత భారతదేశంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను ఒక్కొక్కటిగా చర్చిస్తాం. ఈ హక్కులను సాధారణ పౌరుడు ఎలా ఉపయోగించుకోవచ్చో అప్పుడు మనం చర్చిస్తాము. వాటిని ఎవరు రక్షించి అమలు చేస్తారు? చివరగా, హక్కుల పరిధి ఎలా విస్తరిస్తున్నదో మనం పరిశీలిస్తాము.

# 5.1 Life without Rights

In this book we have mentioned rights again and again. If you remember, we have discussed rights in each of the four preceding chapters. Can you fill in the blanks by recalling the rights dimension in each chapter?

Chapter 1: A comprehensive definition of democracy includes …

Chapter 2: Our Constitution makers believed that fundamental rights were quite central to the Constitution because …

Chapter 3: Every adult citizen of India has the right to … and to be …

Chapter 4: If a law is against the Constitution, every citizen has the right to approach …

Let us now begin with three examples of what it means to live in the absence of rights.



Dear Mr Tony Blair,

Firstly, how are you? I sent a letter two years ago, why didn't you reply?!? I was waiting for a long time but you did not reply. Please can you give me an answer to my question? Why is my dad in prison? Why is he far away in that Guantánamo Bay?! I miss my dad so much. I have not seen my dad for three years. I know my dad has not done anything, because he is a good man. I hear everybody speak about my dad in a nice way. Your children spend Christmas with you, but me and my brothers, and sisters have spent Eid alone without our dad for 3 years. What do you think about that?

I hope you will answer me this time.

Thank you,

From: Anas Jamil El-Banna,
9 years old.
7/12/2005

## Prison in Guantanamo Bay

About 600 people were secretly picked up by the US forces from all over the world and put in a prison in Guantanamo Bay, an area near Cuba controlled by Amercian Navy. Anas's father, Jamil El-Banna, was among them. The American government said that they were enemies of the US and linked to the attack on New York on 11 September 2001. In most cases the governments of their countries were not asked or even informed about their imprisonment. Like other prisoners, El-Banna's family got to know that he was in that prison only through the media. Families of prisoners, media or even UN representatives were not allowed to meet them. The US army arrested them, interrogated them and decided whether to keep them there or not. There was no trial before any magistrate in the US. Nor could these prisoners approach courts in their own country.

Amnesty International, an international human rights organisation, collected information on the condition of the prisoners in Guantanamo Bay and reported that the prisoners were being tortured in ways that violated the US laws. They

## 5.1 హక్కులు లేని జీవితం

ఈ పుస్తకంలో మనం హక్కుల గురించి పదే పదే చెప్పాము. మీకు గుర్తున్నట్లయితే, మనం గత నాలుగు అధ్యాయాలలో హక్కుల గురించి చర్చించాం. ప్రతి అధ్యాయంలోని హక్కుల కోణాన్ని గుర్తుచేసుకుంటూ ఈ క్రింది ఖాళీలను పూరించగలవా?

అధ్యాయం 1: ప్రజాస్వామ్యపు సమగ్ర నిర్వచనంలో ఇమిడి ఉంటుంది.

అధ్యాయం 2: ప్రాథమిక హక్కులు రాజ్యాంగానికి చాలా ప్రముఖమైనవని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. ఎందుకంటే......

అధ్యాయం 3 : ప్రతి భారత వయోజన పౌరునికి ....హక్కు ఉంది.....లా ఉండాలి.

అధ్యాయం 4 : ఒక చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే ప్రతి పౌరుడు....ను ఆశ్రయించే హక్కు ఉంది.

హక్కులు లేకుండా జీవించడమంటే ఏమిటో మూడు ఉదాహరణలతో ప్రారంభిద్దాం.


ప్రియమైన టోని బ్లెయర్ గారు,

మొదటగా, మీరు ఎలా ఉన్నారు?
రెండు సంవత్సరాల క్రితం ఒక ఉత్తరం రాశాను. మీరు ఎందుకు సమాధానం ఇవ్వలేదు? నేను చాలా కాలంగా ఎదురుచూస్తున్నాను. కానీ, మీరు సమాధానం ఇవ్వలేదు. మీరు దయచేసి నా ప్రశ్నకు సమాధానం ఇవ్వగలరా? మా నాన్న ఎందుకు జైలులో ఉన్నాడు. ఆయన ఎందుకు ఎంతో దూరంలో ఉన్న గ్వాంటనామో బేలో ఉన్నాడు. మా నాన్న లేకపోవడం నాకు ఎంతో లోటుగా ఉంది. మూడు సంవత్సరాలుగా నేను మా నాన్నను చూడలేదు. ఆయన మంచివాడు కాబట్టి మా నాన్న ఏ తప్పు చేయలేదని నాకు తెలుసు. మా నాన్న గురించి ప్రతివారు మంచిగా అనుకోవడం నేను వింటూఉన్నాను. మీ పిల్లలు మీతో కలిసి క్రిస్మస్ జరుపుకుంటారు. నేను, మా సోదరీ సోదరులు గత మూడు సంవత్సరాలుగా మా నాన్న లేకుండానే ఈద్ జరుపుకున్నాము. దీని గురించి మీరు ఏమనుకుంటున్నారు? ఈసారి మీరు సమాధానం రాస్తారు అని అనుకుంటున్నాను.

నమస్కారాలు

అనాస్ జమీల్ ఎల్ బన్నా - నుండి

9 సం॥లు

7-12-2005

### గ్వాంటనామో బే లోని చెరసాల

గ్వాంటనామో బే అమెరికా నౌకాదళ నియంత్రణలో ఉన్న ప్రదేశము. ఇది క్యూబా దేశానికి దగ్గరలో ఉంది. అమెరికా సైన్యం ప్రపంచం మొత్తం నుండి సుమారు 600 మందిని రహస్యంగా తీసుకుని వచ్చి ఈ గ్యాంటనామో బే లోని చెఱసాలలో ఉంచింది. అనాస్ అనే బాలిక తండ్రియైన జమిల్ ఎల్‌బన్నా ఆ ఖైదీలలో ఒకడు. వారు అమెరికా శత్రువులని, 2001 సెప్టెంబర్ 11 న్యూయార్క్ దాడితో వారికి సంబంధం ఉన్నదని అమెరికా ప్రభుత్వం పేర్కొంది. చాలా సందర్భాలలో వారి నిర్బంధం గురించి వారి ప్రభుత్వాలను సంప్రదించ లేదు, కనీసం వారికి తెలియజేయనూ లేదు. ఇతర ఖైదీల లాగ అతడు జైలులో ఉన్నట్లు ఎల్‌బన్నా కుటుంబానికి కేవలం ప్రసార మాధ్యమాల ద్వారానే తెలిసింది. ఖైదీల కుటుంబాలకు గానీ, ప్రసార మాధ్యమాలకు గానీ, కనీసం ఐక్యరాజ్య సమితి ప్రతినిధులకు గానీ వారిని కలవడానికి అనుమతించలేదు. అమెరికా సైన్యం వారిని అరెస్టు చేసింది, విచారించింది, వారిని అక్కడ ఉంచాలా వద్దా అని నిర్ణయించింది. అమెరికాలోని ఏ మెజిస్ట్రేట్ ముందు విచారణ జరగలేదు. ఈ ఖైదీలు వారి దేశంలోని కోర్టులను కూడా ఆశ్రయించలేరు.

అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అనే అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ గ్వాంటనామో బే లోని ఖైదీల స్థితి గతుల గురించి సమాచారాన్ని సేకరించింది. ఈ ఖైదీలను బాధిస్తున్న పద్ధతులు అమెరికా చట్టాలను కూడా అతిక్రమిస్తున్నాయని నివేదించింది.

were being denied the treatment that even prisoners of war must get as per international treaties. Many prisoners had tried protesting against these conditions by going on a hunger strike. Prisoners were not released even after they were officially declared not guilty. An independent inquiry by the UN supported these findings. The UN Secretary General said the prison in Guantanamo Bay should be closed down. The US government refused to accept these pleas.

## Citizens' Rights in Saudi Arabia

The case of Guantanamo Bay looks like an exception, for it involves the government of one country denying rights to citizens of another country. Let us therefore look at the case of Saudi Arabia and the position of the citizens with regard to their government. Consider these facts:

- The country is ruled by a hereditary king and the people have no role in electing or changing their rulers.
- The king selects the legislature as well as the executive. He appoints the judges and can change any of their decisions.
- Citizens cannot form political parties or any political organisations. Media cannot report anything that the monarch does not like.
- There is no freedom of religion. Every citizen is required to be Muslim. Non-Muslim residents can follow their religion in private, but not in public.
- Women are subjected to many public restrictions. The testimony of one man is considered equal to that of two women.

This is true not just of Saudi Arabia. There are many countries in the world where several of these conditions exist.

## Ethnic massacre in Kosovo

You might think that this is possible in an absolute monarchy but not in countries which choose their rulers. Just consider this story from Kosovo. This was a province of Yugoslavia before its split. In this province the population was overwhelmingly ethnic Albanian. But in the entire country, Serbs were in majority. A narrow minded Serb nationalist Milosevic (pronounced Miloshevich) had won the election. His government was very hostile to the Kosovo Albanians. He wanted the Serbs to dominate the country. Many Serb leaders thought that Ethnic minorities like Albanians should either leave the country or accept the dominance of the Serbs.

This is what happened to an Albanian family in a town in Kosovo in April 1999:

"74-year-old Batisha Hoxha was sitting in her kitchen with her 77-year–old husband, Izet, staying warm by the stove. They had heard explosions but did not realise that Serbian troops had already entered the town. The next thing she knew, five or six soldiers had burst through the front door and were demanding

"*Where are your children*?"

"*... they shot Izet three times in the chest*" recalled Batisha. With her husband dying before her, the soldiers pulled the wedding ring off her finger and told her to get out. "*I was not even outside the gate when they burned the house*" ... She was standing on the street in the rain with no house, no husband, no possessions but the clothes she was wearing."

This news report was typical of what happened to thousands of Albanians in that period. Do



If you were a Serb, would you support what Milosevic did in Kosovo? Do you think his project of establishing Serb dominance was good for the Serbs?

అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం యుద్ధ ఖైదీలకు లభించవలసిన చికిత్స కూడా వారికి నిరాకరించబడింది. అనేక మంది ఖైదీలు ఈ పరిస్థితు లకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఖైదీలను నిర్దోష లుగా ప్రకటించిన తర్వాత కూడా వారిని విడుదల చేయలేదు. ఐక్యరాజ్యసమితి స్వతంత్ర విచారణ ఈ ఫలితాలకు మద్దతు ఇచ్చింది. గ్వాంటనామో బే లోని చెరసాలను మూసివేయాలని ఐకరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ చెప్పారు. ఈ అభ్యర్ధనలను అంగీక రించడానికి అమెరికా ప్రభుత్వం నిరాకరించింది.

## సౌదీఅరేబియాలో పౌరుల హక్కులు

గ్వాంటనామో బే కేసు ఒక మినహాయింపుగా కనిపిస్తుంది. ఎందుకంటే ఒక దేశ ప్రభుత్వం మరొక దేశ పౌరులకు హక్కులను నిరాకరిస్తుంది. సౌదీ అరేబియా విషయాన్ని పరిశీలిద్దాం. ఆ దేశ ప్రభుత్వా నికి, పౌరులకు గల సంబంధాలను పరిశీలిద్దాం.
ఈ క్రింది వాస్తవాలను పరిశీలిద్దాం :

- దేశం వంశపారంపర్య రాజుచే పాలించబడు తున్నది. ప్రజలకు తమ పాలకులను ఎన్ను కోవడంలో గాని, మార్చడంలో గానీ ఏ విధమైన పాత్ర లేదు.
- రాజు శాసనసభను, కార్యనిర్వాహక వర్గాన్ని కూడా ఎంపిక చేస్తాడు. నాయమూర్తులను కూడా ఎంపిక చేస్తాడు, వారి ఏ నిర్ణయాలనైనా మార్చ గలడు.
- పౌరులు రాజకీయ పార్టీలు లేదా రాజకీయ సంస్థలను ఏర్పాటు చేయలేరు. చక్రవర్తికి నచ్చని విషయాలను మీడియా ప్రసారం చేయలేదు.
- మతస్వేచ్ఛ లేదు. ప్రతి పౌరుడు ముస్లింగా ఉండాల్సిన అవసరం ఉంది. ముస్లిమేతర నివాసులు తమ మతాన్ని బహిరంగంగా అనుసరించ లేరు. ప్రైవేట్‌గా అనుసరించవచ్చు.
- మహిళలు బహిరంగ ప్రదేశాలలో ఎన్నో ఆంక్ష లను ఎదుర్కొంటున్నారు. ఇద్దరు మహిళల సాక్ష్యం ఒక పురుషుడి సాక్ష్యంతో సమానంగా పరిగణింప బడుతుంది.

ఇది సౌదీ అరేబియాలోనే కాదు. ఇలాంటి అనేక పరిస్థితులు ప్రపంచంలోని అనేక దేశాలలో ఉన్నాయి.

## కొసావోలో జాతి మారణ హోమం

ఇది సంపూర్ణ రాచరికంలో సాధ్యమని, కానీ తమ పాలకులను తాము ఎన్నుకునే దేశాలలో ఇది సాధ్యం కాదని అనుకోవచ్చు. కొసావోలోని ఈ కథనాన్ని పరిశీలించండి. విడిపోవడానికి ముందు ఇది యుగోస్లావియా ప్రావిన్స్ లోని ఒక ప్రాంతం. ఈ ప్రాంత జనాభాలో అధిక సంఖ్యలో అల్బేనియన్ జాతి వారు ఉండేవారు. కానీ దేశం మొత్తంలో సెర్బ్‌లు అధిక సంఖ్యలో ఉన్నారు. సంకుచిత మనస్తత్వం కలిగిన సెర్బ్‌జాతీయవాది మిలోసెవిక్ (మిలోషెవిచ్ అని ఉచ్చరిస్తారు) ఎన్నికలలో విజయం సాధించాడు. అతని ప్రభుత్వం కొసావో అల్బేనియన్‌లపై శత్రుత్వం వహించింది. దేశంలో సెర్బ్‌లు ఆధిపత్యం చెలాయిం చాలని అతడు అనుకున్నాడు. జాతిపరంగా అల్పసంఖ్యాకులైన అల్బేనియన్లు వంటివారు దేశాన్నైనా విడిచి పెట్టాలి లేదా సెర్బ్‌ల ఆధిపత్యాన్నైనా అంగీకారించాలని చాలామంది సెర్బ్ నాయకులు భావించారు.

ఏప్రిల్1999లో కొసావోలోని ఒక పట్టణంలోని అల్బేనియన్ కుటుంబానికి ఇలా జరిగింది.

"74 సంవత్సరాల వయస్సు కలిగిన బతిషా హొక్షా చలి కాచుకుంటూ తన 77సంవత్సరాల భర్త ఇజెట్‌తో కలిసి తనవంటగదిలో పొయ్యిదగ్గర కూర్చొని ఉంది. వారు పేలుడు శబ్దాలు విన్నారు. కానీ సెర్బియా దళాలు అప్పటికే పట్టణంలోకి ప్రవేశించాయని వారు గ్రహించలేదు. ఆమెకు తెలిసిన తదుపరి విషయం ఏమిటంటే ఐదు, ఆరుగురు సైనికులు ముందుతలుపులు పగలగొట్టి "మీపిల్లలు ఎక్కడఉన్నారు" అని గద్దించారు?... వారు ఇజెట్ ఛాతీ పై మూడుసార్లు కాల్చారు"అని బతిషా గుర్తు చేసుకున్నారు. ఆమె భర్త ఆమెకంటే ముందే చనిపోయినందున సైనికులు ఆమె వేలికి ఉన్న ఉంగరాన్ని లాక్కుని ఆమెను బయటికి పొమ్మన్నారు. "నేను గేటు దాటకముందే ఇంటిని తగుల బెట్టారు"..... ఆమె వర్షంలో ఇల్లు లేకుండా, భర్త లేకుండా, ఏ వస్తువు తనకు లేకుండా, కట్టు బట్టలతో వీధిలో నిలబడి ఉంది.

ఆకాలంలో వేలాది మంది అల్బేనియన్లకు ఏమి జరిగిందో తెలియజేసే ఒక సరియైన వార్తా నివేదికకు ఇది ఒక నమూనా.



నీవు సెర్బ్ అయినట్లయితే మిలోసోవిక్ కొసావోలో చేసిన దానిని సమర్థిస్తావా? సెర్బ్ ఆధిపత్యాన్ని స్థాపించే అతని చర్య సెర్బ్‌లకు మంచిదని నీవు భావిస్తున్నావా?

remember that this massacre was being carried out by the army of their own country, working under the direction of a leader who came to power through democratic elections. This was one of the worst instances of killings based on ethnic prejudices in recent times. Finally several other countries intervened to stop this massacre. Milosevic lost power and was tried by the International Court of Justice for crimes against humanity.

**ACTIVITY**

- Write a letter to Anas Jamil in UK, describing your reactions after reading his letter to Tony Blair.
- Write a letter from Batisha in Kosovo to a woman who faced a similar situation in India.
- Write a memorandum on behalf of women in Saudi Arabia to the Secretary General of the United Nations.

**CHECK YOUR PROGRESS**

For each of the three cases of life without rights, mention an example from India. These could include the following:

- Newspaper reports on custodial violence.
- Newspaper reports on force-feeding of prisoners who go on hunger strike.
- Ethnic massacre in any part of our country.
- Reports regarding unequal treatment of women.

List the **similarities** and **differences** between the earlier case and the Indian example. It is not necessary that for each of these cases you must find an exact Indian parallel.

## 5.2 Rights in a democracy

Think of all the examples that we have discussed so far. Think of the victims in each example: the prisoners in Guantanamo Bay, women in Saudi Arabia, Albanians in Kosovo. If you were in their position, what would you have wished? If you could, what would you do to ensure that such things do not happen to anyone?

You would perhaps desire a system where security, dignity and fair play are assured to everyone. You might want, for example, that no one should be arrested without proper reason and information. And if someone is arrested, he or she should have a fair chance to defend themselves. You might agree that such assurance cannot apply to everything. One has to be reasonable in what one expects and demands of everyone else, for one has to grant the same to everyone. But you might insist that the assurance does not remain on paper, that there is someone to enforce these assurances, that those who violate these are punished. In other words, you might want a system where at least a minimum is guaranteed to everyone – powerful or weak, rich or poor, majority or minority. This is the spirit behind thinking about rights.

### What are rights?

Rights are claims of a person over other fellow beings, over the society and over the government. All of us

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికై అధికారంలోకి వచ్చిన నాయకుని ఆధ్వర్యంలో పనిచేస్తున్న వారి స్వంత దేశసైన్యం ఈ మారణకాండను నిర్వహించిందని గుర్తుంచుకోండి. జాతివివక్ష ఆధారంగా జరిగిన హత్యలలో ఇది అత్యంత దారుణమైన సంఘటన. చివరకు ఈ మారణకాండను ఆపడానికి అనేక ఇతర దేశాలు జోక్యం చేసుకున్నాయి. మిలొసేవిక్ అధికారం కోల్పోయాడు. మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలకు గాను అంతర్జాతీయ న్యాయస్థానం ద్వారా విచారణ చేసారు.

### కృత్యము

- టోనీబ్లేయిర్‌కి రాసిన లేఖను చదివిన తర్వాత మీ స్పందనను వివరిస్తూ యూకేలోని అనాస్ జమీల్‌కు లేఖ రాయండి?
- భారతదేశంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న ఒక మహిళకు కొసావోలోని బతిషా నుండి ఒక లేఖ రాయండి?
- ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్‌కు సౌదీ అరేబియాలోని మహిళల తరుపున విజ్ఞాపన పత్రం రాయండి?

**మీ పురోగతి పరిశీలించుకోండి**

హక్కులు లేని జీవితం యొక్క మూడు సందర్భాలలో ప్రతి దానికి భారత దేశం నుండి ఒక ఉదాహరణను పేర్కొనండి, ఇందులోఈ క్రిందివి కూడా ఉండవచ్చు.

- కస్టడీహింస పై వార్తాపత్రిక నివేదికలు.
- నిరాహారదీక్ష చేసే ఖైదీలకు బలవంతంగా ఆహారం ఇవ్వడంపై వార్తా పత్రిక నివేదికలు.
- మనదేశంలోని ఏ ప్రాంతంలోనైనా జరిగిన జాతిమారణ హోమం.
- స్త్రీల పట్ల అసమాన ప్రవర్తనకు సంబంధించిన నివేదిక.

గత సందర్భాలకు, భారత ఉదాహరణలకు మధ్యగల పోలికల, తేడాల జాబితా తయారుచేయండి. ప్రతి సందర్భానికి అలాంటి భారతీయ సన్నివేశం ఉండవలసిన అవసరం లేదు.

## 5.2 ప్రజస్వామ్యంలో హక్కులు

మనం ఇప్పటి వరకు చర్చించిన అన్ని ఉదాహరణలు గురించి ఆలోచించండి. ప్రతి ఉదాహరణలో బాధితుల గురించి ఆలోచించండి: గ్వాంటనామో బే లోని ఖైదీలు, సౌదీ అరేబియాలోని మహిళలు, కోసావోలోని అల్బేనియనులు. వారి స్థానంలో మీరు ఉంటే, మీరు ఏమి కోరుకునే వారు? మీరు చేయగలిగితే, అలాంటివి ఎవరికి జరగకుండా ఉండడానికి మీరు ఏమి చేస్తారు.?

భద్రత, ఆత్మగౌరవం, నియమాల గౌరవాలను ప్రతి ఒక్కరికీ హామీ ఇచ్చే వ్యవస్థను మీరు కోరు కోవచ్చు. ఉదాహరణకు సరైన కారణం, సమాచారం లేకుండా ఎవరినీ అరెస్టు చేయకూడదని మీరు అనుకోవచ్చు. ఎవరైనా అరెస్టు చేయబడితే, అతను లేదా ఆమెకు తన వాదనను వినిపించుకోవడానికి తగినంత అవకాశం ఉండాలి. అటువంటి హామీ ప్రతిఒక్కరికీ వర్తించదని మీరు అంగీకరించవచ్చు. ఒకరు అందరినుండి ఆశించే విషయం సహేతుకమైనదిగా ఉండాలి. ఎందుకంటే అందరూ ఆశించేది మనం కూడా ఇవ్వాలి. ఈ హామీ కాగితాలకు పరిమితమైనది కాదని, ఈ హామీలను అమలు పరిచే వారు ఉండాలని, వాటిని ఉల్లంఘించినవారు శిక్షింపబడాలని మీరు నొక్కి చెప్పాలి. ఇంకొక మాటలో చెప్పాలంటే శక్తివంతులకు, బలహీనులకు; ధనికులకు, బీదలకు; అధిక సంఖ్యాకులకు, అల్పసంఖ్యాకులకు కూడా కనీసంగా ఈ హక్కులు హామీ ఇచ్చే వ్యవస్థ ఉండాలని మీరు ఆశిస్తారు. హక్కుల గురించిన భావన వెనుక ఉన్న స్ఫూర్తి ఇదే.

### హక్కులు అంటే ఏమిటి ?

ఒక వ్యక్తి తోటి వ్యక్తులు, సమాజం, ప్రభుత్వం నుండి కోరుకునేవి లేదా ఆశించేవి. మనందరం భయం

want to live happily, without fear and without being subjected to degraded treatment. For this we expect others to behave in such a way that does not harm us or hurt us. Equally, our actions should not also harm or hurt others. So a right is possible when you make a claim that is equally possible for others. You cannot have a right that harms or hurts others. You cannot have a right to play a game in such a way that it breaks the neighbour's window. The Serbs in Yugoslavia could not have claimed the whole country for themselves. The claims we make should be reasonable. They should be such that can be made available to others in an equal measure. Thus, a right comes with an obligation to respect other rights.

Just because we claim some thing it does not become our right. It has to be recognised by the society we live in. Rights acquire meaning only in society. Every society makes certain rules to regulate our conduct. They tell us what is right and what is wrong. What is recognised by the society as rightful becomes the basis of rights. That is why the notion of rights changes from time to time and society to society. Two hundred years ago anyone who said that women should have right to vote would have sounded strange. Today not granting them vote in Saudi Arabia appears strange.

When the socially recognised claims are written into law they acquire real force. Otherwise they remain merely as natural or moral rights. The prisoners in Guantanamo Bay had a moral claim not to be tortured or humiliated. But they could not go to anyone to enforce this claim. When law recognises some claims they become enforceable. We can then demand their application. When fellow citizens or the government do not respect these rights we call it violation or infringement of our rights. In such circumstances citizens can approach courts to protect their rights. So, if we want to call any claim a right, it has to have these three qualities. **Rights are reasonable claims of persons recognised by society and sanctioned by law.**

## Why do we need rights in a democracy?

Rights are necessary for the very sustenance of a democracy. In a democracy every citizen has to have the right to vote and the right to be elected to government. For democratic elections to take place, it is necessary that citizens should have the right to express their opinion, form political parties and take part in political activities.

Rights also perform a very special role in a democracy. Rights protect minorities from the oppression of majority. They ensure that the majority cannot do whatever it likes. Rights are guarantees which can be used when things go wrong. Things may go wrong when some citizens may wish to take away the rights of others. This usually happens when those in majority want to dominate those in minority. The government should protect the citizens' rights in such a situation. But sometimes elected governments may not protect or may even attack the rights of their own citizens. That is why some rights need to be placed higher than the government, so that the government cannot violate them. In most democracies the basic rights of the citizen are written down in the constitution.



What are the examples of elected governments not protecting or even attacking the rights of their own citizens? Why do they do that?

లేకుండా, చిన్నచూపుకు గురికాకుండా సంతోషంగా జీవించాలనుకుంటాము.

దీని కోసం ఇతరులు మనకు హాని కలిగించని విధంగా ప్రవర్తించాలని మనం ఆశిస్తాము. అలాగే, మన చర్యలు ఇతరులకు హాని కలిగించకూడదు, వారిని బాధించకూడదు. కాబట్టి నీవు ఇతరుల నుండి ఆశించేది అదేస్థాయిలో నీవు వారికి ఇవ్వాలి. ఇతరులకు హాని కలిగించే లేదా వారిని బాధించే హక్కు నీకు ఉండదు. పొరుగువారి కిటికీని పగలగొట్టే విధముగా ఆట ఆడే హక్కు నీకు ఉండదు. యుగోస్లావియాలోని సెర్బ్‌లు దేశం మొత్తం తమకోసం అని చెప్పిఉండరాదు. మనం ఆశించేవి సహేతుకంగా ఉండాలి. అవి ఇతరులకు కూడా సమానంగా అందుబాటులో ఉంచాలి. ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యతతోనే మనకు హక్కు సంక్రమిస్తుంది. మనం దేనినైనా కోరు కోవడం వల్ల అది మన హక్కుగా మారదు. మనం జీవిస్తున్న సమాజం దానిని గుర్తించాలి. హక్కులు సమాజంలో మాత్రమే అర్థాన్ని పొందుతాయి. మన ప్రవర్తనను నియంత్రించేందుకు ప్రతి సమాజం కొన్ని నియమాలను రూపొందిస్తుంది. ఏది ఒప్పో ఏది తప్పో ఆ నియమాలు మనకు తెలియజేస్తాయి. ఏది సరియైనదిగా సమాజం గుర్తించిందో అది హక్కులకు ప్రాతిపదిక అవుతుంది. అందుకే హక్కుల భావన కాలానుగుణంగా, సమాజానికి సమాజానికి మారుతుంది. రెండువందల ఏళ్ల క్రితం మహిళలకు ఓటుహక్కు కల్పించాలని చెప్పిన వారిని వింతగా చూసేవారు. నేడు సౌదీ అరేబియాలో వారికి ఓటు మంజూరు చేయకపోవడం విచిత్రంగా కనిపిస్తుంది.

సామాజికంగా గుర్తించబడిన వాదనలు చట్టాలుగా వ్రాయబడినప్పుడు వాటికి శక్తి వస్తుంది. లేకపోతే అవి కేవలం సాధారణ లేదా నైతిక హక్కులుగా మిగిలిపోతాయి. గ్వాంటనామో బే లోని ఖైదీలకు హింసింపబడకుండా లేదా అవమానించ బడకుండ ఉండే నైతిక హక్కు ఉంది. కానీ ఈ హక్కు అమలు కోసం వారు ఎవరి వద్దకు వెళ్లలేరు. చట్టం కొన్ని వాదనలను గుర్తించినప్పుడు అవి అమలు చేయబడతాయి. అప్పుడు వాటిని అమలు చేయమని డిమాండ్ చేయవచ్చు. తోటి పౌరులు లేదా ప్రభుత్వం ఈ హక్కులను గౌరవించనప్పుడు దానిని మనం హక్కుల ఉల్లంఘన అంటాము. అటువంటి పరిస్థితుల్లో పౌరులు తమ హక్కులు కాపాడుకోవడానికి న్యాయ స్థానాలను ఆశ్రయించ వచ్చు.



ఎన్నుకోబడిన ప్రభుత్వాలు తమ స్వంతపౌరుల హక్కులను రక్షించని లేదా ఉల్లంఘించని ఉదాహరణలు ఏమిటి? వారు ఎందుకు అలా చేస్తారు?

## ప్రజాస్వామ్యంలో హక్కులు ఎందుకు అవసరం?

ప్రజాస్వామ్య మనుగడకు హక్కులు చాలా అవసరం. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు, ప్రభుత్వానికి ఎన్నిక అయ్యే హక్కు ఉండాలి. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలంటే ప్రజాస్వామ్యయుతంగా రాజకీయ పార్టీలు స్థాపించి, రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనే హక్కు ఉండడం అవసరం.

ప్రజాస్వామ్యంలో హక్కులు ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. అధిక సంఖ్యాకుల అణచివేత నుండి అల్పసంఖ్యాకులను హక్కులు కాపాడతాయి. అధిక సంఖ్యాకులు తమ ఇష్టానుసారం చేయలేరని అవి హామీ ఇస్తాయి. పరిస్థితులు తప్పుదారి పడుతున్నప్పుడు హక్కులు హామీలుగా ఉపయోగపడతాయి. కొందరు పౌరులు ఇతరుల హక్కులను హరించాలనుకున్నప్పుడు పరిస్థితులు విషమిస్తాయి. ఇది సాధారణంగా అధిక సంఖ్యాకులు అల్ప సంఖ్యాకులపై ఆధిపత్యం చలాయించాలనుకున్నప్పుడు జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పౌరుల హక్కులను కాపాడాలి. కానీ కొన్నిసార్లు ఎన్నికైన ప్రభుత్వాలు అలా చేయలేకపోవచ్చు. వారి సొంత పౌరుల హక్కులను కాపాడలేక పోవచ్చు లేదా దాడి చేయొచ్చు. అందుకే కొన్ని హక్కులను ప్రభుత్వానికి అతీతంగా ఉంచాలి. తద్వారా ప్రభుత్వం వాటిని ఉల్లంఘించదు. చాలా ప్రజాస్వామ్య దేశాల్లో పౌరుల మౌలిక హక్కులు రాజ్యాంగంలో లిఖించ బడ్డాయి.

## 5.3 Rights in the Indian Constitution

In India, like most other democracies in the world, these rights are mentioned in the Constitution. Some rights which are fundamental to our life are given a special status. They are called Fundamental Rights. We have already read in Chapter 2 the preamble to our Constitution. It talks about securing for all its citizens equality, liberty and justice. Fundamental Rights put this promise into effect. They are an important basic feature of India's Constitution.

You already know our Constitution provides for six Fundamental Rights. Can you recall these? What exactly do these rights mean for an ordinary citizen? Let us look at these one by one.



Everyone knows that the rich can have better lawyers in the courts. What is the point in talking about equality before law?




### Right to Equality

The Constitution says that the government shall not deny to any person in India equality before the law or the equal protection of the laws. It means that the laws apply in the same manner to all, regardless of a person's status. This is called the rule of law. Rule of law is the foundation of any democracy. It means that no person is above the law. There cannot be any distinction between a political leader, government official and an ordinary citizen.

Every citizen, from the Prime Minister to a small farmer in a remote village, is subjected to the same laws. No person can legally claim any special treatment or privilege just because he or she happens to be an important person. For example, a few years ago a former Prime Minister of the country faced a court case on charges of cheating. The court finally declared that he was not guilty. But as long as the case continued, he had to go to the court, give evidence and file papers, just like any other citizen.

This basic position is further clarified in the Constitution by spelling out some implications of the Right to Equality. The government shall not discriminate against any citizen on grounds only of religion, race, caste, sex or place of birth. Every citizen shall have access to public places like shops, restaurants, hotels, and cinema halls. Similarly, there shall be no restriction with regard to the use of wells, tanks, bathing ghats, roads, playgrounds and places of public resorts maintained by government or dedicated to the use of general public. This might appear very obvious, but it was necessary to

## 5.3 భారత రాజ్యాంగంలో హక్కులు

ప్రపంచంలోని చాల రాజ్యాంగాలలో వలే భారతదేశంలో కూడా ఈ హక్కులు రాజ్యాంగంలో పేర్కొనబడ్డాయి. మన జీవితానికి అత్యంత మౌలికమైన కొన్ని హక్కులకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించబడింది. వాటిని ప్రాథమిక హక్కులు అంటారు. మన రాజ్యాంగ పీఠిక గురించి మనం రెండవ అధ్యాయంలో చదివాము. ఇది పౌరులందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రసాదించడం గురించి హామీ ఇస్తుంది. ప్రాథమిక హక్కులు ఈ వాగ్దానాన్ని ఆచరణలోనికి తీసుకు వస్తున్నాయి. అవి భారత రాజ్యాంగ యొక్క ముఖ్యమైన మౌలిక లక్షణం.

మన రాజ్యాంగం ఆరు ప్రాథమిక హక్కులు అందించిందని మీకు ఇప్పటికే తెలుసు. మీరు వీటిని గుర్తుకు తెచ్చుకోగలరా? ఒక సామాన్య పౌరునికి ఇవి ఏవిధంగా ఉపకరిస్తాయి? వీటిని ఒక్కొక్కటిగా పరిశీలిద్దాం.



ధనవంతులు పెద్ద న్యాయవాదులను పెట్టుకోగలరని అందరికీ తెలుసు. చట్టం ముందు అందరూ సమానమని అనడంలో అర్థం ఏముంది?




### సమానత్వపు హక్కు

చట్టం ముందు ప్రతిఒక్కరు సమానమేనని, చట్టం ద్వారా అందరికీ సమానమైన రక్షణ కల్పించాలని, ప్రభుత్వం దీనిని నిరాకరించలేదని రాజ్యాంగం తెలియజేస్తుంది. వ్యక్తి యొక్క అంతస్థుతో సంబంధం లేకుండా చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందని దీని అర్థం. దీనినే సమన్యాయపాలన అంటారు. సమన్యాయపాలన ప్రజాస్వామ్యానికి పునాది. ఏ వ్యక్తీ చట్టానికి అతీతుడు కాదని దీని అర్థం. ఒక రాజకీయ నాయకునికి, ప్రభుత్వ అధికారికి, ఒక సాధారణ పౌరునికి మధ్య ఏ విధమైన వివక్ష ఉండరాదు.

ప్రధానమంత్రి నుండి మారుమూల గ్రామంలోని సాధారణ రైతు వరకు ప్రతి పౌరుడు చట్టం ముందు సమానమే. తాను ఒక ప్రముఖుడు కాబట్టి ఏ వ్యక్తి చట్టం ముందు ప్రత్యేక గౌరవాన్ని, ప్రత్యేక హక్కులను పొందలేడు. ఉదాహరణకు, కొన్ని సంవత్సరాల ముందు ఒక దేశపు మాజీ ప్రధాని 'మోసంచేసిన నేరారోపణ'పై కోర్టు కేసును ఎదుర్కొన్నాడు. కోర్టు చివరికి అతనిని నిర్దోషిగా ప్రకటించింది. కేసు కొనసాగినంతకాలం ఒక సాధారణ పౌరుని వలె అతను కోర్టుకు వెళ్ళవలసి వచ్చింది, సాక్ష్యం ఇవ్వవలసి వచ్చింది. సంబంధిత పత్రాలను దాఖలు చేయవలసి వచ్చింది. సమానత్వపు హక్కుయొక్క పరిణామాల విస్తృతిని గురించి వివరిస్తూ ఈ విషయంలో రాజ్యాంగం మరికొంత స్పష్టత నిచ్చింది. ఒక పౌరుని మతం, జాతి, కులం, లింగం లేదా పుట్టిన ప్రదేశం ఆధారంగా ప్రభుత్వం ఏ పౌరునిపై వివక్షత చూపరాదు. ప్రతి పౌరుడు దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లు సినిమా హాళ్లు మొదలగు బహిరంగ ప్రదేశాలకు వెళ్లగలగాలి. అదే విధంగా బావులు, చెరువులు, స్నానఘట్టాలు, రోడ్లు, ఆట స్థలాలు, ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ రిసార్ట్‌లు, ప్రజల ఉపయోగం కోసం నిర్ధారించిన ఇతర ప్రదేశాలను ఉపయోగించడంలో ఎలాంటి వివక్ష ఉండరాదు.

incorporate these rights in the Constitution of our country where the traditional caste system did not allow people from some communities to access all public places.

The same principle applies to public jobs. All citizens have equality of opportunity in matters relating to employment or appointment to any position in the government. No citizen shall be discriminated against or made ineligible for employment on the grounds mentioned above. You have read in Chapter 4 that the Government of India has provided reservations for Scheduled Castes, Scheduled Tribes and Other Backward Classes. Various governments have different schemes for giving preference to women, poor or physically handicapped in some kinds of jobs. Are these reservations against the right to equality? They are not. For equality does not mean giving everyone the same treatment, no matter what they need. Equality means giving everyone an equal opportunity to achieve whatever one is capable of. Sometimes it is necessary to give special treatment to someone in order to ensure equal opportunity. This is what job reservations do. Just to clarify this, the Constitution says that reservations of this kind are not a violation of the Right to Equality.



## ACTIVITY

- Go to the playground of the school or any stadium and watch a 400 metre race on any track. Why are the competitors in the outer lane placed ahead of those in the inner lane at the starting point of the race? What would happen if all the competitors start the race from the same line? Which of these two would be an equal and fair race? Apply this example to a competition for jobs.
- Observe any big public building. Is there a ramp for physically handicapped? Are there any other facilities that make it possible for physically handicapped to use the building in the same way as any one else? Should these special facilities be provided, if it leads to extra expenditure on the building? Do these special provisions go against the principle of equality?

The principle of non-discrimination extends to social life as well. The Constitution mentions one extreme form of social discrimination, the practice of untouchability, and clearly directs the government to put an end to it. The practice of untouchability has been forbidden in any form. Untouchability here does not only mean refusal to touch people belonging to certain castes. It refers to any belief or social practice which looks down upon people on account of their birth with certain caste labels. Such practice denies them interaction with others or access to public places as equal citizens. So the Constitution made untouchability a punishable offence.

దీనిని ప్రత్యేకంగా పేర్కొంటున్నట్లు అనిపించవచ్చు. భారతదేశంలో సంప్రదాయకంగా ఉన్న కుల వ్యవస్థ వల్ల కొన్ని వర్గాల ప్రజలు ప్రజా సౌకర్యాలను ఉపయోగించుకోవడానికి అనుమతించడం లేదు. అందువల్ల ఈ హక్కులను రాజ్యాంగంలో పొందు పరచవలసి వచ్చింది.

ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వంలో ఏదైనా ఉపాధి లేదా నియామకానికి సంబంధించిన విషయాలలో పౌరు లందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. పైన పేర్కొన్న కారణాలపై ఏ పౌరుడిపైనా వివక్ష చూపకూడదు లేదా ఉద్యోగానికి అనర్హులుగా చేయకూడదు. భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలు, మరియు ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించిందని మీరు 4వ అధ్యాయంలో చదివారు. వివిధ ప్రభుత్వాలు మహిళలు, పేదలు లేదా వికలాంగులకు కొన్ని రకాల ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ రిజర్వేషన్లు సమానత్వ హక్కుకు విరుద్ధమా? కాదు. సమానత్వం అంటే వారి అవసరాలతో సంబంధం లేకుండా, అందరిని ఒకే విధముగా చూడడం కాదు. సమానత్వం అంటే వారు సాధించగలిగిన రంగాలలో ప్రతిఒక్కరికీ అవకాశాలను కల్పించడం. ఉద్యోగాలలో రిజర్వేషన్లు చేస్తున్న పని ఇదే. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఇలాంటి రిజర్వేషన్లు కల్పించడం అనేది సమానత్వపు హక్కు ఉల్లంఘన కిందకు రాదు అని రాజ్యాంగం తెలియజేస్తుంది.

వివక్ష చూపరాదనే సూత్రం సామాజిక జీవితానికి కూడా విస్తరిస్తుంది. రాజ్యాంగం సామాజిక వివక్ష యొక్క ఒక విపరీత రూపమైన అంటరానితనం గురించి ప్రస్తావిస్తుంది. దానిని నిర్మూలించాలని ప్రభుత్వాన్ని స్పష్టంగా నిర్దేశిస్తుంది. అంటరానితనం ఏ రూపంలో ఉన్నా దానిని నిషేధించాలి. ఇక్కడ అంటరానితనం అంటే కొన్ని కులాలకు చెందిన వారిని తాకడానికి నిరాకరించడం అని మాత్రమే కాదు.




## కృత్యము

- ఏదైనా ఒక పాఠశాల ఆటస్థలానికి లేదా స్టేడియంకు వెళ్ళండి. 400మీ పరుగు పందెపు ట్రాక్‌ను పరిశీలించండి. పందెం ప్రారంభ సమయంలో లోపలి లైన్లో ఉన్నవారి కంటే బయటి లైన్లోని పోటీదారులను ఎందుకు ముందు ఉంచారు? పోటీదారులందరూ ఒకే లైన్ నుండి రేసును ప్రారంభిస్తే ఏమి జరుగుతుంది? ఈ రెండింటిలో సమానమైన, న్యాయమైన పోటీ ఏది? ఉద్యోగాలలో పోటీకి ఈ ఉదాహరణను వర్తింప జేయండి.
- "ఏదైనా పెద్ద ప్రభుత్వ భవనాన్ని గమనించండి. ఇతరులతో సమానంగా వికలాంగులు ఆ భవనాన్ని ఉపయోగించుకోవడానికి ఏమైనా సౌకర్యాలు ఉన్నాయా? ఈ అదనపు సౌకర్యాలను కల్పించ డానికి ఆభవనంపై అదనంగా ఖర్చుచేయాలా? ఈ ప్రత్యేక సౌకర్యాల కల్పన సమానత్వపు సూత్రానికి విరుద్ధమా?

కుల ముద్రవేసి, కొన్ని కులాలలో జన్మించి నందుకు గాను వారిని తక్కువగా చూసే పద్ధతి. అలాంటి వ్యవహారం ఇతరులతో కలిసిమెలిసి ఉండడాన్ని నిరాకరిస్తుంది. సమాన పౌరులుగా బహిరంగ ప్రదేశాలకు వారి ప్రవేశాన్ని నిరాకరిస్తుంది. కాబట్టి రాజ్యాంగం అంటరానితనాన్ని శిక్షార్హమైన నేరంగా చేసింది.

## Many Forms of Untouchability

In 1999, P. Sainath wrote a series of newsreports in *The Hindu* describing untouchability and caste discrimination that was still being practiced against Dalits or persons belonging to Scheduled Castes. He travelled to various parts of the country and found that in many places:

- Tea stalls kept two kinds of cups, one for Dalits one for others;
- Barbers refused to serve dalit clients;
- Dalit students were made to sit separately in the classroom or drink water from separate picher;
- Dalit grooms were not allowed to ride a horse in the wedding procession; and
- Dalits were not allowed to use common handpump or if they did, the handpump was washed to purify it.

All these fall under the definition of untouchability. Can you think of some examples from your own area?

## Right to Freedom

Freedom means absence of constraints. In practical life it means absence of interference in our affairs by others – be it other individuals or the government. We want to live in society, but we want to be free. We want to do things in the way we want to do them. Others should not dictate us what we should do. So, under the Indian Constitution all citizens have the right to

- Freedom of speech and expression
- Assembly in a peaceful manner
- Form associations and unions
- Move freely throughout the country
- Reside in any part of the country, and
- Practice any profession, or to carry on any occupation, trade or business.

You should remember that every citizen has the right to all these freedoms. That means you cannot exercise your freedom in such a manner that violates others' right to freedom. Your freedoms should not cause public nuisance or disorder. You are free to do everything which injures no one else. Freedom is not unlimited licence to do what one wants. Accordingly, the government can impose certain reasonable restrictions on our freedoms in the larger interests of the society.

**Freedom of speech and expression** is one of the essential features of any democracy. Our ideas and personality develop only when we are able to freely communicate with others. You may think differently from others. Even if a hundred people think in one way, you should have the freedom to think differently and express your views accordingly. You may disagree with a policy of government or activities of an association. You are free to criticise the government or the activities of the association in your conversations with parents, friends and relatives. You may publicise your views through a pamphlet, magazine or newspaper. You can do it through paintings, poetry or songs. However, you cannot use this freedom to instigate violence against others. You cannot use it to incite people to rebel against government.



Should the freedom of expression be extended to those who are spreading wrong and narrow-minded ideas? Should they be allowed to confuse the public?



Irfan Khan

## అంటరానితనం యొక్కఅనేక రూపాలు

ఇప్పటికీ దళితులకు లేదా షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులకు వ్యతిరేకంగా వివక్షలు కొనసాగుచున్నవి. అంటరానితనం, కులవివక్ష వివరిస్తూ 1999లో, పి. సాయినాథ్ ది హిందూలో వరుస వార్తా నివేదికలు రాశారు. అతను దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణించాడు. చాలా ప్రదేశాలలో ఇలాంటి వివక్ష కనుగొన్నాడు.

- టీ దుకాణంలో రెండు రకాల కప్పులు ఉంచారు. ఒకటి దళితుల కోసం, ఒకటి ఇతరుల కోసం.
- క్షురకులు దళితులకు సేవలు అందించడానికి నిరాకరించారు.
- తరగతి గదిలో దళిత విద్యార్థులను ప్రత్యేకముగా కూర్చోబెట్టారు మరియు వారు వేరే పాత్రలోని నీరు త్రాగుచున్నారు.
- దళిత పెండ్లి కుమారులు పెండ్లి ఊరేగింపులో గుర్రంపై స్వారీ చేయడాన్ని అనుమతించలేదు.
- దళితులు అందరూవాడే చేతి పంపును ఉపయోగించడానికి అనుమతిలేదు. వారు ఉపయోగించినట్లయితే ఆ చేతిపంపును శుద్ధి చేస్తారు.

## స్వేచ్ఛా హక్కు

స్వేచ్ఛ అంటే పరిమితులు లేకపోవడం. నిజ జీవితంలో అంటే మన వ్యవహారాల్లో ఇతరుల జోక్యం లేకపోవడమే–అది వ్యక్తులు అయినాసరే ప్రభుత్వమైనా సరే. మనం సమాజంలో జీవించాలనుకుంటున్నాము, కానీ మనం స్వేచ్ఛగా ఉండాలనుకుంటున్నాము. మనం అనుకున్న రీతిలో మన పనులు చేయాలనుకుంటాం. మనం ఏమి చేయాలో ఇతరులు నిర్దేశించకూడదు. కాబట్టి భారత రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ ఈ క్రింది హక్కులు ఉన్నాయి.

- వాక్ మరియు భావప్రకటనా స్వేచ్ఛ
- శాంతియుత పద్ధతిలో సమావేశమయ్యే హక్కు
- సంఘాలు, యూనియన్లు ఏర్పాటుచేసుకునే హక్కు
- దేశమంతటా స్వేచ్ఛగా తిరిగే హక్కు
- దేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కు
- ఏదైనా వృత్తిని, వ్యాపారాన్ని అవలంబించేహక్కు

ఈ స్వేచ్ఛలను అనుభవించేహక్కు ప్రతి పౌరునికి ఉందని మీరు గుర్తుంచుకోవాలి. అంటే ఇతరుల స్వేచ్ఛను ఉల్లంఘించే విధంగా మీరు మీ స్వేచ్ఛను ఉపయోగించలేరు. మీ స్వేచ్ఛ ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదు. ఎవరికీ హాని కలిగించని ఏ పని అయినా మీరు చేయవచ్చు. స్వేచ్ఛ అనేది ఒక వ్యక్తి తన ఇష్టానుసారంగా వ్యవహరించడానికి ఇవ్వబడిన అపరిమిత లైసెన్స్ కాదు. తదనుగుణంగా ప్రభుత్వం సమాజం యొక్క విస్తృత ప్రయోజనాల కోసం మన స్వేచ్ఛలపై కొన్ని సహేతుకమైన పరిమితులను విధించవచ్చు.

### వాక్ మరియు భావప్రకటనా స్వేచ్ఛ

ప్రజాస్వామ్యం యొక్క ముఖ్యమైన లక్షణాలలో ఒకటి. మనం ఇతరులతో స్వేచ్ఛగా సంభాషించ గలిగినప్పుడు మాత్రమే మన ఆలోచనలు మరియు వ్యక్తిత్వం వికసిస్తాయి. మీరు ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించవచ్చు. వంద మంది ఒకేవిధంగా ఆలోచించినప్పటికీ, మీరు వారికి విభిన్నంగా ఆలోచించి, తదనుగుణంగా మీ అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ మీకు ఉండాలి. మీరు ఒక ప్రభుత్వ విధానం లేదా ఒక అసోసియేషన్ కార్యకలాపాలతో విభేదించవచ్చు. తల్లిదండ్రులు, స్నేహితులు మరియు బంధువులతో జరిగే మీ సంభాషణలో సంస్థ కార్యకలాపాలను, ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ ఉంది. మీరు మీ అభిప్రాయాలను కరపత్రం, పత్రికలు లేదా వార్తాపత్రికల ద్వారా ప్రచారం చేసుకోవచ్చు. మీరు దీన్ని పెయింటింగ్స్, కవిత్వం లేదా పాటల ద్వారా చేయవచ్చు. అయితే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగు బాటు చేయమని ప్రజలను రెచ్చగొట్టడానికి ఈ స్వేచ్ఛను ఉపయోగించ రాదు.





తప్పుడు ఆలోచనలు, సంకుచిత భావాలు ప్రచారం చేసే వారికి భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలా? ప్రజలను గందరగోళానికి గురిచేయడానికి అనుమతించాలా?

Neither can you use it to defame others by saying false and mean things that cause damage to a person's reputation.

**Citizens have the freedom to hold meetings, processions, rallies and demonstrations on any issue.** They may want to discuss a problem, exchange ideas, mobilise public support to a cause, or seek votes for a candidate or party in an election. But such meetings have to be peaceful. They should not lead to public disorder or breach of peace in society. Those who participate in these activities and meetings should not carry weapons with them. Citizens also can form associations. For example workers in a factory can form a workers' union to promote their interests. Some people in a town may come together to form an association to campaign against corruption or pollution.

As citizens we have the **freedom to travel to any part of the country**. We are free to reside and settle in any part of the territory of India. Let us say a person who belongs to the state of Assam wants to start a business in Hyderabad. He may not have any connection with that city, he may not have even seen it ever. Yet as a citizen of India he has the right to set up base there. This right allows lakhs of people to migrate from villages to towns and from poorer regions of the countries to prosperous regions and big cities. The same freedom extends to choice of occupations. No one can force you to do or not to do a certain job. Women cannot be told that some kinds of occupations are not for them. People from deprived castes cannot be kept to their traditional occupations.

The Constitution says that no person can be deprived of his **life or personal liberty** except according to




procedure established by law. It means that no person can be killed unless the court has ordered a death sentence. It also means that a government or police officer cannot arrest or detain any citizen unless he has proper legal justification. Even when they do, they have to follow some procedures:

- A person who is arrested and detained in custody will have to be informed of the reasons for such arrest and detention.
- A person who is arrested and detained shall be produced before the nearest magistrate within a period of 24 hours of arrest.
- Such a person has the right to consult a lawyer or engage a lawyer for his defence.



Irfan Khan

ఒక వ్యక్తి ప్రతిష్టను భంగపరిచే తప్పుడు, నీచమైన ప్రచారాలు చేసి వారిని అపఖ్యాతి పాలు చేయడానికి దీన్ని మీరు ఉపయోగించలేరు.

**పౌరులకు ఏదైనా సమస్యపై సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు మరియు ప్రదర్శనలు నిర్వహించడానికి స్వేచ్ఛ ఉంది.** ఒక సమస్యను చర్చించాలని, ఆలోచనలను మార్పిడి చేసుకోవాలని, ఒక సమస్యకు ప్రజల మద్దతును సమీకరించాలని, లేదా ఒక ఎన్నికలో అభ్యర్థి లేదా పార్టీకి ఓట్లు వేయాలని కోరవచ్చు. అయితే ఇలాంటి సమావేశాలు శాంతియుతంగా జరగాలి. అవి అల్లకల్లోలాన్ని సృష్టించడానికి లేదా సమాజంలో శాంతికి విఘాతం కలిగించడానికి దారి తీయరాదు. ఈ కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొనేవారు తమ వెంట ఆయుధాలు తీసుకుని వెళ్ళరాదు. పౌరులు కూడా సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక కర్మాగారంలోని కార్మికులు తమ ప్రయోజనాలను పెంపొందించుకోవడానికి కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక పట్టణంలోని కొందరు వ్యక్తులు అవినీతి లేదా కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు.

**పౌరులుగా మనకు దేశంలోని ఏ ప్రాంతానికైనా ప్రయాణించే స్వేచ్ఛ ఉంది.** మనం భారత భూభాగం లోని ఏ ప్రాంతంలోనైనా నివసించవచ్చు మరియు స్థిరపడవచ్చు. మనకు స్వేచ్ఛ ఉంది. అస్సాం రాష్ట్రానికి చెందిన వ్యక్తి హైదరాబాద్‌లో వ్యాపారం ప్రారంభించాలనుకుంటున్నాడని అనుకుందాం. అతనికి ఆ నగరంతో ఏ విధమైన సంబంధం లేక పోవచ్చు. అతను దానిని ఎప్పుడూ చూసి ఉండక పోవచ్చు. అయినప్పటికీ భారతదేశ పౌరునిగా అతనికి అక్కడ స్థావరం ఏర్పాటు చేసుకునే హక్కు ఉంది. ఈ హక్కు లక్షలాది మంది ప్రజలను గ్రామాల నుండి పట్టణాలకు మరియు దేశాల్లోని పేద ప్రాంతాల నుండి సంపన్న ప్రాంతాలకు మరియు పెద్ద నగరాలకు వలస వెళ్ళడానికి అనుమతిస్తుంది. అదే స్వేచ్ఛ వృత్తుల ఎంపిక వరకు విస్తరించింది. ఒక నిర్దిష్ట పనిని చేయమని లేదా చేయవద్దని ఎవరూ మిమ్మల్ని బలవంతం చేయలేరు. కొన్ని రకాల వృత్తులు వారు చేయకూడదని స్త్రీలకు చెప్పలేము. అణగారిన కులాల ప్రజలు తమ సంప్రదాయ వృత్తులలోనే కొనసాగాలని అనలేము.

చట్టం ద్వారా ఏర్పాటు చేసిన విధానం ప్రకారం తప్ప ఏ **వ్యక్తి జీవితాన్ని లేదా వ్యక్తిగత స్వేచ్ఛను**




హరించరాదని రాజ్యాంగం చెబుతోంది. న్యాయస్థానం మరణశిక్ష విధించనంత వరకు ఏ వ్యక్తిని చంప కూడదు అని దీని అర్థం.

ప్రభుత్వం లేదా పోలీసు అధికారి సరైన చట్టపరమైన సమర్థన లేకుండా పౌరుడిని అరెస్టు చేయడం లేదా నిర్బంధించడం సాధ్యం కాదని కూడా దీని అర్థం. వారు చేసేటప్పుడు, కొన్ని విధానాలను అనుసరించాలి.

- అరెస్టు లేదా నిర్బంధం చేయబడిన వ్యక్తికి అటువంటి అరెస్టు మరియు నిర్బంధానికి గల కారణాలను తెలియజేయాలి.
- అరెస్టు చేయబడి / నిర్బంధించబడిన వ్యక్తిని అరెస్టు చేసిన 24 గంటల వ్యవధిలో సమీప మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి.
- అలాంటి వ్యక్తికి న్యాయవాదిని సంప్రదించడానికి లేదా తన తరపున వాదించడానికి న్యాయవాదిని నియమించుకోవడానికిహక్కు ఉంది.



Let us recall the cases of Guantanamo Bay and Kosovo. The victims in both these cases faced a threat to the most basic of all liberties, the protection of individual life and personal liberty.

**CHECK YOUR PROGRESS**

Are these cases instances of violation of right to freedom? If yes, which constitutional provision does each of these violate?

- The government of India banned Salman Rushdie's book *Satanic Verses* on the ground that it was disrespectful to Prophet Mohammed and was likely to hurt the feelings of Muslim community.
- Every film has to be approved by the Censor Board of the government before it can be shown to the public. But there is no such restriction if the same story is published in a book or a magazine.
- The government is considering a proposal that there will be industrial zones or sectors of economy where workers will not be allowed to form unions or go on strike.
- City administration has imposed a ban on use of public microphones after 10 p.m. in view of the approaching secondary school examinations.

## Right against Exploitation

Once the right to liberty and equality is granted, it follows that every citizen has a right not to be exploited. Yet the Constitution makers thought is was necessary to write down certain clear provisions to prevent exploitation of the weaker sections of the society.

The Constitution mentions three specific evils and declares these illegal. First, the Constitution prohibits 'traffic in human beings'. Traffic here means selling and buying of human beings, usually women, for immoral purposes. Second, our Constitution also prohibits forced labour or *begar* in any form. *Begar* is a practice where the worker is forced to render service to the 'master' free of charge or at a nominal remuneration. When this practice takes place on a life-long basis, it is called the practice of bonded labour.

Finally, the Constitution also prohibits child labour. No one can employ a child below the age of fourteen to work in any factory or mine or in any other hazardous work, such as railways and ports. Using this as a basis many laws have been made to prohibit children from working in industries such as beedi making, firecrackers and matches, printing and dyeing.

**CHECK YOUR PROGRESS**

On the basis of these news reports write a letter to the editor or a petition to a court highlighting the violation of right against exploitation:

A petition was filed in the Madras High Court. The petitioner said a large number of children aged between seven and 12 were taken from villages in Salem district and sold at auctions at Olur Nagar in Kerala's Thrissur district. The petitioner requested the courts to order the government to check these facts. (**March 2005**)

Children, from the age of five, were employed in the iron ore mines in the Hospet, Sandur and the Ikal areas in Karnataka. Children were forced to carry out digging, breaking stones, loading, dumping, transporting and processing of iron ore with no safety equipment, fixed wages and working hours. They handled a high-level of toxic wastes and were exposed to mine dust, which was above the permissible level. The school dropout rate in the region was very high. (**May 2005**)

The latest annual survey conducted by the National Sample Survey Organisation found that the number of female child labourers was growing both in rural and urban areas. The survey revealed there were 41 female child labourers per thousand worker population in rural areas as against the previous figure of 34 per thousand. The figure for male child had remained at 31. (**April 2005**)

గ్వాంటనామో బే, కొసావో కేసులను గుర్తుచేసుకుందాం. ఈ రెండు సందర్భాలలోనూ బాధితులు ప్రాథమిక స్వేచ్ఛకు, వ్యక్తిగత జీవిత రక్షణకు, వ్యక్తిగత స్వేచ్ఛకు గల ముప్పును ఎదుర్కొన్నారు.

**మీ పురోగతి పరిశీలించుకోండి**

ఈ కేసులు స్వేచ్ఛా హక్కును ఉల్లంఘించిన సందర్భాలా? అవును అయితే, వీటిలో ప్రతి ఒక్కటి ఏ రాజ్యాంగ నిబంధనను ఉల్లంఘిస్తుంది?

- మొహమ్మద్ ప్రవక్తను అగౌరవపరిచిందని, ముస్లిం సమాజం యొక్క మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉందని భారత ప్రభుత్వం సల్మాన్ రష్దీ యొక్క సటానిక్ వర్సెస్ అనే పుస్తకాన్ని నిషేధించింది.
- ప్రతి సినిమాని ప్రజలకు ప్రదర్శించాలంటే ముందుగా ప్రభుత్వ సెన్సార్ బోర్డ్ ఆమోదం పొందాలి. కానీ అదే కథను పుస్తకంలోనో, పత్రికలోనో ప్రచురిస్తే అలాంటి పరిమితి లేదు.
- కార్మికులు యూనియన్‌లుగా ఏర్పడడానికి లేదా సమ్మె చేయడానికి అనుమతించబడని పారిశ్రామిక జోన్‌లు లేదా ఆర్థిక వ్యవస్థ యొక్క రంగాలు ఉండాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.
- సెకండరీ స్కూల్ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా, రాత్రి 10 గంటల తర్వాత పబ్లిక్ మైక్రోఫోన్లను ఉపయోగించడంపై సిటీ అడ్మినిస్ట్రేషన్ నిషేధం విధించింది.

## దోపిడీని నివారించే హక్కు

స్వేచ్ఛ, సమానత్వ హక్కు ప్రసాదింపబడిన తర్వాత, ప్రతి పౌరునికి దోపిడీకి గురికాకుండా ఉండే హక్కు ఉంటుంది. సమాజంలోని బలహీన వర్గాల దోపిడీని నిరోధించడానికి ఇంకా కొన్ని స్పష్టమైన నిబంధనలను వ్రాయడం అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. రాజ్యాంగం మూడు నిర్దిష్ట దురాచారాలను ప్రస్తావిస్తుంది. వీటిని చట్టవిరుద్ధమని ప్రకటిస్తుంది. మొదటగా, రాజ్యాంగం 'మనుష్యుల అక్రమ రవాణాను' నిషేధిస్తుంది అంటే మనుషులను, సాధారణంగా మహిళలను, అనైతిక ప్రయోజనాల కోసం అమ్మడం మరియు కొనడం. రెండవది, మన రాజ్యాంగం ఏ రూపంలో కూడా బలవంతపు చాకిరిని చేయించడాన్ని లేదా బేగార్‌ను నిషేధిస్తుంది. బేగార్ అంటే కార్మికులు 'మాస్టర్'కి ఉచితంగా లేదా నామమాత్రపు వేతనంతో సేవలు చేయడం. ఈ పద్ధతులు దీర్ఘకాల ప్రాతిపదికన జరిగినప్పుడు, దానిని వెట్టిచాకిరి (బాండెడ్ లేబర్) అంటారు.

చివరగా, రాజ్యాంగం బాల కార్మిక వ్యవస్థను నిషేదించింది. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ఎవరూ ఏ ఫ్యాక్టరీ, గనులు, రైల్వేలు మరియు ఓడరేవులు వంటి ప్రమాదకర పనులలో పెట్టరాదు, దీనిని ప్రాతిపదికగా తీసుకుని బీడీ తయారీ, ఫైర్ క్రాకర్స్ మరియు అగ్గిపెట్టెలు, ప్రింటింగ్ మరియు అద్దకం వంటి పరిశ్రమలలో పిల్లలు పనిచేయకుండా అనేక చట్టాలు రూపొందించబడ్డాయి.

**మీ పురోగతి పరిశీలించుకోండి**

ఈ వార్తా నివేదికల ఆధారంగా ఎడిటర్‌కు లేఖ రాయండి లేదా దోపిడీకి వ్యతిరేకంగా హక్కుల ఉల్లంఘనను ఎత్తిచూపుతూ కోర్టుకు పిటిషన్ రాయండి.

> సేలం జిల్లాలోని గ్రామాల నుంచి 7 నుండి 12 ఏళ్లలోపు పిల్లలను పెద్ద సంఖ్యలో తీసుకెళ్లి కేరళ త్రిసూర్ జిల్లాలోని వేలం పేట ఓలూర్ నగర్‌లో విక్రయించారని పిటిషనర్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వాస్తవాలను పరిశీలించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు.
> (మార్చి 2005)

> కర్ణాటకలోని హోస్పేట్, సండూర్ మరియు ఇకత్ ప్రాంతాలలోని ఇనుప ఖనిజ గనులలో 5ఏళ్ళ వయస్సున్న పిల్లలు ఉపాధి పొందుతున్నారు. పిల్లలు ఎటువంటి భద్రతా పరికరాలు, నిర్ణీత వేతనాలు మరియు పని గంటలు లేకుండా ఇనుపఖనిజాన్ని తవ్వడం, రాళ్ళు పగులగొట్టడం, లోడింగ్ చేయడం, డంపింగ్ చేయడం, రవాణా చేయడం మరియు ప్రాసెస్ చేయడం వంటివి చేస్తున్నారు. అవి అధిక స్థాయిలో విషపూరిత వ్యర్థాలను,గని ధూళిని బహిర్గతం చేశాయి. ఇది అనుమతించదగిన స్థాయికంటే ఎక్కువ ఈ ప్రాంతంలో పాఠశాల డ్రాపౌట్ రేటు చాలా ఎక్కువగా ఉంది
> (మే 2005).

> నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ నిర్వహించిన తాజా వార్షిక సర్వేలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా బాలకార్మికుల సంఖ్య పెరుగుతోందని సర్వే వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యి మంది కార్మికుల జనాభాకు 41 మంది మహిళా బాలకార్మికులు ఉన్నారని సర్వేలో వెల్లడైంది, గతంలో వెయ్యికి 34 మంది ఉన్నారు. ఏప్రిల్ 2005 వద్ద మగ పిల్లల సంఖ్య 31 ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యిమంది కార్మికుల జనాభాకు 41 మంది మహిళా బాలకార్మికులు ఉన్నారని సర్వేలోవెల్లడైంది, గతంలోవెయ్యికి 34 మంది ఉన్నారు. మగపిల్లలసంఖ్య 31 వద్ద ఉంది. (ఏప్రిల్ 2005 )

## ACTIVITY

Do you know what the minimum wages in your state are? If not, can you find out? Speak to five people doing different types of work in your neighbourhood and find out if they are earning the minimum wages or not. Ask them if they know what the minimum wages are. Ask them if men and women are getting the same wages.

## Right to Freedom of Religion

Right to freedom includes right to freedom of religion as well. In this case too, the Constitution makers were very particular to state it clearly. You have already read in Chapter 2 that India is a secular state. Most people in India, like anywhere else in the world, follow different religions. Some may not believe in any religion. Secularism is based on the idea that the state is concerned only with relations among human beings, and not with the relation between human beings and God. A secular state is one that does not establish any one religion as official religion. Indian secularism practices an attitude of a principled and equal distance from all religions. The state has to be neutral and impartial in dealing with all religions.

Every person has a **right to profess, practice and propagate the religion** he or she believes in. Every religious group or sect is free to manage its religious affairs. A right to propagate one's religion, however, does not mean that a person has right to compel another person to convert into his religion by means of force, fraud, inducement or allurement. Of course, a person is free to change religion on his or her own will. Freedom to practice religion does not mean that a person can do whatever he wants in the name of religion. For example, one cannot sacrifice animals or human beings as offerings to supernatural forces or gods. Religious practices which treat women as inferior or those that infringe women's freedom are not allowed. For example, one cannot force a widow to shave head or wear white clothes.

A secular state is one that does not confer any privilege or favour on any particular religion. Nor does it punish or discriminate against people on the basis of religion they follow. Thus the government cannot compel any person to pay any taxes for the promotion or maintenance of any particular religion or religious institution. There shall be no religious instruction in the government educational institutions. In educational institutions managed by private bodies no person shall be compelled to take part in any religious instruction or to attend any religious worship.

## Cultural and Educational Rights

You might wonder why the Constitution makers were so particular in providing written guarantees of the rights of the minorities. Why are there no special guarantees for the majority? Well, for the simple reason that the working of democracy gives power to the majority. It is the language, culture and religion of minorities that needs special protection. Otherwise, they may get neglected or undermined under the impact of the language, religion and culture of the majority.

That is why the Constitution specifies the cultural and educational rights of the minorities:

- Any section of citizens with a distinct language or culture have a right to conserve it.



The Constitution does not give people their religion. Then how can it give people the right to practise their religion?

### కృత్యము

మన రాష్ట్రంలో కనీస వేతనాలు ఎంతో మీకు తెలుసా? తెలియకపోతే మీరు కనుక్కోగలరా? మీ పరిసరాల్లో వివిధ రకాల పనులు చేస్తున్న ఐదుగురు వ్యక్తులతో మాట్లాడండి. వారి కనీస వేతనాలు ఎంతో తెలుసుకోండి. కనీస వేతనాలు ఎంతో వారికి తెలుసా అని వారిని అడగండి. పురుషులు, స్త్రీలు ఒకే వేతనాలు పొందుతున్నారా అని అడగండి.

## మత స్వాతంత్ర్యపు హక్కు

స్వాతంత్ర్య హక్కులో మత స్వేచ్ఛ హక్కు కూడా ఉంది. ఈ సందర్భంలో కూడా, రాజ్యాంగ నిర్మాతలు దీనిని స్పష్టంగా చెప్పడానికి చాలా పట్టుదలగా ఉన్నారు. భారతదేశం లౌకిక రాజ్యమని మీరు ఇప్పటికే 2వ అధ్యాయంలో చదివారు. ప్రపంచంలోని ఇతర దేశాలవలె భారతదేశంలోని చాలా మంది ప్రజలు వివిధ మతాలను అనుసరిస్తారు. కొందరు ఏ మతాన్ని విశ్వసించకపోవచ్చు. లౌకికవాదం అనేది రాజ్యం మానవుల మధ్య గల సంబంధం గురించి మాత్రమే వివరిస్తుంది. మానవులు, దేవునికి మధ్య గల సంబంధం గురించి కాదు. లౌకికరాజ్యం అనేది ఏ ఒక్క మతాన్ని అధికారిక మతంగా ప్రకటించదు. భారత లౌకికవాదం అన్ని మతాల నుండి సమాన దూరం పాటించాలనే వైఖరిని అవలంబిస్తుంది. అన్ని మతాలతో వ్యవహరించడంలో రాజ్యం తటస్థంగా మరియు నిష్పక్షపాతంగా ఉండాలి.

ప్రతి వ్యక్తికి అతను లేదా ఆమె విశ్వసించే **మతాన్ని బోధించడానికి, ఆచరించడానికి మరియు ప్రచారం చేయడానికి హక్కు** ఉంది. ప్రతి మత సమూహం లేదా శాఖ దాని మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకోవచ్చు. ఒకరి మతాన్ని ప్రచారం చేసుకునే హక్కు అంటే బలప్రయోగం ద్వారా, మోసం ద్వారా, ప్రలోభాల ద్వారా తన మతంలోకి మారమని మరొక వ్యక్తిని బలవంతం చేసే హక్కు అని దీని అర్థం కాదు. అయితే ఒక వ్యక్తి తన ఇష్ట ప్రకారం మతం మార్చుకోవచ్చు. మతాన్ని ఆచరించే స్వేచ్ఛ అంటే మతం పేరుతో ఒక వ్యక్తి తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం కాదు. ఉదాహరణకు అతీంద్రియ శక్తుల కోసం లేదా దేవతలకు బలిగా జంతువులను లేదా మనుషులను బలి ఇవ్వరాదు. స్త్రీలను హీనంగా చూసే లేదా స్త్రీ స్వేచ్ఛకు భంగం కలిగించే మతపరమైన ఆచారాలు అనుమతించబడవు. ఉదాహరణకు, ఒక వితంతువును తల గొరిగించుకొనమని లేదా తెల్లని బట్టలు ధరించమని బలవంతం చేయకూడదు.

లౌకిక రాజ్యంలో ఏదైనా ఒక మతానికి ఎలాంటి ప్రత్యేకాధికారాలు ఇవ్వడం గాని, అనుకూలంగా వ్యవహరించడం గాని చేయరాదు. ప్రజలు అనుసరించే మతం ఆధారంగా వారిని శిక్షించడం గానీ లేదా వారిపై వివక్ష చూపడంగానీ చేయరాదు. తన మతాన్ని లేక తన మత సంస్థను అభివృద్ధి చేసుకున్నందుకు, నిర్వహించుకున్నందుకు పన్నులు చెల్లించమని ఏ వ్యక్తిని బలవంతం చేయరాదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మతపరమైన బోధన చేయరాదు. ప్రైవేట్ సంస్థలు నిర్వహించే విద్యా సంస్థలు మతబోధనలో పాల్గొన వలసిందని, మతారాధన కార్యక్రమాలకు హాజరుకమ్మని ఏ వ్యక్తినీ బలవంతం చేయరాదు.



రాజ్యాంగము ప్రజలకు మతాన్ని ఇవ్వలేదు. అలాంటప్పుడు మతాన్ని పాటించే హక్కును ఎలా ఇవ్వగలదు.

## సాంస్కృతిక, విద్యా హక్కులు

అల్పసంఖ్యాకుల హక్కులకు హామీ ఇవ్వడానికి రాజ్యాంగ నిర్మాతలు ఎందుకు ఇంత ప్రత్యేక శ్రద్ధ వహించారని మీరు ఆశ్చర్యపోవచ్చు. అధిక సంఖ్యాకులకు ఎందుకు ఆ హామీలు లేవు? అందుకే రాజ్యాంగం అల్ప సంఖ్యాకుల సాంస్కృతిక విద్యా హక్కులను స్పష్టంగా వివరిస్తుంది. ప్రజాస్వామ్యం సాధారణంగా అధిక సంఖ్యాకులకు అధికారాన్ని ఇస్తుంది. అల్ప సంఖ్యాకులకు భాష, సంస్కృతి మరియు మతానికి ప్రత్యేక రక్షణ అవసరం. లేకపోతే, వారి భాష, మతం సంస్కృతి అధిక సంఖ్యాకుల ప్రభావం వల్ల నిర్లక్ష్యానికి లేదా ఉపేక్షకు గురికావచ్చు.

అందుకే రాజ్యాంగం అల్ప సంఖ్యాకుల సాంస్కృతిక, విద్యా హక్కులను నిర్దేశించింది.

- ఏ వర్గానికి చెందిన పౌరులకైనా తమ నిర్దిష్టభాషను సంస్కృతిని పరిరక్షించుకునే హక్కు ఉంది.
- ప్రభుత్వం నడిపే, ప్రభుత్వ సహకారంతో నడిచే

- Admission to any educational institution maintained by government or receiving government aid cannot be denied to any citizen on the ground of religion or language.
- All minorities have the right to establish and administer educational institutions of their choice. Here minority does not mean only religious minority at the national level. In some places people speaking a particular language are in majority; people speaking a different language are in a minority. For example, Telugu speaking people form a majority in Andhra Pradesh. But they are a minority in the neighbouring State of Karnataka. Sikhs constitute a majority in Punjab. But they are a minority in Rajasthan, Haryana and Delhi.

**CHECK YOUR PROGRESS**

Read these news reports and identify the right that is being debated in each of these cases:

- An emergency session of the Shiromani Gurdwara Parbandhak Committee (SGPC) rejected the proposal to form a separate body to manage the affairs of Sikh shrines in Haryana. It warned the government that the Sikh community would not tolerate any interference in their religious affairs. (June 2005)
- The Allahabad High Court quashed the Central law, which gave Aligarh Muslim University its minority status, and held illegal the reservation of seats for Muslims in its postgraduate medical courses. (January 2006)
- The Rajasthan Government has decided to enact an anti-conversion law. Christian leaders have said that the Bill would aggravate the sense of insecurity and fear in the minds of minorities. (March 2005)

## How can we secure these rights?

If rights are like guarantees, they are of no use if there is no one to honour them. The fundamental rights in the Constitution are important because they are enforceable. We have a right to seek the enforcement of the above mentioned rights. This is called the **Right to Constitutional Remedies**. This itself is a Fundamental Right. This right makes other rights effective. It is possible that sometimes our rights may be violated by fellow citizens, private bodies or by the government. When any of our rights are violated we can seek remedy through courts. If it is a Fundamental Right we can directly approach the Supreme Court or the High Court of a state. That is why Dr. Ambedkar called the Right to Constitutional Remedies, 'the heart and soul' of our Constitution.



Can the President of India stop you from approaching the Supreme Court to secure your fundamental rights?

Fundamental Rights are guaranteed against the actions of the Legislatures, the Executive, and any other authorities instituted by the government. There can be no law or action that violates the Fundamental Rights. If any act of the Legislature or the Executive takes away or limits any of the Fundamental Rights it will be invalid. We can challenge such laws of the central and state governments, the policies and actions of the government or the governmental organisations like the nationalised banks or electricity boards. Courts also enforce the Fundamental Rights against private individuals and bodies. The Supreme Court and High Courts have the power to issue directions, orders or writs for the enforcement of the Fundamental Rights. They can also award compensation to the

ఏ విద్యాసంస్థలోను భాష లేక మతం ఆధారంగా ఏ పౌరునికి ప్రవేశాన్ని నిషేధించరాదు.

- అల్పసంఖ్యాకులకు తమకు నచ్చిన విద్యా సంస్థలను స్థాపించుకుని, నిర్వహించుకునే హక్కు ఉంది. ఇక్కడ మైనారిటీ అంటే జాతీయ స్థాయిలో మతపరమైన మైనారిటీ మాత్రమే కాదు. కొన్ని చోట్ల నిర్దిష్ట భాష మాట్లాడే ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు వేరే భాష మాట్లాడే ప్రజలు మైనారిటీలో ఉన్నారు, ఉదాహరణకు తెలుగు మాట్లాడే ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో మెజారిటీగా ఉన్నారు. కానీ వారు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో మైనారిటీలు. పంజాబ్‌లో సిక్కులు మెజారిటీగా ఉన్నారు. కానీ వారు రాజస్థాన్, హర్యానా మరియు ఢిల్లీలలో మైనారిటీలుగా ఉన్నారు.





వార్తా నివేదికలను చదవండి మరియు ఈ కేసుల్లో ప్రతి దానిలో ఏ హక్కుపై చర్చ జరుగుతున్నదో గుర్తించండి.

- శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ తన అత్యవసర సమావేశంలో హర్యానాలోని సిక్కు పుణ్యక్షేత్రాల వ్యవహారాలను నిర్వహించడానికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను తిరస్కరించింది. తమ మతపరమైన వ్యవహారాల్లో జోక్యాన్ని సిక్కు సమాజం సహించబోదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. (జూన్2005)
- అలహాబాద్ హైకోర్టు అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయానికి మైనారిటీ హోదాను కల్పించిన కేంద్రచట్టాన్ని రద్దుచేసింది. దాని పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ముస్లింలకు రిజర్వేషన్‌లలో సీట్లు ఇవ్వడం చట్టవిరుద్ధం అని ప్రకటించింది. (జనవరి 2006)
- రాజస్థాన్ ప్రభుత్వం మత మార్పిడి నిరోధక చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఈ బిల్లు మైనారిటీల మనస్సులలో అభద్రతా భావాన్ని, భయాన్ని పెంచుతుందని క్రైస్తవ నాయకులు చెప్పారు. (మార్చి 2005)

## ఈ హక్కులను మనం ఎలా పొందగలం?

హక్కులు హామీల వంటివే అయినప్పటికీ వాటిని గౌరవించేవారు లేకుంటే వాటి వల్ల ఉపయోగం ఉండదు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ప్రాముఖ్యతగలవి. ఎందుకంటే అవి చట్టబద్ధంగా అమలు చేయదగినవి. పైన పేర్కొన్న హక్కుల అమలును కోరే హక్కు మనకుఉంది. దీన్నే **రాజ్యాంగ పరిహారపు హక్కు** అంటారు. ఇది కూడా ప్రాథమిక హక్కు. ఈ హక్కు ఇతర హక్కులను ప్రభావవంతంగా చేస్తుంది. కొన్నిసార్లు మన హక్కులను తోటి పౌరులు, ప్రైవేట్ సంస్థలు లేదా ప్రభుత్వం ఉల్లంఘించే అవకాశం ఉంది. మన హక్కులు ఏవైనా ఉల్లంఘించబడినప్పుడు మనం న్యాయస్థానాల ద్వారా పరిహారం పొందవచ్చు. అది ప్రాథమిక హక్కు అయితే మనం నేరుగా సుప్రీం కోర్టు లేదా రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించ వచ్చు. అందుకే డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిహారాల హక్కును మన రాజ్యాంగం యొక్క 'గుండె మరియు ఆత్మ' అని అన్నారు.

ప్రాథమిక హక్కులు శాసనసభ, కార్యనిర్వాహక శాఖ మరియు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏదైనా ఇతర అధికారుల ఉల్లంఘన చర్యలకు వ్యతిరేకంగా హామీ ఇస్తాయి. ఏ చట్టం లేదా చర్య ప్రాథమిక హక్కులను ఉల్లంఘించలేదు. శాసన సభ లేదా కార్యనిర్వహక వర్గం ఏదైనా చట్టం ద్వారా ప్రాథమిక హక్కులను తొలగించినా లేదా పరిమితం చేసినా, ఆ చట్టం చెల్లదు. అలాంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను ప్రభుత్వ విధానాలు, చర్యలను జాతీయ బ్యాంకులు విద్యుత్ బోర్డుల వంటి ప్రభుత్వ సంస్థల చర్యలను సవాలు చేయవచ్చు. కోర్టులు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల ప్రాథమిక హక్కులు కూడా అమలు అయ్యేలా చేస్తాయి. సుప్రీంకోర్టు మరియు హైకోర్టులకు ప్రాథమిక హక్కుల అమలు కోసం ఆదేశాలు, ఉత్తర్వులు, రిట్‌లు జారీ చేసే అధికారం ఉంది. అవి బాధితులకు పరిహారాన్ని ఇప్పిస్తుంది, ఉల్లంఘించిన వారికి శిక్షను వేస్తుంది.



మీ ప్రాథమిక హక్కులను పొందడానికి సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయిస్తున్నప్పుడు భారత దేశ అధ్యక్షుడు మిమ్మల్ని ఆపగలరా?




## National Human Rights Commission

Do you notice references to the National Human Rights Commission (NHRC) in the news collage on this page? These references reflect the growing awareness of human rights and struggles for human dignity. Many cases of human rights violations in diverse fields, for instance, Gujarat riots, are being brought to the public notice from across India. Human rights organisations and the media often criticise government agencies for not seriously pursuing these cases or catching the culprits.

Someone had to intervene on behalf of the victims. This is where the National Human Rights Commission stepped in. This is an independent commission set up by law in 1993. Like judiciary, the Commission is independent of the government. The Commission is appointed by the President and includes retired judges, officers and eminent citizens. Yet it does not have the burden of deciding court cases. So it can focus on helping the victims secure their human rights. These include all the rights granted to the citizens by the Constitution. For NHRC human rights also include the rights mentioned in the UN sponsored international treaties that India has signed.

The NHRC cannot by itself punish the guilty. That is the responsibility of courts. The NHRC is there to make independent and credible inquiry into any case of violation of human rights. It also inquires into any case of abetment of such violation or negligence in controlling it by any government officer and takes other general steps to promote human rights in the country. The Commission presents its findings and recommendations to the government or intervene in the court on behalf of the victims. It has wide ranging powers to carry out its inquiry. Like any court it can summon witnesses, question any government official, demand any official paper, visit any prison for inspection or send its own team for on-the-spot inquiry.

Any citizen of India can write a letter to this address to complain against the violation of human rights: **National Human Rights Commission**, G.P.O. Complex, INA, New Delhi 110023. There is no fee or anyformal procedure to approach the NHRC. Like NHRC, there are State Human RightsCommissions in 26 states of the country (as on 10 December 2018). For more details, visit http://www.nhrc.nic.in




## జాతీయ మానవ హక్కుల కమీషన్

జాతీయ మానవ హక్కుల కమీషన్ (NHRC)కి సంబంధించిన వార్తలను గమనించారా? ఈ సూచనలు మానవ హక్కులపై పెరుగుతున్న అవగాహన మరియు మానవ గౌరవం కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రతిబింబిస్తాయి. భారతదేశం అంతటా వివిధ రంగాలలో జరుగుతున్న అనేక మానవ హక్కుల ఉల్లంఘన కేసులు, ప్రజల దృష్టికి తీసుకురాబడుతున్నాయి. ఉదాహరణకు, గుజరాత్ అల్లర్లు, ఈ కేసులను తగినంత శ్రద్ధగా పరిశోధించనందుకు లేదా దోషులను పట్టుకోనందుకు మానవ హక్కుల సంస్థలు మరియు మీడియా తరచుగా ప్రభుత్వ ఏజెన్సీలను విమర్శిస్తున్నాయి.

బాధితుల పక్షాన ఎవరైనా జోక్యం చేసుకోవాలి. ఇక్కడే జాతీయ మానవ హక్కుల కమీషన్ రంగంలోకి దిగింది. ఇది 1993లో చట్టం ద్వారా ఏర్పాటైన స్వతంత్ర కమిషన్. న్యాయవ్యవస్థ వలె, కమిషన్ కూడా ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఉంటుంది. కమిషన్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. దీనిలో విశ్రాంత న్యాయమూర్తులు, అధికారులు, ప్రముఖ పౌరులు ఉంటారు. అయినప్పటికీ కోర్టు కేసులపై తీర్పులు ఇచ్చే భారం దీనికి లేదు. కాబట్టి బాధితులకు వారి మానవ హక్కులను పొందడంలో సహాయం చేయడంపై దృష్టి పెట్టవచ్చు. వీటిలో రాజ్యాంగం ద్వారా పౌరులకు మంజూరు చేయబడిన అన్ని హక్కులు ఉన్నాయి. NHRC ప్రకారం మానవ హక్కులలో ఐక్యరాజ్య సమితి ప్రతిపాదించిన అంతర్జాతీయ ఒప్పందాలలోని హక్కులన్నీ ఉన్నాయి. భారతదేశం వీటిపై సంతకం చేసింది.

NHRC స్వయంగా దోషులను శిక్షించలేదు. అది న్యాయ స్థానాల బాధ్యత. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఏదైనా కేసుపై స్వతంత్ర, విశ్వసనీయ విచారణ చేయడానికి NHRC ఉంది. ఎవరైనా ప్రభుత్వ అధికారి మానవ హక్కుల ఉల్లంఘనకు దోహదం చేసినా, నియంత్రించడాన్ని అశ్రద్ధ చేసినా – వాటిని విచారిస్తుంది. దేశంలో మానవ హక్కులను ప్రోత్సహించడానికి ఇతర సాధారణ చర్యలు తీసుకుంటుంది. కమిషన్ తన పరిశీలనలను, సిఫార్సులను ప్రభుత్వానికి అందజేస్తుంది లేదా బాధితుల తరపున కోర్టులో జోక్యం చేసుకుంటుంది. విచారణను నిర్వహించడానికి దానికి విస్తృత అధికారాలు ఉంటాయి. న్యాయస్థానం లాగా అది సాక్షులను పిలిపించవచ్చు, ఏ ప్రభుత్వ అధికారిని అయినా ప్రశ్నించవచ్చు, ఏదైనా అధికారిక పత్రాన్ని డిమాండ్ చేయవచ్చు, తనిఖీ కోసం ఏదైనా జైలును సందర్శించవచ్చు లేదా అక్కడికక్కడే విచారణ కోసం దాని స్వంత బృందాన్ని పంపవచ్చు.

మానవ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడానికి భారతదేశంలోని ఏ పౌరుడైనా ఈ చిరునామాకు లేఖ రాయవచ్చు: జాతీయ మానవ హక్కుల కమిషన్ ,G.P.O. కాంప్లెక్స్, INA, న్యూఢిల్లీ 110023. జాతీయమానవ హక్కుల సంఘాన్ని సంప్రదించడానికి ఎటువంటి రుసుము లేదా అధికారిక ప్రక్రియ లేదు. జాతీయ మానవ హక్కుల సంఘం లాగా దేశంలోని 26 రాష్ట్రాల్లో రాష్ట్ర మానవ హక్కుల సంఘాలు ఉన్నాయి (డిసెంబర్ 2018 నాటికి). మరిన్ని వివరాల కోసం సందర్శించండి http://www.nhrc.nic.in

victims and punishment to the violators. We have already seen in Chapter 4 that the judiciary in our country is independent of the government and the parliament. We also noted that our judiciary is very powerful and can do whatever is needed to protect the rights of the citizens.

In case of any violation of a Fundamental Right the aggrieved person can go to a court for remedy. But now, any person can go to court against the violation of the Fundamental Right, if it is of social or public interest. It is called Public Interest Litigation (PIL). Under the PIL any citizen or group of citizens can approach the Supreme Court or a High Court for the protection of public interest against a particular law or action of the government. One can write to the judges even on a postcard. The court will take up the matter if the judges find it in public interest.

**ACTIVITY**

Is there a State Human Rights Commission in your state? Find out about its activities.

Write a petition to the NHRC if you know any instances of human rights violation in your area.

## 5.4 Expanding scope of rights



Are these rights only for adults? Which of these rights are available to children?

We began this chapter by discussing the significance of rights. In much of the chapter we have focussed only on Fundamental Rights in the Constitution. You might think that Fundamental Rights granted by the Constitution are the only rights citizen have. This is not true. While Fundamental Rights are the source of all rights, our Constitution and law offers a wider range of rights. Over the years the scope of rights has expanded.

Sometimes it leads to expansion in the legal rights that the citizen can enjoy. From time to time, the courts gave judgments to expand the scope of rights. Certain rights like right to freedom of press, right to information, and right to education are derived from the Fundamental Rights. Now school education has become a right for Indian citizens. The governments are responsible for providing free and compulsory education to all children up to the age of 14 years. Parliament has enacted a law giving the right to information to the citizens. This Act was made under the Fundamental Right to freedom of thought and expression. We have a right to seek information from government offices. Recently the Supreme Court has expanded the meaning of the right to life to include the right to food. Also, rights are not limited only to Fundamental Rights as enumerated in the Constitution. Constitution provides many more rights, which may not be Fundamental Rights. For example the right to property is not a Fundamental Right but it is a constitutional right. Right to vote in elections is an important constitutional right.

Sometimes the expansion takes place in what is called human rights. These are universal moral claims that may or may not have been recognised by law. In that sense these claims are not rights going by the definition that we presented earlier. With the expansion of democracy all over the world, there is greater pressure on governments to accept these claims.

మన దేశంలో న్యాయవ్యవస్థ ప్రభుత్వం, పార్లమెంటు నుండి స్వతంత్రంగా ఉందని మనం ఇప్పటికే 4వ అధ్యాయంలో చూశాము. మన న్యాయవ్యవస్థ చాలా శక్తివంతమైనదని, పౌరుల హక్కులను పరిరక్షించడానికి అవసరమైనదంతా చేయగలదని కూడా మనం గుర్తించాము.

ఏదైనా ప్రాథమిక హక్కు ఉల్లంఘించబడిన సందర్భంలో బాధిత వ్యక్తి పరిహారం కోసం కోర్టును ఆశ్రయించవచ్చు. ఆ ప్రాథమిక హక్కు ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఇప్పుడు ఎవరైనా కోర్టుకు వెళ్లవచ్చు. ఇది సామాజిక లేదా ప్రజా ప్రయోజనాలకు సంబంధించినది అయితే, దీనిని ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) అంటారు. ఒక నిర్దిష్ట చట్టం లేదా ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ప్రజా ప్రయోజనాల రక్షణ కోసం ఎవరైనా పౌరుడు లేదా పౌరుల సమూహం ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) కింద సుప్రీంకోర్టు లేదా హైకోర్టును ఆశ్రయించవచ్చు. ఒక పోస్ట్‌కార్డ్‌లో కూడా న్యాయమూర్తులకు వ్రాయవచ్చు. ప్రజా ప్రయోజనం ఉందని భావించినట్లయితే న్యాయమూర్తులు దానిని విచారణకు స్వీకరించవచ్చు.

**కృత్యము**

మీ రాష్ట్రంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉందా? దాని కార్యకలాపాలు తెలుసుకోండి. మీ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఏదైనా సంఘర్భాలు మీకు తెలిస్తే NHRC కి ఒక అభ్యర్థనను రాయండి.

## 5.4 హక్కుల పరిధిని విస్తరించడం



ఈ హక్కులు పెద్దలకేనా? వీటిలో పిల్లలకు ఏ హక్కులున్నాయి.?

హక్కుల ప్రాముఖ్యతను చర్చించడం ద్వారా మనం ఈ అధ్యాయాన్ని ప్రారంభించాము. ఈ అధ్యాయంలో చాలా వరకు మనం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులపై మాత్రమే దృష్టి కేంద్రీకరించాము. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు మాత్రమే పౌరులకు ఉన్నాయని మీరు అనుకోవచ్చు. ఇది నిజం కాదు. ప్రాథమిక హక్కులు అన్ని హక్కులకు మూలం అయినప్పటికీ మన రాజ్యాంగం, చట్టం అనేక రకాల హక్కులను అందిస్తాయి. కాలక్రమంలో హక్కుల పరిధి విస్తరించింది.

కొన్నిసార్లు ఇది పౌరుడు అనుభవించగల చట్టపరమైన హక్కుల విస్తరణకు దారితీస్తుంది. కాలానుగుణంగా న్యాయస్థానాల తీర్పులు హక్కుల పరిధిని విస్తరించాయి. పత్రికా స్వేచ్ఛ, సమాచార హక్కు మరియు విద్యాహక్కు వంటి కొన్ని హక్కులు ప్రాథమిక హక్కుల నుండి ఉద్భవించాయి. ఇప్పుడు పాఠశాల విద్య భారత పౌరులకు హక్కుగా మారింది. 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత. పౌరులకు సమాచార హక్కు కల్పిస్తూ పార్లమెంట్ చట్టం చేసింది. ఈ చట్టం భావ ప్రకటనా స్వేచ్ఛ అనే ప్రాథమిక హక్కుల క్రింద చేయబడింది. ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కు మనకు ఉంది. ఇటీవల సుప్రీంకోర్టు ఆహార హక్కును జీవించే హక్కులో భాగంగా చేస్తూ, దాని అర్థాన్ని విస్తరించింది.

అలాగే, హక్కులు అనేవి రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులకు మాత్రమే పరిమితం కావు. రాజ్యాంగం మరెన్నో హక్కులను అందిస్తుంది. అవి ప్రాథమిక హక్కులు కాకపోవచ్చు. ఉదాహరణకు ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాదు, కానీ అది రాజ్యాంగ హక్కు. ఎన్నికలలో ఓటు హక్కు ఒక ముఖ్యమైన రాజ్యాంగ హక్కు.

కొన్నిసార్లు మానవ హక్కులు అని పిలవబడే వాటిలో విస్తరణ జరుగుతుంది. ఇవి సార్వత్రిక నైతిక వాదనలు. ఇవి చట్టం ద్వారా గుర్తించబడవచ్చు లేదా గుర్తించబడకపోవచ్చు. ఆ కోణంలో చూస్తే ఈ వాదనలు మనం ముందుగా అందించిన నిర్వచనం ప్రకారం హక్కులు కావు. ప్రపంచ వ్యాప్తంగా, ఈ వాదనలు అంగీకరించడానికి ప్రభుత్వాలపై ఎక్కువ ఒత్తిడి ఉంది.

Some international covenants have also contributed to the expansion of rights.

## International Covenant on Economic, Social and Cultural Rights

This international covenant recognises many rights that are not directly a part of the Fundamental Rights in the Indian Constitution. This has not yet become an international treaty. But human right activists all over the world see this as a standard of human rights. These include:

- right to work: opportunity to everyone to earn livelihood by working
- right to safe and healthy working conditions, fair wages that can provide decent standard of living for the workers and their families
- right to adequate standard of living including adequate food, clothing and housing
- right to social security and insurance
- right to health: medical care during illness, special care for women during childbirth and prevention of epidemics
- right to education: free and compulsory primary education, equal access to higher education.

Thus the scope of rights has been expanding and new rights are evolving over time. They are result of struggle of the people. New rights emerge as societies develop or as new constitutions are made. The Constitution of South Africa guarantees its citizens several kinds of new rights:

- Right to privacy, so that citizens or their home cannot be searched, their phones cannot be tapped, their communication cannot be opened.
- Right to an environment that is not harmful to their health or well-being;
- Right to have access to adequate housing.
- Right to have access to health care services, sufficient food and water; no one may be refused emergency medical treatment.

Many people think that the right to work, right to health, right to minimum livelihood and right to privacy should be made fundamental rights in India as well. What do you think?

## GLOSSARY

**Amnesty International**: An international organisation of volunteers who campaign for human rights. This organisation brings out independent reports on the violation of human rights all over the world.
**Claim**: Demand for legal or moral entitlements a person makes on fellow citizens, society or the government.
**Covenant**: Promise made by individuals, groups or countries to uphold a rule or principle. It is legally binding on the signatories to the agreement or statement.
**Dalit**: A person who belongs to the castes which were considered low and not touchable by others. Dalits are also known by other names such as the Scheduled Castes, Depressed Classes etc.
**Ethnic group**: An ethnic group is a human population whose members usually identify with each other on the basis of a common ancestry. People of an ethnic group are united by cultural practices, religious beliefs and historical memories.
**Traffic**: Selling and buying of men, women or children for immoral purposes.
**Summon**: An order issued by a court asking a person to appear before it.

కొన్ని అంతర్జాతీయ ఒడంబడికలు హక్కుల విస్తరణకు దోహదం చేసాయి.

### ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక

భారత రాజ్యాంగంలో ప్రత్యక్షంగా ప్రాథమిక హక్కులలో నేరుగా భాగం కాని అనేక హక్కులను అంతర్జాతీయ ఒడంబడిక గుర్తిస్తుంది. ఇది ఇంకా అంతర్జాతీయ ఒప్పందంగా మారలేదు. కానీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల కార్యకర్తలు దీనిని మానవ హక్కులకు ప్రమాణంగా చూస్తారు. వీటిలో క్రిందివి కూడా ఉన్నాయి.

- పని చేసే హక్కు: ప్రతి ఒక్కరికీ పని చేయడం ద్వారా జీవనోపాధి పొందే అవకాశం.
- కార్మికులు మరియు వారి కుటుంబాలకు గౌరవప్రదమైన జీవన ప్రమాణాలను, సురక్షితమైన పని పరిస్థితులను, తగిన వేతనాలను అందించే హక్కు.
- తగిన ఆహారం, దుస్తులు మరియు గృహాలతో సహా తగిన జీవన ప్రమాణాల హక్కు.
- సామాజిక భద్రత ఆరోగ్య బీమా హక్కు:
- ఆరోగ్య హక్కు: అనారోగ్యం సమయంలో వైద్య సంరక్షణ, ప్రసవ సమయంలో మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ, అంటువ్యాధుల నివారణ.
- విద్యా హక్కు: ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య, ఉన్నత విద్యకు సమాన అవకాశాలు.

అందువల్ల హక్కుల పరిధి విస్తరిస్తోంది. కాలక్రమేణా కొత్త హక్కులు వెలుగులోకి వస్తున్నాయి. అవి ప్రజల పోరాట ఫలితంగా సమాజాలు అభివృద్ధి చెందేకొద్దీ, నూతన రాజ్యాంగాలు రూపొందించబడే కొద్దీ కొత్త హక్కులు ఉద్భవిస్తున్నాయి. దక్షిణాఫ్రికా రాజ్యాంగం దాని పౌరులకు అనేక రకాల కొత్త హక్కులకు హామీ ఇస్తుంది.

- గోప్యత హక్కు. తద్వారా పౌరులను వారి ఇంటిని శోధించలేరు, వారి ఫోన్‌లను ట్యాప్ చేయలేరు, వారి కమ్యూనికేషన్ తెరవలేరు.
- వారి ఆరోగ్యానికి హాని కలిగించని, సంక్షేమాన్ని కలిగించే పర్యావరణ హక్కు.
- తగిన గృహాలను పొందే హక్కు.
- ఆరోగ్య సంరక్షణ సేవలు తగినంత ఆహారం, నీరు పొందే హక్కు. అత్యవసర వైద్య చికిత్స ఎవరికీ తిరస్కరించబడరాదు.

పని చేసే హక్కు, ఆరోగ్య హక్కు, కనీస జీవనోపాధి హక్కు, గోప్యత హక్కు భారతదేశంలో కూడా ప్రాథమిక హక్కులుగా ఉండాలని చాలా మంది భావిస్తున్నారు. మీరు ఏమనుకుంటున్నారు?




**అమ్నెస్టీ ఇంటర్నేషనల్:** మానవ హక్కుల కోసం ప్రచారం చేసే వాలంటీర్ల అంతర్జాతీయ సంస్థ. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘనపై స్వతంత్ర నివేదికలను అందిస్తుంది.

**దావా:** ఒక వ్యక్తి తోటి పౌరులు, సమాజం లేదా ప్రభుత్వంపై చేసే చట్టపరమైన లేదా నైతిక హక్కుల కోసం చేసే డిమాండ్.

**ఒడంబడిక:** ఒక నియమం లేదా సూత్రాన్ని సమర్థించేందుకు వ్యక్తులు, సమూహాలు లేదా దేశాలు చేసిన వాగ్దానం. ఈ ఒప్పందం లేదా ప్రకటనపై సంతకం చేసిన వారు చట్టబద్ధంగా కట్టుబడి ఉండాలి.

**దళితుడు :** తక్కువ కులాలకు చెందినవారిగా భావించబడుతూ అంటరాని వారిగా ఉండేవారు. దళితులను షెడ్యూల్డ్ కులాలు, అణగారిన తరగతులు మొదలైన ఇతర పేర్లతో కూడా పిలుస్తారు.

**జాతి సమూహం:** ఒక జాతి సమూహం, దీని సభ్యులు సాధారణంగా ఉమ్మడి పూర్వీకుల ఆధారంగా ఒకరినొకరు గుర్తించుకుంటారు. సాంస్కృతిక పద్ధతులు, మత విశ్వాసాలు, చారిత్రక జ్ఞాపకాల ద్వారా ఐక్యమైన జాతి సమూహంలోని వ్యక్తులు.

**ట్రాఫిక్:** అనైతిక ప్రయోజనాల కోసం పురుషులు, స్త్రీలు లేదా పిల్లలను అమ్మడం మరియు కొనడం

**కోర్టు పిలుపు:** ఒక వ్యక్తిని తన ముందు హాజరుకావాలని కోరుతూ కోర్టు జారీ చేసిన ఉత్తర్వు.

exercises

**Writ**: A formal document containing an order of the court to the government issued only by High Court or the Supreme Court.

**1** Which of the following is not an instance of an exercise of a fundamental right?
**a** Workers from Bihar go to the Punjab to work on the farms
**b** Christian missions set up a chain of missionary schools
**c** Men and women government employees get the same salary
**d** Parents' property is inherited by their children

**2** Which of the following freedoms is not available to an Indian citizen?
**a** Freedom to criticise the government
**b** Freedom to participate in armed revolution
**c** Freedom to start a movement to change the government
**d** Freedom to oppose the central values of the Constitution

**3** Which of the following rights is available under the Indian Constitution?
**a** Right to work
**b** Right to adequate livelihood
**c** Right to protect one's culture
**d** Right to privacy

**4** Name the Fundamental Right under which each of the following rights falls:
**a** Freedom to propagate one's religion
**b** Right to life
**c** Abolition of untouchability
**d** Ban on bonded labour

**5** Which of these statements about the relationship between democracy and rights is more valid? Give reasons for your preference.
**a** Every country that is a democracy gives rights to its citizens.
**b** Every country that gives rights to its citizens is a democracy.
**c** Giving rights is good, but it is not necessary for a democracy.

**6** Are these restrictions on the right to freedom justified? Give reasons for your answer.
**a** Indian citizens need permission to visit some border areas of the country for reasons of security.
**b** Outsiders are not allowed to buy property in some areas to protect the interest of the local population.
**c** The government bans the publication of a book that can go against the ruling party in the next elections.

**7** Manoj went to a college to apply for admission into an MBA course. The clerk refused to take his application and said "You, the son of a sweeper, wish to be a manager! Has anyone done this job in your community? Go to the municipality office and apply for a sweeper's

**రిట్:** హైకోర్టు లేదా సర్వోన్నత న్యాయస్థానం ద్వారా ప్రభుత్వానికి జారీ చేయబడిన కోర్టు ఉత్తర్వును కలిగిన నియత పత్రం.

1. కిందివాటిలో ఏది ప్రాథమిక హక్కు సాధనకు ఉదాహరణ కాదు?
   ఎ కార్మికులు పొలాలలో పని చేయడానికి బీహార్ నుండి పంజాబ్ వెళతారు
   బి క్రిస్టియన్ మిషనరీలు గొలుసు పాఠశాలలను ఏర్పాటు చేశారు.
   సి పురుష, స్త్రీ ప్రభుత్వ ఉద్యోగులు ఒకే జీతం పొందుతున్నారు.
   డి తల్లిదండ్రుల ఆస్తి వారి పిల్లలకు సంక్రమిస్తుంది

2 కింది వాటిలో భారతీయ పౌరునికి ఏ స్వేచ్ఛ అందుబాటులో లేదు?
   ఎ ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ
   బి సాయుధ విప్లవంలో పాల్గొనే స్వేచ్ఛ.
   సి ప్రభుత్వాన్ని మార్చడానికి ఉద్యమం ప్రారంభించే స్వేచ్ఛ.
   డి రాజ్యాంగపు ముఖ్య విలువను వ్యతిరేకించే స్వేచ్ఛ.

3 భారత రాజ్యాంగం ప్రకారం కింది వాటిలో ఏ హక్కులు అందుబాటులో ఉన్నాయి?
   ఎ పని చేసే హక్కు.
   బి తగిన జీవనోపాదిని పొందే హక్కు
   సి తమ సంస్కృతిని రక్షించుకునే హక్కు
   డి గోప్యత హక్కు.

4 కింది హక్కుల్లో ఏవి ప్రాథమిక హక్కులుగా పరిగణింపబడతాయి.
   ఎ తమ మతాన్ని ప్రచారం చేసుకునే స్వేచ్ఛ.
   బి జీవించే హక్కు.
   సి అంటరానితనం నిర్మూలన.
   డి వెట్టి చాకిరిపై నిషేధం.

5 ప్రజాస్వామ్యం మరియు హక్కుల మధ్య సంబంధం గురించి క్రింది వాక్యాలలో ఏది ఎక్కువ సరియైనది? మీ ప్రాధాన్యతకు కారణం చెప్పండి.
   ఎ ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్న ప్రతి దేశం తన పౌరులకు హక్కులను ఇస్తుంది.
   బి పౌరులకు హక్కులు కల్పించే ప్రతి దేశం ప్రజాస్వామ్యమే
   సి హక్కులు ఇవ్వడం మంచిదే కానీ ప్రజాస్వామ్యానికి ఇది అవసరం లేదు.

6 స్వేచ్ఛా హక్కుపై ఈ క్రింది ఆంక్షలు సమర్థనీయమా?
   ఎ భద్రతా కారణాల దృష్ట్యా దేశంలోని కొన్ని సరిహద్దు ప్రాంతాలను సందర్శించడానికి భారత పౌరునికి అనుమతి అవసరం.
   బి స్థానిక జనాభా ప్రయోజనాలను కాపాడేందుకు బయటి వ్యక్తులు ఆస్తులను కొనుగోలు చేయడానికి కొన్ని ప్రాంతాల్లో అనుమతించరు.
   సి వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నదని పుస్తకాన్ని ప్రచురించడాన్ని అధికారంలో ఉన్న ఒక ప్రభుత్వం నిషేధించింది.

7 ఎంబీఏ కోర్సులో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసేందుకు మనోజ్ కాలేజీకి వెళ్లాడు. గుమస్తా అతని దరఖాస్తును తీసుకోవడానికి నిరాకరించాడు మరియు "నువ్వు, స్వీపర్ కొడుకువి, మేనేజర్‌ను కావాలనుకుంటున్నావా! మీ సంఘంలోఎవరైనా ఈ పని చేశారా? మున్సిపాలిటీ కార్యాలయానికి

## exercises

position". Which of Manoj's fundamental rights are being violated in this instance? Spell these out in a letter from Manoj to the district collector.

**8** When Madhurima went to the property registration office, the Registrar told her, "You can't write your name as Madhurima Banerjee d/o A. K. Banerjee. You are married, so you must give your husband's name. Your husband's surname is Rao. So your name should be changed to Madhurima Rao." She did not agree. She said "If my husband's name has not changed after marriage, why should mine?" In your opinion who is right in this dispute? And why?

**9** Thousands of tribals and other forest dwellers gathered at Piparia in Hoshangabad district in Madhya Pradesh to protest against their proposed displacement from the Satpura National Park, Bori Wildlife Sanctuary and Panchmarhi Wildlife Sanctuary. They argue that such a displacement is an attack on their livelihood and beliefs. Government claims that their displacement is essential for the development of the area and for protection of wildlife. Write a petition on behalf of the forest dwellers to the NHRC, a response from the government and a report of the NHRC on this matter.

**10** Draw a web interconnecting different rights discussed in this chapter. For example right to freedom of movement is connected to the freedom of occupation. One reason for this is that freedom of movement enables a person to go to place of work within one's village or city or to another village, city or state. Similarly this right can be used for pilgrimage, connected with freedom to follow one's religion. Draw a circle for each right and mark arrows that show connection between or among different rights. For each arrow, give an example that shows the linkage.

---




In every chapter we have done an exercise on reading the newspaper. Let us now try to write for the newspaper. Take any example from the reports discussed in this chapter or any other local example that you are familiar with and write the following:

- Letter to the editor highlighting a case of human rights violation.
- Press release by a human rights organisation.
- A headline and a news item concerning a Supreme Court order related to Fundamental Rights.
- Editorial on growing incidents of custodial violence.

Put these together and make a newspaper for your school notice board.

వెళ్లి స్వీపర్ పదవికి దరఖాస్తు చేసుకో" అని చెప్పాడు. ఈ సందర్భంలో మనోజ్ ప్రాథమిక హక్కులలో ఏది ఉల్లంఘించబడుతోంది? మనోజ్ జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖలో వీటిని వివరించండి.

8 మధురిమ ఆస్తి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ళింది. "మీరు మీ పేరును ఎ.కె.బెనర్జీ కుమార్తె మధురిమ బెనర్జీ అని వ్రాయడానికి వీలు లేదు. నీకు వివాహం జరిగింది. కాబట్టి మీరు మీ భర్త పేరును తప్పనిసరిగా ఇవ్వాలి. మీ భర్త ఇంటిపేరు రావు కాబట్టి మీ పేరును మధురిమరావుగా మార్చాలి" అని వారు అన్నారు. ఆమె అంగీకరించలేదు. "పెళ్లి తర్వాత నా భర్త పేరు మారలేదు. నేను ఎందుకు మార్చుకోవాలి?" అని ఆమె అంది. మీ ఎంపికలో ఎవరు ఈ వివాదంలో సరైనవారు? ఎందుకు?

9 సాత్పురా జాతీయ పార్క్, బోరి వన్యప్రాణి అభయారణ్యం, పంచమర్హి వన్యప్రాణుల అభయారణ్యం నుండి తమను తరలించే ప్రతిపాదనకు వ్యతిరేకంగా వేలాది మంది గిరిజనులు, ఇతర అటవీ నివాసులు మధ్యప్రదేశ్‌లోని హొషంగాబాద్ జిల్లాలోని పిపారియా వద్ద సమావేశమయ్యారు. అటువంటి తరలింపు తమ జీవనోపాధి, విశ్వాసాలపై దాడి అని వారు వాదించారు. ఆ ప్రాంత అభివృద్ధికి, వన్యప్రాణుల రక్షణకు వారి తరలింపు చాలా అవసరమని ప్రభుత్వం పేర్కొంది. ఆ విషయంపై అటవీ నివాసుల తరపున NHRCకి ఒక పిటిషన్‌ను, ప్రభుత్వ ప్రతిస్పందనను, NHRC యొక్క నివేదికలను రాయండి.

10 ఈ అధ్యాయంలో చర్చించబడిన విభిన్న హక్కులను పరస్పరం అనుసంధానించే వెబ్‌ను గీయండి. ఉదాహరణకు స్వేచ్ఛగా సంచరించే హక్కు వృత్తి స్వేచ్ఛతో అనుసంధానించబడింది. దీనికి ఒక కారణం ఏమిటంటే, సంచరించే స్వేచ్ఛ ఒక వ్యక్తి తన గ్రామం లేదా నగరం లేదా మరొక గ్రామం నుండి నగరం లేదా రాష్ట్రానికి పని చేసే ప్రదేశానికి వెళ్లేలా చేస్తుంది. అదేవిధంగా ఈ హక్కును తీర్థయాత్ర కోసం ఉపయోగించవచ్చు. ఇది మత స్వేచ్ఛ హక్కుతో అనుసంధానించబడి ఉంటుంది. ప్రతి హక్కుకు ఒక వృత్తాన్ని గీయండి. మరియు వివిధ హక్కుల మధ్యగల సంబంధాన్ని చూపేలా బాణాలను గీయండి. ప్రతి బాణానికి అనుసంధానాన్ని చూపే ఒక ఉదాహరణ ఇవ్వండి.

---




ప్రతి అధ్యాయంలో వార్తాపత్రికను చదవడం కోసం మేము అభ్యాసాలు ఇచ్చాము. ఇప్పుడు మనం వార్తాపత్రికలకు వ్రాయడానికి ప్రయత్నిద్దాం. ఈ అధ్యాయంలో చర్చించబడిన నివేదిక నుండి ఏదైనా ఉదాహరణ తీసుకోండి లేదా మీకు తెలిసిన ఏదైనా ఇతర స్థానిక ఉదాహరణను తీసుకోండి. ఈ క్రిందివి రాయండి.

- మానవ హక్కుల ఉల్లంఘన కేసును హైలైట్ చేస్తూ ఎడిటర్‌కు లేఖ.
- మానవ హక్కుల సంస్థ ద్వారా పత్రికా ప్రకటన
- ప్రాథమిక హక్కులకు సంబంధించిన సుప్రీం కోర్ట్ ఉత్తర్వు సంబంధించిన శీర్షిక మరియు వార్త.
- పెరుగుతున్న కస్టడి హింస సంఘటనలపై సంపాదకీయం.

వీటన్నింటినీ ఒక దగ్గరకు చేర్చి మీ పాఠశాల నోటీసు బోర్డుకు ఒక వార్తా పత్రికను తయారుచేయండి.

## FUNDAMENTAL DUTIES

**Fundamental duties: It shall be the duty of every citizen of India-**

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence.

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be ward between the age of six and fourteen years;

## Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

The RTE Act provides for the right of children to free and Compulsory Education to every child in the age group of 6 – 14 years which came into force from 1st April 2010 in Andhra Pradesh.

**Important provisions of RTE Act**

- Ensure availability of schools within the reach of the children. • Improve School infrastructure facilities.
- Enroll children in the class appropriate to his / her age.
- Children have a right to receive special training in order to be at par with other children.
- Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
- No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
- No removal of name and repetition of the child in the same class.
- No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education. • No child shall be subjected to physical punishment or mental harassment.
- Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time. • Eligible candidates alone shall be appointed as teachers.
- The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
- No board examinations shall be conducted to the children till the completion of elementary education.
- Children can continue in the schools even after 14 years until completion of elementary education.
- No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
- The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.